ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
26-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 147 పేజీలు: 10+4 వెల: 6.50

అమెరికాలో బద్దలైన డ్యామ్.. 4 రాష్ట్రాల్లో వరదలు 5లో

రైల్‌రోకో కేసు: కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట 7లో

బలాబలాలు
ఎన్డీయే: 293
ఇండియా: 232
ఇతరులు: 17
మొత్తం ఓట్లు: 542

# తప్పని పోటీ



విపక్షం: కె. సురేష్ X ఎన్డీయే: ఓం బిర్లా
ఎన్నిక నేడే

లోక్‌సభ స్పీకర్ బరిలో ఇద్దరు
ఎకగ్రీవ ఎన్నికను అంగీకరించని విపక్షం
విపక్షాల డిప్యూటీ స్పీకర్ డిమాండ్‌ను తిరస్కరించిన ఎన్డీయే
ఖర్గేతో రాజ్‌నాథ్ సంప్రదింపులు విఫలం
పోటీ ఉన్నా ఓంబిర్లా గెలుపు లాంఛనమే

**న్యూఢిల్లీ,జూన్ 25:** దశాబ్దాల పార్లమెంటరీచరిత్రలో మొదటిసారిగా స్పీకర్ పదవికి ఎన్నిక జరుగుతోంది. ఇండియా కూటమి ఎన్డీయే కూటమి నేతలమధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో ఇండియా కూటమి స్పీకర్‌పదవికిపోటీ చేయాలనినిర్ణయించింది వరుసగా ఎనిమిదిసార్లు ఎంపిగా గెలిచిన కేరళ దళితనేత మావెలికార ఎంపి కోడికున్నిల్ సురేష్ మంగళవారం తన నామినేషన్‌ను దాఖలుచేసారు. ఎన్డీయే తరపున 2019లో స్పీకర్‌గా పనిచేసిన ఓంబిర్లాయే మళ్లీ తన నామినేషన్ దాఖలుచేసారు. బిర్లా స్పీకర్ ఎన్నిక 26వ తేదీ జరుగుతుంది. ఏకగ్రీవంగా ఎన్నిక చేయాలన్న ఎన్డీయే కూటమి కృషికి ఇండియా కూటమి ఈసారి అడ్డుకట్ట వేసింది. సురేష్‌ను పోటీకి దించడంద్వారా స్పీకర్ ఎన్నికలో పోటీ అనివార్యం అని స్పష్టంచేసింది. స్పీకర్ అభ్యర్థిగా ఓంబిర్లా నామినేషన్ సమయంలో హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇతర కేంద్ర మంత్రులు వెంటరాగా దాదాపు పదిసెట్ల నామినేషన్ దాఖలుచేసారు. అలాగే ఇండియా కూటమి అభ్యర్థి సురేష్ మూడుసెట్ల నామినేషన్లు వేసారు. >>2



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నడ్డాతో భేటీ అయిన సిఎం రేవంత్

కేంద్ర ఆరోగ్యమంత్రి నడ్డాను కోరిన సిఎం రేవంత్
పలువురు కేంద్ర మంత్రులతో సిఎం విస్తృత చర్చలు
రాష్ట్ర అవసరాలే లక్ష్యంగా పోరాడాలని ఎంపీలకు దిశానిర్దేశం

## రాష్ట్రానికి రూ. 693 కోట్ల బకాయిలివ్వండి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్25:** జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్‌ఎం) కింద తెలంగాణకు రావాల్సిన బకాయిలు రూ.693.13 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని మంగళవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైద్యారోగ్య రంగంపై తెలంగాణ ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను కేంద్ర మంత్రికి వివరించారు. ఆయుష్మాన్ భారత్ నిబంధలన్నింటిని తాము ఈ ఏడాది జనవరి నుంచి అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ కేంద్ర మంత్రికి తెలియజేశారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగానూ 5,159 బస్తీ దవాఖానాలు(ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు) సమర్థంగా నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి ... కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్య సేవలకుగానూ... రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నందున కేంద్ర ప్రభుత్వం సహకరించాలని,ఎన్‌హెచ్‌ఎం బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రి నడ్డాను సిఎం రేవంత్ కోరారు. ఎన్‌హెచ్‌ఎం 2023-24 మూడు,నాలుగు త్రైమాసికాల నిధులు రూ.323.73 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, 2024-25 మొదటి త్రైమాసిక గ్రాంట్ రూ.138 కోట్లు మంజూరు చేయాల్సి ఉందని, ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఎన్‌హెచ్‌ఎం కింద చేపట్టిన మౌలిక వసతులు,నిర్వహణ కాంపోనెంట్ కింద 2023-24 సంవత్సరానికిసంబంధించి రావాల్సిన రూ.231.40 కోట్లు తక్షణమే రీయింబర్స్ >>2



ఇంటిముందు స్నానం చేసి ప్రమాణం చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

### కాంగ్రెస్, బిఆర్‌ఎస్ హోరాహోరీ

గుడి ముందు ప్రమాణాలు
నేతల హౌస్ అరెస్టులు..
పోలీసుల లాఠీచార్జి

**జమ్మికుంట (హుజురాబాద్), ప్రభాత వార్త:** ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల నేతలు ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి ప్రజల మనోభావాలను పక్కనపెట్టి అధిపత్యం కోసం ఒకరిపై ఒకరు ఆవులు... ఆవులు పోట్లాడి లేగల కాళ్ళు విరిచినట్లుగా హుజురాబాద్ బూడిద (ప్లైయాష్) రాజకీయాలు మంగళవారం >>2

# 'ప్రమాణం'లో ఒవైసీ వివాదం

## ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించిన ప్రోటెం స్పీకర్

పలువురు ఎంపీలు తెలుగులోనే ప్రమాణం.. తమిళనాడు కృష్ణగిరి ఎంపి కూడా..

కార్యక్రమాన్ని తిలకించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్25:** కొత్త లోక్‌సభలో మంగళవారం(రెండో రోజు) తెలంగాణ ఎంపీలు ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగు,ఇంగ్లీష్,హిందీ,ఉర్దూ భాషల్లో ప్రమాణాలు ప్రతిధ్వనించాయి. కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి,చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్,కడియం కావ్య,సురేష్ షెట్కార్ తెలుగులో ప్రమాణం చేయగా, వంశీకృష్ణ,రామసహాయం రఘురాంరెడ్డి ఇంగ్లీష్‌లో ప్రతిజ్ఞ చేశారు. బిజెపి ఎంపీలు ఈటల రాజేందర్,డికె అరుణ తెలుగులో ప్రమాణం చేయగా, రఘునందన్‌రావు, ధర్మపురి అర్వింద్,కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఇంగ్లీష్‌లో,గోడం నగేశ్ హిందీలో ప్రమాణం చేశారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసి ఉర్దూలో ప్రమాణం చేశారు. అనంతరం ఆయన జై పాలస్తీనా నినాదం ఇవ్వడంతో లోక్‌సభలో దుమారం నెలకొంది. పలువరు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో నిబంధనలు పరిశీలించి అసదుద్దీన్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తామని ప్రొటెం స్పీకర్ రాధామోహన్‌సింగ్ స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో తెలంగాణ ఎంపీల ప్రమాణ స్వీకారాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిలకించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే గడ్డం వివేక్ తెలంగాణ ఎంపీల ప్రమాణాన్ని వీక్షకుల గ్యాలరీ నుంచి చూశారు. లోక్‌సభ గ్యాలరీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీని కలిశారు. పార్లమెంట్‌లోని వెళ్లడానికి ముందు ఆయనను మీడియా ప్రతినిధులు కలిశారు. పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కలుస్తున్నట్లు మీడియా ప్రతినిధులకు తెలిపారు. పార్లమెంట్‌లో రెండో రోజు ఎంపీల ప్రమాణ స్వీకారం జరిగింది. మాతృభాషల్లో పలువురు ఎంపీలు ప్రమాణం చేశారు. తమిళనాడులోని కృష్ణగిరి లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ గోపినాథ్ పార్లమెంట్‌లో తెలుగులో ప్రమాణం చేశారు. కృష్ణగిరి ఆంధ్రప్రదేశ్‌ను ఆనుకొని ఉంటుంది. ఇక్కడ తమిళుల తర్వాత అత్యధికంగా తెలుగువారు, ఆ తర్వాత కన్నడ వారు ఉంటారు.

**లోక్‌సభలో జై పాలస్తీనా అంటే తప్పేంటి: అసదుద్దీన్ ఓవైసి**

లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేసిన తర్వాత చివరలో జై పాలస్తీనా నడంపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసి స్పందించారు. ఆయన ప్రమాణం చేశాక పార్లమెంట్ వెలుపల మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. జై పాలస్తీనా అనడం తప్పుకాదా? అని ప్రశ్నించారు. అసదుద్దీన్ స్పందిస్తూ తాను చెప్పిన దాంట్లో తప్పేముందని ప్రశ్నించారు. జై పాలస్తీనా అంటే >>2



లోక్‌సభలో ప్రమాణం చేస్తున్న మల్లు రవి, ఒవైసీ, అరుణ, ఈటల



ఎంపీగా ప్రమాణం చేస్తున్న రాహుల్

### విపక్షనేతగా రాహుల్

ఖర్గే నివాసంలో భేటీ అయిన ఇండియా కూటమి నేతలు

**న్యూఢిల్లీ,జూన్ 25:** లోక్‌సభలో విపక్షకూటమి నేతగా రాహుల్‌గాంధీని ఇండియా కూటమి ఎంపికచేసింది. కూటమి నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీనేత సోనియా గాంధీ, ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌కు లేఖ ద్వారా పంపించినట్లుకాంగ్రెస్ సీనియర్ నాయకుడు కెసి వేణుగోపాల్ తెలిపారు. అంతకుముందు ఎఐసిసి అధ్యక్షుడు మల్లి ఖార్జునఖర్గే నివాసంలో ఇండియా కూటమి నేతలంతా సమావేశం అయ్యారు. ప్రతిపక్ష నేతగా రాహుల్‌ని ఎంపికచేయడంతోపాటు స్పీకర్ ఎన్నికనేపథ్యంలో బుధవారంచేపట్టనున్న కార్యాచరణపైనా సమగ్రచర్చలు జరిపారు. లోక్‌సభ స్పీకర్ అంశంలో అధికారప్రతిపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరక సభాపతి ఎన్నిక అనివార్యమైన నేపథ్యంలో ప్రతిపక్ష కూటమినంతా ఏకతాటిపైకి తీసుకురావాల్సినఅవసరం ఏర్పడింది. ఈనేపథ్యంలోనే ప్రతిపక్షనేత బాధ్యతలను రాహుల్ స్వీకరించారు. >>2



మంగళవారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యేలతో కెసిఆర్

### కెసిఆర్ మీటింగ్‌కు పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా

పోచారం లాంటి వారు పార్టీ మారితే వచ్చే నష్టమేమీ లేదు: కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్25:** బిఆర్‌ఎస్ కీలక నేతల వరుస జంపింగ్‌ల నేపథ్యంలో ఆ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అలర్ట్ అయ్యారు. మంగళవారం పార్టీ ఎమ్మెల్యేలతో అత్యవసరంగా భేటీ అయ్యారు. మంగళవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలోఇన ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కెసిఆర్ వద్ద జరిగిన సమావేశానికి పార్టీ ఎమ్మెల్యేలు,నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ పోచారం శ్రీనివాస్‌రెడ్డి లాంటి వారు మారినంత మాత్రాన బిఆర్‌ఎస్‌కు వచ్చిన నష్టమేమీ లేదని,అలాంటి వాటిని పట్టించుకోవద్దని అన్నారు. వైఎస్ హయాంలో ఇలాంటివి ఎన్ని జరిగినా భయడపడలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా నేరాలు,ఘోరాల సంఖ్య విపరీతంగా పెరిగిందని, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. భవిష్యత్తులో బిఆర్‌ఎస్‌కు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు,నేతలతో తరుచూ సమావేశం అవుతానని కెసిఆర్ తెలిపారు. ఈ భేటీలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి,కేపీ వివేకానందగౌడ్, మాగంటి గోపీనాథ్, >>2

### జాబిల్లిపై చరిత్ర సృష్టించిన చైనా

చంద్రుడికి ఆవలివైపు మట్టితో భూమిపైకి దిగిన చాంగే-6



**బీజింగ్, జూన్ 25:** చంద్రమండల యాత్రల్లో చైనా మరో ఘనత సాధించింది. ప్రపంచ చరిత్రలో తొలిసారి జాబిల్లికి ఆవలివైపు నమూనాలను సేకరించి వాటిని విజయవంతంగా భూమి మీదకు తీసుకొచ్చింది. చంద్రుడి రెండోవైపు నుంచి మట్టి, శిథిలాలను మోసుకొని లూనార్ ల్యాండర్ చాంగే-6 వ్యోమనౌక మంగళవారం భూమిని చేరుకుంది. ఉత్తర చైనాలోని ఇన్నర్ మంగోలియన్ ప్రాంతంలో ఇది సురక్షితంగా దిగినట్లు డ్రాగన్ వెల్లడించింది. మే 3న చాంగే-6 నింగికెగిరి.. దాదాపు 53 రోజులపాటు ప్రయాణించి జాబిల్లిని చేరింది. జూన్ 2న జాబిల్లి ఆవలిపైపున సౌత్ పోల్-అయిట్కెన్ ప్రాంతంలో ఉన్న అపోలో >>2



### 'జూడా'ల సమ్మెతో రోగులకు ఇక్కట్లు

వైద్యుల సెలవులు రద్దు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** తెలంగాణలో జూనియర్ డాక్టర్ల సమ్మె కొనసాగుతోంది. ఉపకార వేతనాల చెల్లింపుకు గ్రీన్ చానెల్ ఏర్పాటు, ఆసుపత్రుల్లో వైద్యుల భద్రతకు శాశ్వత ఏర్పాట్లు వంటి దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఇతర సమస్యల పరిష్కరించాలన్న డిమాండ్‌తో జూడాలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టారు. దీంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, డీఎంఈ డా.వాణి జూడాల ప్రతినిధులతో జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగియడంతో రెండో రోజైన మంగళవారం కూడా జూడాలు సమ్మె కొనసాగించారు. మంగళవారం ప్రభుత్వం తరఫున ఎలాంటి స్పందన >>2



హైదరాబాద్‌లో మంగళవారం జీవన్‌రెడ్డితో భేటీ అయిన డిప్యూటీ సిఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు


### కాంగ్రెస్‌ను వదలని వలసల చిచ్చు

జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు కదిలిన 'పెద్దలు'

మంత్రి పదవి ఇస్తామని కెసి వేణుగోపాల్ హామీ

గాంధీభవన్‌లో జీవన్ అనుచరగణం నిరసనలు

**హైదరాబాద్, జూన్25,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో వలసలు చిచ్చురేపుతున్నాయి. పొరుగు పార్టీల నుంచి ఎడాపెడా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తుండటంతో కలకలం మొదలైంది. కార్యకర్తల నుంచి మొదలు సీనియర్ నాయకులు అస్థిత్వం కోల్పోయే ప్రమాదం నెలకొంది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించడంతో తీవ్ర అసంతృప్తి గురైన జీవన్‌రెడ్డి మనస్తాపం చెందడం కాంగ్రెస్‌ను కుదిపివేసింది. నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో ఉన్న తనకు మాటమాత్రంగానైన సంప్రదించకుండా తన సొంత నియోజకవర్గంలో బిఆర్‌ఎస్‌ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడాన్ని తను అగౌరవపరిచనట్లుగా భావించి తీవ్ర ఆగ్రహం చెందారు. జీవన్‌రెడ్డి అభిమానులు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్,నిజామాబాద్, వరంగల్ జిల్లానుంచి వందలాది మంది జగిత్యాలకు చేరుకొని ఆయన ఆవేదన పంచుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంపై అసహనంతో ఉన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మంగళవారం బేగంపేట ప్రకాశ్‌నగర్‌లో కరీంనగర్ జిల్లా నాయకులతో సమావేశమై రాజీనామా ఇచ్చేందుకు కీలకనిర్ణయం తీసుకున్నారు. శాసనమండలి చైర్మన్ అందుబాటులో లేకపోతే సెక్రటరీకైనా రాజీనామా ఇవ్వాలని పట్టుదలతో ఆయన హైదరాబాద్‌కు వచ్చారు. తన అనుయాయులను గాంధీభవన్‌కు చేరుకోవాలని కూడా పిలుపు నిచ్చారు. ఈ నేపథ్యం జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు రంగంలోకి దిగారు. హైదరాబాద్‌లో జీవన్‌రెడ్డి నివాసంలో ఏకాంతంగా చర్చలు >>2



మంగళవారం విపక్షం తరపున స్పీకర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న కె. సురేష్ తదితరులు

# తప్పని పోటీ

>> అయితే బిజెపి ఆధ్వర్యంలోని కూటమి మెజార్టీ ఉండటంతో బిర్లా విజయం స్పష్టమయినదే అయినప్పటికీ పోటీచేయాలని నిర్ణయించింది. ఎన్డీయే కూటమికి 293 స్థానాలుండగా ఇండియా కూటమికి 232 స్థానాలున్న సంగతి తెలిసిందే. అందువల్లనే ఇపుడు ఎన్డీయే అభ్యర్థి గెలుపు లాంఛనమేనని తేలింది. అయినప్పటికీ రాజ్యాంగ బద్ధంగా తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని ఇండియా కూటమి డిమాండ్‌చేసింది. చిట్టచివరిని మిషం వరకూ వేచి చూసామని, అయితే ఎలాంటి స్పందన రాలేదని అందు వల్లనే పోటీచేయాల్సి వస్తోందన్నారు. నామినేషన్లు దాఖలుచేసిన తర్వాత సురేష్ మాట్లాడుతూ ఈ నిర్ణయం తనది కాదని, పార్టీ హైకమాండ్ చెప్పి నట్లు నడుచుకుంటానని తెలిపారు. డిప్యూటీ స్పీకర్‌పదవి విపక్షానికిఇచ్చే సాంప్రదాయం కొనసాగుతోందని,ఇ అయితే బిజెపి ఇందుకు సిద్ధంగా లేదని అన్నారు. 11.50 గంటలవరకూ వేచి చూసామని ఎలాంటి స్పందన రాలే దని అందువల్లనే పార్టీ ఆదేశం మేరకు నామినేషన్ దాఖలుచేసినట్లు తెలి పారు. కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్‌పద వి విపక్ష పార్టీకి ఇవ్వాలన్న సాంప్రదాయం ఎక్కడా లేదని గతంలో ఎప్పుడూ జరగలేదని విపక్ష ఆరోపణను తిప్పికొట్టారు.
నామినేషన్ల దాఖలుకు మధ్యాహ్నం వరకూ మాత్రమే గడువు ఉండటంతో బిజెపి విపక్ష నేతలతో చర్చలుప్రారంభించింది. ఏకాభిప్రాయంతో స్పీకర్‌గా ఓం బిర్లాను ఎన్నికచేసేందుకు కృషిచేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి కిరెన్ రిజిజు ఈ బాధ్యతలతో ముందుకెళ్లారు.ఇండియా బ్లాక్ నాయకులను కలిసి చర్చించారు.ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గేతో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఏకాభిప్రాయంకోసం సంప్రదింపులు జరిపారు. అయితే డిప్యూటీ స్పీకర్ పదవి తమకు ఇవ్వాలని పట్టుబట్టారు. మళ్లీ నిర్ణయం చెబుతామని ఫోన్ పెట్టేసిన రక్షణమంత్రి మళ్లీచేయలేదని అందుకే నామినేషన్ వేసామన్నారు. సభలో మంచి సాంప్రదాయం కోసం డిప్యూటీ స్పీకర్ పదవని ప్రతిపక్ష ఎంపికి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. మోడీ రెండోసారి ప్రభుత్వంలో ఈపోస్టును భర్తీచేయ లేదు. బిజెపి మిత్రపక్షం ఎఐఎడిఎంకె ఎంపి తంబిదురైకి ఈ పదవిని కట్టబెట్టింది. అయితే ఈసారి బిజెపికి విపక్ష నేతల తో జరిగిన సమావేశం ఆశించిన ఫలితాలివ్వలేదు. ఇండియా కూటమి నేతలు మాత్రం బిర్లా అభ్యర్థిత్వాన్ని మద్దతి స్తేందుకు తాము సిద్ధమేనని అయితే తమకు డిప్యూటీ స్పీకర్‌పదవి ఇవ్వాలనిషరతు విధించింది. ఇండియా కూటమి డిమాండ్‌కు బిజెపి సిద్ధంగా లేదని అందువల్లనే డిప్యూటీ స్పీకర్‌పై నిర్ణయాన్ని తర్వాత ప్రకటిస్తామని చెప్పడంతో ఏకాభిప్రాయం కుదరలేదు. ఏకాభిప్రాయ సాధనకు ఎన్డీయే కట్టుబడి కృషిచేసిందని, అయితే విపక్ష రాజకీయాల్లో ఒత్తిడి పెంచిందని సీనియర్‌నేతలు అన్నారు. కాంగ్రెస్‌పార్టీలో కెసి వేణుగోపాల్; తమిళనాడు డిఎంకెనుంచి టిఆర్‌బాలులు డిప్యూటీ పదవికి పట్టుబట్టారని తెలుస్తోంది. అయితే బిజెపి ఇందుకు విముఖత వ్యక్తంచేసింది. విపక్షంలో చిత్తశుద్ధిలేదని ఏకాభిప్రాయసాధనకు కలిసి రాలేదని ఆరోపించారు.

**పోటీపట్ల తృణమూల్ కాంగ్రెస్ అసంతృప్తి**

లోక్‌సభ స్పీకర్ పదవికి కాంగ్రెస్ పోటీచేయడంపై తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. స్పీకర్ పదవికి పోటీ చేయాలన్న అంశంపై ఇండియా కూటమి తమను సంప్రదించలేదని, ఏకపక్షంగా సురేష్ చేత నామినేషన్ దాఖలుచేయించిందని, ఈనిర్ణయంపై ఎలా స్పందించాలో పార్టీహైకమాండ్ నిర్ణయిస్తుందని పార్టీ ప్రకటించింది. మమ్మల్ని ఎవ్వరూ సంప్రదించలేదు. ఎలాంటి చర్చలు జరపలేదు. దురదృష్టవశాత్తూ ఏకపక్షంగా నిర్ణయించారని పార్టీ ఎంపి అభిషేక్ బెనర్జీ అన్నారు. లోక్‌సభలో రాహుల్ గాంధీతో మాట్లాడుతున్న అభిషేక్ ఈ విషయమై మాత్రం చర్చించలేదనిచెప్పారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్‌కు ఇటీవలికాలంలో ఇండియా కూటమితో అంతంతమాత్రంగానే సత్సంబంధాలు కొనసాగుతున్నాయి. బెంగాల్ ఎన్నికల్లో సీట్ల పంపకం విషయంలో ఏర్పడిన తేడాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేందుకు బయటినుంచి మాత్రమే మద్దతిస్తామని ప్రకటించారుకూడా. ఇపుడు అదే వైఖరి స్పీకర్ ఎ న్నికలో కూడా కొనసాగుతోంది. తృణమూల్‌కాంగ్రెస్‌ను సంప్రదించకపోవడంపై టిఎంసి అసంతృప్తితో ఉన్నట్లు నేతలు పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌ను వదలని వలసల చిచ్చు

>> జరిపారు. జీవన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి పల్లెలన్నీ తిరుగుతానని వెల్లడించారు. ప్రజల అభిప్రాయంకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పార్టీకి సేవలు చేస్తూ నిబద్ధతగా ఉన్నానని ఈ స్టేజిలో పార్టీ నుంచి గౌరవం కోరుకున్నాని కానీ ఈ రోజు తనకు ఆ గౌరవం దక్కలేదని ఆందోళన వ్యక్తంచేశారు. జీవన్‌రెడ్డి తనతో చర్చలకు వచ్చిన నాయకులు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, దుద్దిళ్ళశ్రీధర్‌బాబుతో మాట్లాడుతూ ఇన్నాళ్లు పార్టీ నిర్ణయాన్ని పాటించానని తనకు వ్యక్తిగతంగా నష్టం కలిగినా పార్టీ ఎక్కడ పోటీ చేయాలన్నా చేశానని తన చరిత్రను తెలిపారు. జీవన్‌రెడితో కాంగ్రెస్ నాయకత్వం సోమవారం నుంచి చర్చలు జరుపుతోన్నది.కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షి కూడా ఆమెతో మాట్లాడినారు. ఢిల్లీ పెద్దలు కెసివేణుగోపాల్ తోపాటు అనేక మంది నాయకులు కూడా జీవన్‌రెడ్డితో మట్లాడినారు. కాంగ్రెస్ నాయకత్వం ఎవరు జీవన్‌తో మాట్లాడినా అనేక ప్రశ్నలు సంధించి వారిని కూడా సమాధానం చెప్పలేని పరిస్థితిలో జీవన్‌రెడ్డి నెట్టివేశారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేకు "200కోట్ల రూపాయల నిధులు ఇచ్చి కండువా కప్పడం అంత అవసరమా? ఇప్పుడు ప్రభుత్వం మనుగడకు ఏ ప్రమాదం ముంచుకొచ్చింది? ఒవైపు రాహుల్‌గాంధీ పార్టీ ఫిరాయింపులు కట్టడి కోసం కఠినతరమైన బిల్లులు చేయాలంటుంటే రాష్ట్రపార్టీ పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించడం దేనికి సంకేతం? నా సీనియార్టీకి ఇచ్చే విలువ ఇదేనా? కార్యకర్తల మనోభావాలకు విలువ ఇవ్వాల్సినఅవసరంలేదా అని ఆయన ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరిచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫోన్‌లో మాట్లాడటానికి తిరస్కరించిన జీవన్‌రెడ్డి చివరకు ఎమ్మెల్సీపదవికి రాజీనామా చేస్తా అనే నిర్ణయం నుంచి వెనక్కితగ్గారు. ఏఐసిసి జనరల్ సెక్రటరి కెసివేణుగోపాల్‌తో జీవన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడినారు,ఈ సందర్భంగా ఆయనను మంత్రి మండలిలోకి తీసుకుంటానని హామీ ఏఐసిసి నిర్ణయం ఉంటుందని జీవన్‌రెడ్డితో కెసివేణుగోపాల్ చేశారు. దీనితో కాంగ్రెస్‌లో ప్రస్తుతానికి తుఫాను సద్దుమణిగింది. గాంధీభవన్ వద్ద ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని అగౌరవపరిచారని ఆవేదనతో కార్యకర్తలు నిరసన తెలిపారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని తన మద్దతుదారులు గాంధీభవన్‌కురావాలని జీవన్‌రెడ్డి పిలుపునివ్వడంతో అనేక మంది స్వచ్ఛందంగా తరలివచ్చారు. కాంగ్రెస్‌పార్టీలో తదనంతరం హైడ్రామా నడిచింది. జగిత్యాలలో జీవన్‌రెడ్డి ఇంటివద్ద కూడా సోమవారం నుంచి పెద్ద ఎత్తున జనం రావడంతో అక్కడ రాష్ట్రకాంగ్రెస్ నాయకత్వంకు వ్యతిరేకంగా నినాదాలతో మారుమోగింది.

# విపక్షనేతగా రాహుల్

>> ఢిల్లీలో నిర్వహించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధిష్టానం ఇప్పటికే ఆయన్ని లోక్‌సభలోప్రతిపక్ష నేతగా ఎంపికచేసినప్పటికీ రాహుల్ తననిర్ణయాన్ని వెల్లడించలేదు. తాజాగా ఇండియా కూటమి నేతలంతా రాహుల్‌పేరును బలపరచడంతో ఆయన బాధ్యతలు స్వీకరించేందుకు ముందుకువచ్చారు. ఇప్పటివరకూ ఐదుసార్లు ఎంపిగా ఎన్నికయిన రాహుల్‌గాంధీప్రస్తుతం రాయ్‌బరేలీనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వాయనాడ్‌నుంచి గెలిచినా తాజాగా ఆస్థానానికి రాజీనామాచేసారు. త్వరలోజరిగే ఎన్నికల్లో ఆయన సోదరి ప్రియాంకగాంధీ వాయనాడుస్థానంనుంచి బరిలోకి దిగుతున్నారు. మరోవైపు డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్షానికి కేటాయించాలన్న డిమాండ్‌కు అధికార ఎన్డీయే కూటమి అంగీకరించకపోవడంతో స్పీకర్‌పదవికిప్రతిపక్షం తరపున కాంగ్రెస్ ఎంపి కోడికున్నిల్ సురేష్‌ను పోటీకి దించింది. బుధవారమే స్పీకర్ ఎన్నిక జరుగనున్నది. అంతకుముందు మంగళవారం ఉదయం చేతిలో రాజ్యాంగం చిరుపుస్తకాన్ని చేతబట్టి లోక్‌సభలో రాహుల్ గాంధీప్రమాణం చేసారు. ప్రమాణంచేసిన అనంతరం కూడా తన చేతిలో ఉన్న రాజ్యాంగం పుస్తకాన్ని సభ్యులందరికీచూపిస్తూ అభివాదంచేస్తూ స్పీకర్ పోడియంనుంచి కిందికి దిగి వచ్చి తన సీటులో కూర్చున్నారు.



మంగళవారం న్యూఢిల్లీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుతో భేటీ అయిన ప్రధాని మోడీ

# కాంగ్రెస్, బిఆర్ఎస్ హోరాహోరీ

>> చెల్పూర్ ఆంజనేయ ఆలయం వద్దకు హుజురాబాద్ నియోజకవర్గంలోని 5 మండలాల నుండి సుమారు 1000 మందికి పైగా ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ముందస్తుగా హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ ఆలయం వద్దనే మకాం వేసి నలుగురు సిఐ, 4గురు సబ్ ఇన్స్పెక్టర్, స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయించి 144 సెక్షన్ విధించారు. అంతకు ముందే హుజురాబాద్ రాజకీయ పరిస్థితులపై కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్టు చేయగా, సింగాపూర్ గ్రామంలో హుజురాబాద్ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబును పోలీసులు హౌస్ అరెస్టులు చేశారు. దీనితో ఎక్కడికక్కడ పోలీసులు బ్రేక్ లు వేయడంతో హుజురాబాద్ పోలీసులు కృతకృత్యులయ్యారు. పలు మండలాల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ మహిళలు, పురుషుల నేతలు ఒక్కసారిగా ఆలయం దగ్గరికి చేరుకోవడంతో స్వల్ప లాఠీ చార్జ్ ప్రదర్శించగా ఇద్దరి కాంగ్రెస్ కార్యకర్తలకు గాయాలు అయ్యాయి. మహిళా కాంగ్రెస్ నాయకురాలు శనిగరం సిగ లతను మహిళ పోలీసులు బలవంతంగా లాక్కొని వెళ్ళి పోలీస్ కారులో ఎక్కించారు. ఇది జరుగుతున్న తరుణంలోనే చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నేరెళ్ళ మహేందర్ గౌడ్ తన సతీమణితో ఆంజనేయ స్వామి ఆలయంలోకి చేరుకొని బకెట్ నీళ్ళు తలపై పోసుకోని నా దగ్గర 25 లక్షల రూపాయలు ఉద్యోగం ఇప్పిస్తా అని తీసుకున్నాడని మహేందర్ గౌడ్ ప్రమాణం చేశారు. ఈ దశలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు అక్కడి నుండి అందరిని చెదరగొట్టారు. అంతకుముందు ఉదయమే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై పలు అవినీతి ఆరోపణలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పంజాల సదానందం మరికొంత మందితో కలిసి వచ్చి ఫ్లెక్సీలు తొలగించకపోతే మేమే పికేస్తామంటూ ఆందోళన చేపట్టడం తో పోలీసులు ఉదయమే ఫ్లెక్సిలను తొలగించారు.
దేవుడి పై ఎక్కడి ప్రమాణాలు అక్కడే జరిగాయి.... ఫ్లైయాష్ (బూడిద) రవాణాలో 100 కోట్ల రూపాయల స్కాం జరిగిందంటూ కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణల పై సోమవారం హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు చెల్పూరు గుడి వద్ద ప్రమాణం చేయాలంటూ సవాల్ విసరడంతో తాను ప్రమాణానికి సిద్ధం అంటూ ఎమ్మెల్యే సిద్ధం కావడంతో ఒక్కసారిగా రాజకీయాలు వేడెక్కాయి. ఈ దశలో జిల్లా సిపి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్టు చేయడంతో నియోజకవర్గ నలుమూలల నుండి వీణవంక కు తరలివచ్చిన ఎంపిపి ఇరుమల్ల రాణి సురేందర్ రెడ్డి, వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి పి. బక్కారెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు, అనేక మంది మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సమక్షంలో వీణవంక లోని తన ఇంటి వద్దనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం ఎరుపు వస్త్రాలు కట్టుకోని తల స్నానం చేసి కొండగట్టు ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని చేత పట్టుకోని బూడిద అక్రమ రవాణా (ఫ్లైయాష్) లో కోట్లాది రూపాయల కుంభకోణం జరిగిందని, మంత్రి పొన్నం ప్రభాకర్ పాత్ర ఉందని ఎమ్మెల్యే ప్రమాణం చేశారు. అనంతరం తన పై వచ్చిన అవినీతి ఆరోపణలపై హుజురాబాద్ నియోజకవర్గంలో ఏ ఒక్కరి వద్ద తాను ఒక్క రూపాయి తీసుకోలేదని వెంకటేశ్వరస్వామి, ఆంజనేయ స్వామి సాక్షిగా కౌశిక్ రెడ్డి ప్రమాణం చేశారు. నన్ను ప్రమాణం చేయడానికి చెల్పూర్ గుడి వద్దకు రమ్మని సవాల్ విసిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులను తన ఇంటికి పంపించి హౌస్ అరెస్టు చేయడాన్ని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తాను ఆంజనేయ స్వామి గుడికి వచ్చి ఆధారాలతో అవినీతిని బయటపెడితే వారి బండారం బయట పడుతుందని, తనను అడ్డుకున్నారని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆవేదన చేశారు. ఇప్పకైనా బుధవారం ఉదయం హైదరాబాద్ అపోలో హస్పటల్ సమీపాన ఉన్న వెంకటేశ్వరస్వామి గుడికి పొన్నం ప్రభాకర్ రావాలని, తాను కూడా సింగిల్ గా ఒక్కడినే ఆలయానికి వస్తానని, అవినీతి కి పాల్పడలేదని పొన్నం ప్రమాణం చేస్తే తాను భేషరతుగా క్షేమాపణలు చెప్తానని కౌశిక్ రెడ్డి సృష్టం చేశారు.



మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమి భేటీలో రాహుల్, ఖర్గే తదితరులు

## వారం - వర్జ్యం

తేది : 26-06-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పంచమి రా.8.56,
ధనిష్ఠ మ.1.04,
వర్జ్యం రా.7.50-9.20,
దు.ఉ.11.52-12.45,
శుభసమయం : ఉ.6.00-7.00,
సా.7.00-7.40
రాహుకాలం : మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. పాత బాకీలు వసూలవుతాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు మిత్రుల సహాయంతో తొలగుతాయి.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆకస్మిక ధనలాభం. నూతన వస్తు సేకరణ

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి ముఖ్యసమాచారం అదుతుంది.

**సింహం:** ఋణబాధలు తొలగుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకలంగా వుండును. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**తుల :** ప్రముఖుల పరిచయాలు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:**వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ఆశా జనకంగా ఉంటుంది.

**ధనుస్సు:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ప్రశాంతత పొందుతారు.

**మకరం:** మిత్రుల నుండి ఎదురైన వత్తిడులు కొంత వరకు తొలగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రూ. 693 కోట్ల బకాయిలివ్వండి

>> చేయాలని కేంద్ర మంత్రికి సిఎం విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్ఎంకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆలస్యం కావడంతో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా,సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాష్ట్ర వాటాతో పాటు కేంద్రం నుంచి రావాల్సిన వాటా మొత్తాన్ని 2023, అక్టోబర్ నుంచి తామే విడుదల చేస్తున్నామని కేంద్ర మంత్రి నడ్డా దృష్టికి సిఎం రేవంత్‌రెడ్డి తీసుకెళ్లారు.

# కెసిఆర్ మీటింగ్‌కు పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా

>> ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు,అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, ఇతర సీనియర్ నేతలు భేటీ అయ్యారు. వారితో కలిసి కెసిఆర్ లంచ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందరపడొద్దని సూచించారు. అయితే ఐదుగురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడంపై రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. కాంగ్రెస్ పార్టీతో ఇప్పటికే పలువురు టచ్‌లో ఉన్నారనే ప్రచారం జరుగుతన్న వేళ పార్టీ అధినేత నిర్వహిస్తున్న కీలక మీటింగ్‌కు ఎమ్మెల్యేలు దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో మహిపాల్‌రెడ్డి ఢిల్లీలో ఉన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:25/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 859521
2nd Prize Rs.7000/- 01592
3rd Prize Rs.3500/-
14880 28486 28750 28918 33678
35511 39463 55077 96227 98259
4th Prize Rs.200/-
0512 3084 3520 3547 4363 4930 6097
7476 7931 9903
5th Prize Rs.100/-
0367 0933 1088 1145 1804 2137 2902
4049 8155 8484
6th Prize Rs.50/-
0357 1755 3130 4699 6131 7648 9259
0661 1823 3335 4704 6234 7955 9291
0782 1936 3504 4774 6327 8117 9302
0825 1973 3517 4814 6435 8297 9478
0909 2145 3701 4982 6437 8325 9516
0959 2152 3725 4987 6562 8410 9534
0985 2224 3779 5248 6634 8464 9557
0992 2342 3794 5303 6704 8471 9679
1072 2428 3911 5325 7103 8503 9727
1082 2531 3956 5471 7128 8735 9898
1093 2759 3992 5678 7149 8858
1103 2947 4055 5754 7276 8892
1369 2984 4305 5844 7383 8916
1676 3106 4521 5940 7458 8940
1751 3114 4527 5982 7606 9199

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 846940
2nd Prize Rs.7000/- 64268
3rd Prize Rs.3500/-
03252 13508 14238 15114 23801
48061 53373 55377 80572 98854
4th Prize Rs.200/-
0102 1507 2911 3069 3169 3403 5317
8158 8670 9925
5th Prize Rs.100/-
0315 2621 3049 3188 3310 3426 4286
7142 9306 9759
6th Prize Rs.50/-
0125 1320 3027 4463 6293 7248 9160
0243 1369 3129 4747 6307 7458 9251
0258 1441 3269 4771 6308 7487 9460
0286 1513 3424 5116 6321 7892 9498
0294 1565 3595 5170 6330 7966 9652
0401 1582 3598 5379 6352 8156 9758
0543 1793 3837 5409 6522 8293 9811
0597 1953 3958 5497 6534 8364 9837
0604 2261 4020 5649 6651 8434 9943
0743 2281 4027 5688 6705 8499 9954
0817 2340 4036 5775 6974 8568
1046 2366 4138 5795 7028 8582
1088 2403 4294 6255 7123 8990
1184 2767 4312 6262 7161 9059
1278 2872 4348 6291 7200 9068

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:25/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 986159
2nd Prize Rs.7000/- 87710
3rd Prize Rs.3500/-
04909 17164 28866 34618 50844
53392 62724 69810 72535 81933
4th Prize Rs.200/-
0328 1135 2831 2984 3324 3799 4072
4282 8021 9575
5th Prize Rs.100/-
0280 0364 1353 2575 2622 2742 5249
5431 5583 6803
6th Prize Rs.50/-
0005 1412 2605 3939 5354 7073 9089
0455 1573 2875 4040 5374 7136 9108
0517 1626 2889 4051 5562 7176 9294
0619 1627 2901 4053 5569 7850 9331
0772 1628 3128 4374 5727 7862 9432
0904 1701 3185 4561 5768 7956 9453
0962 1741 3202 4595 5839 7976 9630
0967 1773 3240 4670 5943 7998 9702
1147 2149 3248 4784 5996 8130 9765
1166 2384 3255 4827 6106 8182 9818
1167 2422 3313 4832 6453 8438
1213 2449 3433 4957 6670 8556
1232 2466 3764 5050 6829 8681
1283 2584 3776 5079 6912 8827
1336 2601 3808 5217 6941 8886

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 332877
2nd Prize Rs.7000/- 24669
3rd Prize Rs.3500/-
06110 10409 13766 14555 36175
51449 59328 66197 74734 91713
4th Prize Rs.200/-
0296 2453 3278 3436 5037 6381 7758
8043 9183 9999
5th Prize Rs.100/-
0739 1049 1744 2047 3004 3707 3761
4982 8299 8999
6th Prize Rs.50/-
0029 1372 3015 4690 6184 7444 9045
0229 1392 3308 4828 6301 7475 9068
0394 1408 3445 4980 6319 7623 9083
0424 1437 3448 4988 6372 7647 9143
0541 1469 3513 5288 6436 7726 9466
0717 1609 3675 5348 6470 7790 9610
0748 1645 3733 5500 6667 7829 9627
0842 2008 3854 5522 6682 8093 9673
0846 2257 3995 5711 6712 8167 9887
0906 2588 4057 5904 6809 8263 9916
0915 2687 4229 5943 6850 8280
0940 2708 4253 6065 6913 8589
0955 2805 4261 6077 6986 8667
0971 2924 4288 6080 7342 8724
1371 2962 4556 6118 7427 8795

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:25/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 159331
2nd Prize Rs.7000/- 38263
3rd Prize Rs.3500/-
09795 19841 46007 58517 61534
71110 76079 80272 86666 99811
4th Prize Rs.200/-
0137 0678 1618 4281 5741 6037 7063
7363 7874 8532
5th Prize Rs.100/-
0060 0361 5196 5481 5690 6002 6716
7622 7749 9064
6th Prize Rs.50/-
0334 1749 3392 5061 6851 8318 9303
0346 2024 3415 5073 7222 8323 9349
0410 2265 3463 5098 7231 8391 9363
0574 2348 3538 5211 7234 8436 9439
0583 2434 3608 5263 7253 8673 9461
0833 2480 3613 5323 7268 8778 9678
0964 2527 3772 5637 7398 8794 9700
0986 2920 3809 6012 7663 8828 9721
1007 2928 3886 6088 7761 8841 9802
1025 3100 3929 6096 7870 8848 9825
1182 3128 4394 6246 7898 8929
1191 3159 4558 6336 7941 8961
1279 3180 4587 6372 7965 9008
1327 3219 4908 6630 8081 9025
1405 3390 4946 6761 8306 9044

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 449225
2nd Prize Rs.7000/- 82683
3rd Prize Rs.3500/-
06137 10466 11227 17215 23684
48130 54218 58864 87958 94673
4th Prize Rs.200/-
2294 4461 5160 5220 5708 6120 6389
6689 6892 9419
5th Prize Rs.100/-
1177 1384 2052 2383 3897 4184 6351
8945 8954 9823
6th Prize Rs.50/-
0052 1652 3220 4884 6112 7525 9004
0105 1725 3229 5047 6133 7710 9048
0135 1739 3297 5071 6149 7859 9137
0306 1906 3326 5219 6305 7967 9310
0398 2142 3422 5358 6325 8118 9477
0510 2150 3425 5366 6558 8204 9537
0531 2184 3552 5400 6644 8327 9576
0534 2243 3619 5497 6727 8559 9659
0808 2266 3697 5562 6893 8628 9668
0810 2475 4045 5572 6899 8640 9834
0834 2627 4210 5621 6919 8684
1306 2754 4573 5864 7028 8693
1317 2807 4596 5906 7297 8747
1446 2873 4854 5946 7301 8773
1605 2934 4861 5958 7348 8876

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:25/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 268685
2nd Prize Rs.7000/- 09913
3rd Prize Rs.3500/-
02812 19727 29338 31898 39475
39557 45872 58091 66843 84726
4th Prize Rs.200/-
2016 3308 4319 4721 5085 7329 7993
8264 8785 9083
5th Prize Rs.100/-
1264 3186 3931 4217 6832 6858 6966
7748 7830 8377
6th Prize Rs.50/-
0196 1608 2772 4708 6218 7792 9321
0316 1625 2773 4743 6294 7997 9410
0440 1726 2930 4820 6325 8022 9480
0637 1768 2945 5023 6674 8335 9486
0643 1818 3094 5173 6736 8402 9500
0656 1868 3279 5194 6838 8439 9518
0925 1870 3515 5212 6975 8481 9633
0969 1997 3550 5285 7333 8553 9636
0976 2145 3691 5355 7344 8616 9688
1020 2155 3715 5467 7456 8681 9881
1137 2241 3957 5502 7459 8925
1278 2346 4259 5624 7548 8993
1279 2434 4440 5746 7713 9001
1383 2485 4441 5856 7731 9032
1421 2690 4619 6182 7758 9176

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 173493
2nd Prize Rs.7000/- 99921
3rd Prize Rs.3500/-
01577 06776 14422 20248 20434
35370 55411 84705 84706 92165
4th Prize Rs.200/-
1827 2037 2350 6316 7236 7437 7639
8666 9114 9814
5th Prize Rs.100/-
0979 1069 3940 3982 4322 4481 6245
7666 8204 9856
6th Prize Rs.50/-
0036 1997 3001 4014 5337 7159 8676
0048 2013 3229 4034 5387 7347 8777
0100 2046 3376 4042 5393 7564 8830
0761 2124 3391 4071 5434 7614 8939
0773 2126 3424 4095 5453 7793 9062
0808 2181 3489 4106 5661 8017 9335
0837 2373 3504 4209 5951 8171 9588
1105 2376 3538 4586 6194 8180 9688
1552 2379 3587 4723 6281 8222 9891
1613 2450 3620 4801 6284 8334 9955
1693 2452 3626 4908 6314 8380
1858 2484 3692 4995 6339 8427
1873 2644 3811 5042 6531 8476
1912 2667 3831 5110 6543 8562
1957 2756 3887 5216 6738 8669

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:25/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 726804
2nd Prize Rs.7000/- 49783
3rd Prize Rs.3500/-
02554 23220 41784 58480 67763
70851 73620 78116 85439 88622
4th Prize Rs.200/-
0384 1943 2493 4914 5055 5835 7127
7466 8567 9825
5th Prize Rs.100/-
0051 0446 1569 2599 3559 4435 6225
6691 7079 8400
6th Prize Rs.50/-
0015 1199 2245 3741 5262 6865 8942
0115 1263 2293 3801 5393 6894 9039
0273 1410 2691 3843 5503 6907 9076
0368 1543 2760 3894 5518 7035 9221
0374 1565 2915 4223 5962 7169 9241
0557 1716 2918 4508 6028 7373 9510
0610 1745 3136 4521 6209 7478 9679
0620 1796 3153 4702 6226 7606 9685
0633 1933 3198 4837 6262 7775 9705
0788 1937 3199 4875 6362 7820 9728
0954 2044 3277 5017 6466 8067
1035 2058 3285 5127 6503 8194
1050 2095 3424 5155 6569 8709
1149 2113 3562 5183 6609 8736
1188 2185 3587 5187 6644 8794

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 538618
2nd Prize Rs.7000/- 63537
3rd Prize Rs.3500/-
00147 09064 27800 31773 66324
66573 73432 80488 83417 93479
4th Prize Rs.200/-
0125 0832 2891 3901 6178 6482 8212
8812 8880 8936
5th Prize Rs.100/-
0046 0321 1028 2841 3403 6431 6887
7235 8496 9535
6th Prize Rs.50/-
0051 1555 3106 4299 5389 6905 8699
0081 1574 3180 4462 5411 6911 8756
0083 1726 3351 4469 5502 6961 8925
0132 1749 3425 4536 5766 7008 9078
0306 1812 3467 4546 6209 7289 9254
0475 1909 3633 4848 6253 7504 9590
0708 1961 3652 4989 6277 7605 9772
0750 2397 3657 5078 6300 7653 9777
0906 2425 3664 5116 6490 7703 9879
1053 2445 3692 5143 6653 7802 9914
1070 2558 3794 5210 6693 7876
1078 2813 3803 5257 6748 7970
1431 2874 3926 5264 6805 8097
1475 2916 3928 5336 6821 8263
1540 3022 4223 5340 6866 8579

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:25/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 728205
2nd Prize Rs.7000/- 52668
3rd Prize Rs.3500/-
17472 28705 39532 41614 52212
63229 74209 85372 85877 96143
4th Prize Rs.200/-
0147 1139 2721 3998 4687 5196 6949
7675 8636 9132
5th Prize Rs.100/-
1888 2392 2647 5289 5392 7090 7129
8758 9441 9524
6th Prize Rs.50/-
0013 1572 2960 4216 5959 7570 8961
0266 1811 2975 4220 6277 7637 9047
0650 2025 2988 4274 6287 7736 9136
0760 2109 3068 4343 6397 7779 9249
0774 2193 3080 4623 6560 7848 9483
0813 2207 3090 4692 6590 7962 9713
0996 2255 3332 4728 6591 8044 9734
1053 2260 3379 4857 6756 8212 9844
1068 2431 3492 5150 6762 8220 9849
1084 2517 3644 5208 6860 8464 9869
1119 2553 3723 5444 6913 8634
1235 2764 3741 5733 6980 8696
1246 2792 3858 5829 7315 8697
1292 2847 3916 5919 7342 8763
1567 2908 4173 5926 7488 8944

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 638888
2nd Prize Rs.7000/- 62511
3rd Prize Rs.3500/-
16649 27767 38519 49165 49816
51455 62830 73235 84857 95402
4th Prize Rs.200/-
0068 0588 3866 5098 5686 6144 6648
6989 7285 9073
5th Prize Rs.100/-
0665 1921 2056 2100 3027 3557 5632
7920 8259 8457
6th Prize Rs.50/-
0037 1742 3168 4714 6487 7682 8903
0097 1769 3422 4817 6759 7769 9035
0178 1977 3619 4936 6877 7772 9574
0339 2002 3625 5167 7071 7811 9590
0475 2019 3647 5320 7231 7903 9652
0610 2160 3793 5374 7288 7984 9705
0632 2181 3848 5375 7294 8318 9782
0655 2378 3926 5386 7366 8334 9796
0804 2516 4225 5518 7367 8343 9995
1065 2649 4244 5524 7460 8386 9997
1297 2676 4298 5669 7516 8540
1302 2778 4411 5706 7521 8626
1356 2849 4539 6096 7525 8680
1643 2850 4612 6321 7559 8730
1688 3100 4642 6453 7603 8898

# రోగులకు ఇక్కట్లు

>> లేకపోవడంతో రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆసుపత్రుల ఎదుట తమ నిరసనను కొనసాగించారు. ఓపి సేవలను బహిష్కరించి విధులకు గైర్హాజరయ్యారు. అత్యవసర సేవలకు సమ్మె నుంచి మినహాయింపు ఇవ్వడంతో రోగులకు కొంతమేర ఊరట లభించింది. కాగా, జూడాల సమ్మెతో రాష్ట్రంలోని ప్రధాన ఆసుపత్రులలో రోగులు ఇబ్బందులకు గురయ్యారు. సీనియర్ వైద్యులు అత్యవసర ఆపరేషన్ల నిర్వహణలో ఉండటంతో రోగులకు సాధారణ వైద్య చికిత్సలు అందలేదు. మరోవైపు, జూడాల సమ్మె నేపథ్యంలో వైద్యుల సెలవులను అధికారులు రద్దు చేశారు. కాగా, ఈ సమ్మెలో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4 వేల మంది జూడాలు పాల్గొన్నారు. ఉస్మానియా, గాంధీ, ఎంజిఎం, నీలోఫర్ వంటి ప్రధాన ఆసుపత్రుల ఎదుట బైఠాయించిన జూడాలు నో సర్వీస్ వితౌట్ సెక్యూరిటీ, సహనం చాలు సమరం మొదలు, స్టైపండ్ చెల్లించడానికి వెంటనే గ్రీన్ చానెల్‌ను ఏర్పాటు చేయాలన్న ప్ల కార్డులు ప్రదర్శించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని అప్పటి వరకు సమ్మె విరమించేది లేదని నినాదాలు చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాన్ని తమ సమస్యలు పరిష్కరించమని కోరుతున్నామనీ, అయినప్పటికీ నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు. తమ డిమాండ్లన్నీ న్యాయమైనవేననీ, వాటిని వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఒవైసీ వివాదం

>> ఇబ్బంది ఏమిటని ఎదురు ప్రశ్నించారు. అభ్యంతరం చెప్పేవాళ్ల గురించి తాను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మహాత్మాగాంధీ కూడా పాలస్తీనా గురించి ఏం చెప్పారో చదివి తెలుసుకోవాలని సూచించారు. నేను చెప్పాల్సింది చెప్పానని వ్యాఖ్యానించారు. అసదుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తామని స్పీకర్ వెల్లడించారు. ప్రమాణం చేసిన తర్వాత చివరలో... జైభీమ్,జై తెలంగాణ,జై పాలస్తీనా అని అసదుద్దీన్ నినాదాలు చేశారు.

## చరిత్ర సృష్టించిన చైనా

>> బేసిన్‌లో అది సురక్షితంగా చంద్రుడి ఉపరితలాన్ని తాకింది. ఈ మిషన్‌లో ఆర్బిటర్, ల్యాండర్, అసెండర్, రిటర్నర్ అనే 4భాగాలున్నాయి. జాబిల్లి ఉపరిత లంపై ఉన్న నమూనాలను రోబోటిక్ హస్తం సాయంతో సేకరించింది. డ్రిల్లింగ్ యంత్రాన్ని ఉపయోగించి దిగువనున్న ప్రాంతం నుంచి మట్టిని తీసుకుంది. అనంతరం వాటిని తీసుకుని భూమికి వచ్చేసింది.

## మోడీ, అమిత్‌షాను కలిసిన త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి





**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. మంగళవారం ప్రధానిని కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను వివరించారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత షాను కలిసి రాష్ట్రంలో శాంతిభద్రతలతో పాటు పలు అంశాలపై చర్చించారు.

# ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ కాంట్రాక్ట్ పనులు రద్దు!

## కొత్తగా మళ్లీ టెండర్లు : కేంద్రమంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ

**హైదరాబాద్ (ఉప్పల్), జూన్ 25, ప్రభాతవార్త :** ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ కాంట్రాక్ట్ పనులను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో బేటి అయ్యారు. అనంతరం పలు విషయాలు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ నుంచి నారపల్లి వరకు నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడక సాగుతున్నాయి. పనులు చేపడుతున్న కాంట్రాక్ట్ సంస్థ దివాళా తీయడంతో పనుల ఒక అడుగు ముందు, రెండడుగులు వెనక్కి అన్న చందంగా సాగుతున్నాయి. 2018లో అప్పటి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా ఉప్పల్ నుంచి నారపల్లి వరకు కొత్తగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు ప్రారంభించారు. రామంతాపూర్ పబ్లిక్ స్కూల్‌లో లాంచనంగా పనులు ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేస్తామని అప్పట్లో ప్రకటించారు. అయితే ఈ పనులను మాజీ ఎంపికి చెందిన గాయత్రి కన్‌స్ట్రక్షన్ సంస్థ దక్కించుకుంది. సుమారు 7 కి.మీ పరిధిలో నిర్మిస్తున్న ఈ కారిడార్ పనులను సుమారు రూ.600 కోట్లతో కేంద్ర రహదారుల మంత్రిత్వశాఖ నిర్మిస్తుంది. భూసేకరణ పనులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టగా, నిర్మాణ పనులను కేంద్ర ప్రభుత్వం టెండర్ ద్వారా గాయత్రి సంస్థకు అప్పగించారు. అయితే ఏడేళ్లు గడిచినా పనులు నత్తనడనక సాగుతుండడంతో యాదాద్రి, వరంగల్ రహదారిలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గాయంత్రి సంస్థ 25 శాతం తక్కువకు టెండర్లు దక్కించుకోగా, 2020 జూలైలోనే పనులు పూర్తి చేయాల్సి ఉంది. మధ్యలో గుత్తేదారు సంస్థ దివాళ తీయడంతో పనులు ఆగిపోయాయి. దీంతో ప్రయాణికులకు కష్టాలు ప్రారంభం అయ్యాయి. ఇరుగ్గా ఉంటే ఈ రహదారిపై పిల్లర్లు మాత్రమే నిర్మించి వదిలివేశారు. కొంత దూరం వరకు మాత్రమే పైవంతెన పూర్తి చేశారు. వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణించే ఈ రహదారి విషయంపై ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. తాత్కాలిక మరమ్మతులతో అధికారులు నెట్టుకుని వస్తున్నారు తప్పా పూర్తి స్థాయిలో పనులు చేసేందుకు ఆసక్తి చూపడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వర్షాలు కురిసిన సమయంలో ఈ రహదారిలో ప్రయాణం అంటేనే ప్రజలు హడలిపోతున్నారు. తాజాగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోమవారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో బేటి అయి ఉప్పల్, నారపల్లి కారిడార్ పనులు రద్దు చేసినట్లు ప్రకటించారు. పనులు తిరిగి ఎవరికి కేటాయిస్తారో వేచి చూడాలి.



ఉప్పల్‌లో నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడకన సాగుతున్న దృశ్యం

### నత్తనడకన సాగుతున్న పనులు

ఉప్పల్, నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఆర్‌అండ్‌బి అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా ఈ రహదారిలో దుమ్ముదూళితో ప్రయాణికులు నరకం అనుభవిస్తున్నారు. రూ.600 కోట్లతో చేపట్టాల్సిన పనిని సుమారు రూ.430 నుంచి 450 కోట్లతో చేస్తామని ఎల్1గా నిలిచిన గాయత్రి సంస్థ ప్రభుత్వంతో అప్పట్లో ఒప్పందం చేసుకుంది. తక్కువ రేటుకు పనులు చేపట్టడంపై అప్పట్లోనే పలు కథనాలు వినిపించాయి. ప్రస్తుతం కాంట్రాక్ట్ సంస్థ దివాళా ప్రక్రియలో ఉండడంతో నిర్మాణం ఎప్పటికి పూర్తవుతుందనే ప్రశ్నార్థకంగా మారింది. నిర్మాణ సమయాన్ని పొడిగించేందుకు అనుమతి ఇచ్చిన పక్షంలో ఎన్సీ ఎల్టీ నిధుల ద్వారా నిధులు సమీకరించి పనులు పూర్తి చేస్తామంటూ సదరు సంస్థ అధికారులకు లేఖ రాసింది. ఇంకా 58 శాతం పనులు పెండింగ్‌లో ఉండడంతో పనులు చేసేందుకు ఆరు నెలలు గడువు ఇవ్వవచ్చంటూ కేంద్ర జాతీయ రహదారుల మంత్రిత్వశాఖకు ఇక్కడి అధికారులు ప్రతిపాధనలు పంపారు. అయితే ఇప్పటి వరకు పనులు పూర్తి చేయకపోవడంతో పనులు రద్దు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. అధికారుల అంచనా ప్రకారం మరో 150 నుంచి 200 కొట్ల వరకు పనులు పెండింగ్‌లో ఉన్నట్లు చెబుతున్నారు. అధికారులు స్పందించి పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇద్దరు అదనపు ఎస్పీల బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

### ఫోన్‌ట్యాపింగ్ కేసు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా వున్న అదనపు ఎస్పిలు భుజంగరావు, తిరుపతన్నల బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో విచారణ వాయిదా పడింది. వీరిద్దరు ఇంతకు ముందు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేయడం తెలిసిందే. రెండవ బెయిల్ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పిలు భుజంగరావు, తిరుపతన్నల తరపున వాదించిన డిఫెన్స్ న్యాయవాది ఈ కేసులో మూడు నెలలు గడచినా ఇప్పటి వరకు పోలీసులు ఛార్జిషీట్‌ను దాఖలు చేయలేకపోయారని తెలిపారు. కేవలం రాజకీయ కారణాలవల్లే భుజంగరావు, తిరుపతన్నలను ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరికించారని ఆయన ఆరోపించారు. వీరిద్దరిపై పోలీసులు ఎలాంటి ఆధారాలు సేకరించలేక పోయారని ఆయన కోర్టుకు తెలిపారు. అయితే ఈ వాదనలతో పిపి ఏకీభవించలేదు. ఫోన్ ట్యాపింగ్‌లో కేవలం భుజంగరావు, తిరుపతన్నలు మాత్రమే నిందితులు కాదని, వేరే వారు కూడా వున్నారని, అందరిపైనా తీవ్రమైన అభియోగాలున్నాయని ఆయన వాదించారు. ఈ కేసు వి చారణ కీలక దశలో వున్నందున భుజంగరావు, తిరుపతన్నలకు బెయిల్ ఇవ్వరాదని ఆయన కోరారు. ఇరువర్గాల వాదనలు విన్న నాంపల్లి కోర్టు విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

## తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని సత్కరించిన మంత్రులు కోమటిరెడ్డి, పొంగులేటి

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సహకరిం చాలని ముఖ్యంగా గత పదేళ్లుగా కొనసాగిన విధ్వంసం తిరోగమనం నుంచి ప్రజలను ముందుకు నడిపించేందుకు కేంద్రం సహాసహకారాలు అందించాలని ఆర్‌అండ్‌బి సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఢిల్లీలో కేంద్రబొగ్గుగనుల మంత్రి కిషన్‌రెడ్డిని కొమటిరెడ్డి వెంకటరెడ్డి తన సహచర మంత్రితో పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి మర్యాదపూర్వకంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ సమస్యలను వివరించారు. ముఖ్యంగా మౌళిక వసతులు, పేదలకు గృహనిర్మాణ పథకాలు తెలంగాణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలనికోరారు. రైల్వే, జాతీయ రహదారులు విస్తరణ జరుపాలని కోరారు.



## ఆ ఛానళ్ల ప్రసారాలు పునరుద్ధరించండి

### ఢిల్లీ హైకోర్టు కీలక ఉత్తర్వులు

**విజయవాడ, జూన్ 25, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నిలిపివేసిన కొన్ని చానళ్ల ప్రసారాలను పునరుద్దారించాలంటూ ఢిల్లీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను ఎవరు అడ్డుకోజాలరని న్యాయస్దానం స్పష్టం చేసింది. బ్లాక్ చేసిన చానళ్ళను వెంటనే పునరుద్దరించి, ప్రసారం చేయాలని ఆదేశించింది. ఈ మేరకు 15 మంది ఎంఎస్‌ఓలకు ఆదేశాలు జారీ చేపింది. ఢిల్లీ హైకోర్టు తీర్పుపై జాతీయ స్దాయి మీడియా సంఘాలు హర్షం వ్యక్తం చేసాయి. ఎన్‌బిఎఫ్, ఎన్‌బీడీఏ ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను స్వాగతించాయి. ఎన్‌డిఏ కోర్టు తీర్పును స్వాగతిస్తూ ఏ అంశాలు ప్రసారం చేయాలన్న దానిపై న్యూస్ ఛానళ్ళకు స్వతంత్ర ఉంటుందన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని హితవు పలికింది. మీడియా స్వేచ్ఛలో ఎలాంటి జోక్యాలు ఉండరాదని స్పష్టం చేసింది.

# చీకటి అధ్యాయానికి 50 యేళ్లు

### ఎమర్జెన్సీ పాలన దేశానికి ఓ మాయని మచ్చ

### కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** దేశంలో ఎమర్జెన్సీ పాలనకు నేటికి 50 సంవత్సరాలు అని, 1975 జూన్ 25 నుంచి 21 నెలల పాటు ఎమర్జెన్సీ పాలన పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి దేశ ప్రజల గొంతు నొక్కేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈమేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దాహానికి ఎమర్జెన్సీ పాలన ఓ నిదర్శనం అన్నారు. అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ విరుద్ధంగా ఎన్ని అడ్డదారులైనా తొక్కేందుకు, చివరకు ప్రజల ప్రాణాలను తీసేందుకు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వెనుకాడకూడదనే దానికి ఎమర్జెనీ పాలన ఉదాహరణ అన్నారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రతిపక్ష నాయకులను, ఆర్‌ఎస్‌ఎస్, ఏబివిపి, జనసంఘ్ నాయకులను మీసా కింద జైళ్లో పెట్టారన్నారు. పత్రికలపై సెన్సార్ విధించారన్నారు. పౌరుల ప్రాథమిక హక్కులను హరించారన్నారు. మానవ హక్కులను, స్వేచ్చను హరించి వేశారన్నారు. ప్రశ్నించిన ఎంపిల సభ్యత్వాన్ని కూడా రద్దు చేసిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన డిఎస్‌పి రెడ్డి, జంగారెడ్డి, వి.రామారావు, జూపూడి యజ్ఞ నారాయణ, పివి చలపతిరావు, వెంకయ్యనాయుడు, సిహెచ్ విద్యాసాగర్‌రావు, ఇంద్రసేనారెడ్డి, అశోక్‌యాదవ్ లతో పాటు జనసంఘ్ కార్యకర్తలతో పాటు చాలా మంది సంఘ్‌పరివార్ కార్యకర్తలను అరెస్టు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఎమర్జెన్సీ పాలతో విసిగిన ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించినా ఆ పార్టీ నేతల్లో మార్పు రాకపోవడం సిగ్గు చేటు అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్నంత కాలం రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాలను కూలదోసిందన్నారు. 1947 నుంచి 2014 వరకు రాష్ట్రాలోని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ఏకంగా 90 సార్లు ఆర్టికల్‌ను 356ను దుర్వినియోగం చేశారన్నారు. ఇకనైనా కాంగ్రెస్ కుటిల రాజకీయాలను, చీకటి ఒప్పందాలను వీడి ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడాలని అన్నారు. పార్లమెంటు సమావేశాల్లో ప్రజా సమస్యలపై అర్థవంతంగా చర్చ జరిగేం దుకు సహకరించాలన్నారు. వాటికి పరిష్కార మార్గాలను సూచించాలని కోరుతున్నానన్నారు.

# ఇఏపి సెట్-2024 షెడ్యూల్ తేదీల్లో మార్పు

**జూన్ 27 నుంచి కాకుండా జూలై 4 నుంచి ప్రారంభం**

**30 వరకు ఎఐసిటిఇ గుర్తింపు ప్రక్రియ**

**ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో మార్పు**

**జూలై 6 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్**

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌ను వాయిదా వేశారు. ఈ నెల 27 నుంచి ప్రారంభం కావల్సిన ఎప్ సెట్ కౌన్సెలింగ్‌ను జులై 4 నుంచి ప్రారంభించను న్నారు. ఇంజనీరింగ్ విద్యా సంస్థలకు అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏసీటీఈ) తన విద్యా క్యాలెండర్ ప్రకారం ఈ నెల 30 వరకు గుర్తింపు ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించిన నేపథ్యలో .. జూన్ 27 నుంచి నిర్వహించాల్సిన ఎప్ సెట్ కౌన్సెలింగ్‌ను జులై 4కి వాయిదా వేశారు మారిన షెడ్యూల్‌ను సాంకేతిక విద్య శాఖ కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రకటించారు. జులై 4 నుంచి విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. జులై 12 వరకు అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జులై 6 నుంచి జులై 13 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను చేపడతారు. జులై 8 నుంచి 15 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశమిచ్చారు. జులై 19న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు జులై 19 నుంచి 23 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో జులై 26న వివరాలను అప్‌లోడ్ చేసుకోవాలి. జులై 27న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. జులై 27 నుంచి 28 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. జులై 31న సీట్ల కేటాయింపు చేస్తారు.

జులై 31 నుంచి ఆగస్టు 2 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో ఆగస్టు 8న వివరాలను అప్‌లోడ్ చేయాలి. ఆగస్టు9న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. ఆగస్టు 9, 10 తేదిల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. ఆగస్టు 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు ఆగస్టు 13 నుంచి 17 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. ఇంటర్నల్ స్లైడింగ్‌కి ఆగస్టు 21, 22 తేదిలోన దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఆగస్టు 26న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఆగస్టు 27, 28 తేదిల్లో కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ప్రైవేటు కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆగస్టు 28న వెలువడనున్నాయి.

## విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల నిర్మాణంపై మరింత సమాచారమివ్వండి

### మాజీ సిఎం కెసిఆర్‌కు విచారణ కమిషన్ మరో లేఖ

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి చత్తీస్‌గఢ్‌తో చేసుకున్న ఒప్పందం, సరఫరా, అందుకయిన వ్యయం తదితర వాటితోపాటు, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ సంస్థల నిర్మాణం విషయమై మరింత సమాచారం ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును విద్యుత్ కొనుగోళ్లు, థర్మల్ పవర్ ప్రాజెక్టుల నిర్మాణ పనుల్లో అనుసరించిన విధానాలు, వాటి లోపాలపై విచారణ చేస్తున్న జస్టిస్ నరశింహారెడ్డి కమిషన్ కోరింది. ఈ మేరకు చంద్రశేఖర్‌రావుకు కమిషన్ మరో లేఖ రాసింది. ఇటీవల కాలంలో బహిరంగ విచారణలో పలువురు లేవనెత్తిన సందేహాలను జోడిస్తూ వాటిని నివృత్తి చేయాలని సూచించింది. ఆయా ప్రశ్నలకు ఈ నెల 27వ తేదీ లోపు సమాధానం ఇవ్వాలని లేఖలో పేర్కొంది. చంద్రశేఖర్‌రావు లేఖ రూపంలో సమాధానం అందించినా, లేక వ్యక్తిగతంగా తెలియచేసినా ఎటువంటి అభ్యంతరం లేదని పేర్కొంది. కాగా ఆయా అంశాలపై ఇటీవల విచారణ కమిషన్ చంద్రశేఖర్‌రావుకు మొదటి లేఖ రాసింది. ఇందులో ఈ నెల 15 లోపు సమాధానం ఇవ్వాలని తెలపడంతో దానికి ఆయన సకాలంలో సుదీర్ఘ సమాధానం ఇచ్చారు. తదుపరి కమిషన్ ముందు పలువురు విద్యుత్ రంగ నిపుణులు, ప్రజాప్రతినిధులు హాజరై తమ వద్ద ఉన్న సమాచారాన్ని విచారణ కమిషన్‌కు అందచేశారు. వారు లేవనెత్తిన అంశాలు, సందేహాలను జోడిస్తూ కమిషన్ మరోసారి లేఖ రాసింది.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి

### బకాయిపడిన డిఎలను వెంటనే విడుదల చేయాలి

### తెలంగాణ ఎంప్లాయిస్ జెఎసిసమావేశం తీర్మానం

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగా ఎంప్లాయిస్ జేఏసీ డిమాండ్ చేసింది. అలాగే పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. వాటితోపాటు ఉద్యోగుల చెందాతో కూడిన ఆరోగ్య పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేయాలని మంగళవారం జరిగిన తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ సన్నాహాక సమావేశం తీర్మానం చేసింది. తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఏర్పాటు కోసం మంగళవారం 40 సంఘాల సన్నాహాక సమావేశం టీఎన్‌జీవో కేంద్ర కార్యాలయంలో టీఎన్‌జీవో అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీజీవో అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్ అధ్వర్యంలో జరిగింది. ఉద్యోగుల పెండింగ్ ప్రమోషన్లను ఇప్పించాలని, 2018 నుంచి రాష్ట్రంలో ఉద్యోగ బదలీలు జరగలేదని.. కాబట్టి ఉద్యోగుల బదలీలను చేపట్టాలని సమావేశం తీర్మానం చేసినట్టు జేఏసీ నేతలు తెలిపారు. గచ్చిబౌలి టీఎన్‌జీవో హౌసింగ్ సోసైటీ రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలో సర్వే నంబర్ 36, 37.. గోపన్‌పల్లి ఇండ్ల స్థలాలను బీటీ ఎన్‌జీవోస్ కేటాయించడానికి ప్రభుత్వం జారీ చేసిన మోమోను రద్దు చేసి అలాట్ చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.

## రాష్ట్రంలో పాలన పడకేసింది

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజాపాలనను గాలికి వదిలేశారని, తన పదవిని కాపాడుకోవడంపైనే రేవంత్‌రెడ్డి దృష్టిసారించారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు గడిచినా పాలనపై పట్టు సాధించలేకపోయారన్నారు. కేవలం పరిపాలనలో పట్టు నిలుపుకోవడం కోసమే మూకుమ్మడిగా ఐఏఎస్, ఐపిఎస్‌లను బదిలీ చేస్తోందన్నారు. పాలనను గాడిలో పెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారని, సిఎం పదవిని కాపాడుకోవడంపై దృష్టి ఉందన్నారు. మంత్రి వర్గ విస్తరణ, కార్పోరేషన్‌ల నియామకాలు, రాజకీయ ప్రచారం కోసం, పిసిసి అధ్యక్షుడి ఎం పిక చేసుకునేందుకు రేవంత్‌రెడ్డి ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్నారన్నారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వంలో శాంతి భద్రతలు క్షీణించాయన్నారు.

## రుణ మాఫీ మార్గదర్శకాలపై కసరత్తు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** వ్యవసాయ రుణాల మాఫీపై రాష్ట్ర సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇందుకు అవసరమైన మార్గదర్శకాలను రూపొందించే పనిలో నిమగ్నమైంది. రుణ మాఫీని వచ్చే నెల 1వ తేదీ నుండి దశల వారీగా అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. దీన్ని ఆగస్టు 15 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోనుంది. పంట రుణాలతో పాటు, వ్యవసాయం నిమిత్తం బంగారంపై తీసుకున్న రుణాలకు కూడా మాఫీ వర్తింప చేయనుంది. ఒక్కో కుటుంబంలో ఒక్కరికి మాత్రమే మాఫీ చేయనున్నట్లు సమాచారం. అ వ్యవసాయ రుణాల మాఫీ అమలులో అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకూ చేయనుంది.

# కేజ్రీవాల్‌కు హైకోర్టులో చుక్కెదురు!

### స్టే ఎత్తివేతకు న్యాయమూర్తి తిరస్కృతి



**న్యూఢిల్లీ, జూన్ 25:** ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. దిగువకోర్టు తీర్పుపై స్టే విధించాలంటూ దాఖలుచేసిన పిటిషన్‌పై కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. కోర్టు నిర్ణయం నేపథ్యంలో అరవింద్‌కేజ్రీవాల్‌ప్రస్తుతం జైల్లోనే కొనసాగాల్సి ఉంది. బెయిల్‌పిటిషన్‌పై ఇచ్చిన స్టేను ఎత్తివేసేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. బెయిల్‌పై స్టే కొనసాగుతుందని వెల్లడించింది. ట్రయల్‌కోర్టు ఉత్తర్వులు లోపభూయిష్టంగా ఉందని కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వొద్దంటూ ఈడీ కోర్టును కోరింది. ఈ నెల 20న రౌస్ అవెన్యూ కోర్టు సీఎం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరుచేసిన విషయం తెలిసిందే. ఈ నెల 21న కోర్టు నిర్ణయాన్ని ఈడీ ఢిల్లీ హైకోర్టులో సవాల్‌చేసింది. ఈ అభ్యర్థనమేరకుకోర్టు స్టే విధించింది. గతవారంలోనే వెకేషన్ జడ్జి ఈడీ దాఖలుచేసిన అప్పీలు పిటిషన్‌ను విచారించారు. స్టే దరఖాస్తుపై తీర్పును రిజర్వుచేస్తూ హైకోర్టు ఉత్తర్వులు వెలువడేవరకూ ఇంప్లీడ్‌ఆర్డర్‌పై స్టే ఇచ్చారు. దీనితో మధ్యంతర స్టేను సవాల్‌చేస్తూ కేజ్రీవాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌ను జస్టిస్ మనోజ్‌మిశ్రా నేతృత్వంలోని వెకేషన్‌బెంచ్ విచారించి వాయిదావేసింది. హైకోర్టు ఆదేశాలు ఇచ్చేంతవరకూ వేచి ఉండాలనిసూచించింది. పిటిషన్‌ను మళ్లీ 26న విచారణచేస్తామని వెల్లడించింది. రౌస్ అవెన్యూ కోర్టు వెకేషన్‌జ డ్జి బిందు జారీచేసిన బెయిల్ ఆర్డర్‌లో ఈడీపై ఘాటు వ్యాఖ్యలుచేసారు. కేజ్రీవాల్‌పై ఈడీ పక్షపాతంతొఒ వ్యవహరిస్తోందని అభిప్రాయపడ్డారు. నేరంద్వారా వచ్చిన ఆదాయానికి సంబంధించి ఈడీ ప్రత్యక్ష సాక్ష్యాలను చూపలేదని పేర్కొన్నది. ఈడీ అందచేసిన వివరాలను పరిగణనలోనికి తీసుకోవడంలో ట్రయల్‌కోర్టు విఫలం అయిందని, బెయిల్‌పిటిషన్‌పై నిర్ణయం తీసుకునేటపుడు పూర్తిస్థాయిలో ఆలోచన చేయలేదని వెల్లడించింది. బెయిల్‌పై విచారణసమయంలో ఈడీకి తగిన అవకాశం ఇవ్వాల్సి ఉందని చెప్పింది. హైకోర్టు నిర్ణయంతో కేజ్రీవాల్ ఇంకా తీహార్‌జైలుకే పరిమితం అవుతున్నారు.


తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము :: ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఆర్.ఓ.సి.నెం.ఎ1/తైబజార్/2024-25, పత్రిక ప్రకటన తైబజార్ టెండరు తేది: 25.06.2024
ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! పురపాలక సంఘ కార్యాలయము, ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు తైబజార్ యొక్క కాంట్రాక్టు 2024-2025 సంవత్సరము నందు అనగా! జూలై, 2024 నుండి మార్చి, 2025 వరకు కాంట్రాక్టు ఇచ్చుటకు నిర్ణయించనైనది. టెండర్ షెడ్యూల్ దాఖలు చేయు తేది: 27.06.2024 ఉదయం 11 గంటల నుండి తేది: 01.07.2024 సమయం సా.5.00 గంటల వరకు (కార్యాలయ పని దినాలలో సంప్రదించగలరు) ఓపెన్ ఆక్షన్ తేది: 02.07.2024 సాయంత్రం 4.00 గం.లకు. క్ర.సం.1. కాంట్రాక్టు వివరములు: తైబజారు. డిపాజిట్ : 3,50,000. రిజిస్ట్రేషన్ ఫీజు : 10,000. టెండర్ నియమ నిబంధనలు కార్యాలయ నోటీసు బోర్డుపై ఉంచబడినది. సంప్రదించవలసిన అధికారి రెవిన్యూ అధికారి సెల్ నెం: 9666333359, (డిపాజిట్ డి.డి.& రిజిస్ట్రేషన్ డి.డి.టెండర్ సమయంలో సమర్పించవలయును.)
సం/-. మున్సిపల్ కమిషనర్, పురపాలక సంఘం, ఇల్లందు.
DIPR.No. 1121-PP/CL/Advt/1/2024-25 తేది: 25.06.2024



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక కొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీచేయబడిన నోటీసు
(తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)
తేది: 25.06.2024
రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధనలకు లోబడి 'తెలంగాణ రిపబ్లికన్ పార్టీ' అధ్యక్షులు శ్రీ యాదీశ్వర్ నక్క గారు తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా' తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో (1) శ్రీ యాదీశ్వర్ నక్క గారు, పార్టీ అధ్యక్షులు 2) శ్రీమతి కిన్నెర యాదమ్మ గారు, పార్టీ ఉపాధ్యక్షులు, 3) శ్రీ గాదెపాక రాజేష్ గారు, పార్టీ కోశాధికారి, ప్రధాన కార్యవర్గ సభ్యులు; మరియు పార్టీ యొక్క ప్రధాన కార్యాలయం ఇం.నం: 2-134, తానేదార్‌పల్లి గ్రామం, మర్రిగూడ మండలం, జిల్లా నల్గొండ-508245, తెలంగాణ రాష్ట్రం. సదరు పార్టీ రిజిస్ట్రేషన్‌పై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, DTCP భవనము, AC గార్డ్స్, హైదరాబాద్-500004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల వరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు 'తెలంగాణ రిపబ్లికన్ పార్టీ' ను ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.
సం/-. అధ్యక్షులు,
తెలంగాణ రిపబ్లికన్ పార్టీ.


# మారుమూల ప్రాంత రహదారుల నిర్మాణం కోసం నిధులివ్వండి

### కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు మంత్రి సీతక్క వినతి



**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** తెలంగాణలో రోడ్డు మార్గానికి నోచుకోని మారుమూల ప్రాంతాలకు, ఏజెన్సీ గ్రామాలకు రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌ను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కోరారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్రమంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సీతక్క బేటి అయ్యారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి సడక్ యోజన కింద రోడ్డు సౌకర్యం లేని 1270 ఆవాసాలకు, పిఎం జన్ మన్ స్కీం కింద 164 ఏజెన్సీ గ్రామాలకు రహదారుల నిర్మాణం చేపట్టాలని వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సీతక్క కేంద్ర మంత్రికి వివరించారు. తెలంగాణలో రోడ్డు మార్గానికి నోచుకోని వందకుపైగా జనాభా ఉన్న మారుమూల ప్రాంతాలు, ఏజెన్సీ గ్రామాల జాబితాను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖకు గతంలోనే సమర్పించినట్లు సీతక్క గుర్తుచేశారు. తెలంగాణలోని ఉమ్మడి తొమ్మిది జిల్లాలను వెనుబడిన జిల్లాలుగా కేంద్ర ప్రభుత్వం గుర్తించినందున, వాటి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలన్నారు. అన్ని మారుమూల గ్రామాలకు ప్రయోజనం చేకూరే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం కోసం అటవీశాఖ అనుమతులు ఇచ్చేలా చొరవ చూపించాలన్నారు. మారుమూల ప్రాంతాల రహదారుల నిర్మాణం కోసం తక్షణ నిధులు మంజూరు చేయాలన్నారు. మంత్రి సీతక్క చేసిన విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి శిరాజ్‌సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. మారుమూల ప్రాంతాలు, ఏజెన్సీ గ్రామాలకు రహదారుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తిచేస్తామని కేంద్ర మంత్రి హామి ఇచ్చారని మంత్రి సీతక్క తెలిపారు. తమ విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రికి సీతక్క దన్యవాదాలు తెలిపారు.

వార్త

జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివితేటలు ఉండీ అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యసిద్ధి అవసరం.

-సి.డబ్ల్యు వెండైట్

# స్పీకర్‌కు 'నిర్ణీత వ్యవధి' అవసరం!

**దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా జరుగుతున్న పార్టీఫిరాయింపుల నిరోధానికి స్పీకర్‌కు ఉన్న విచక్షణాధికారాలే అడ్డంకిగా మారుతున్నాయి అనేది నిర్వివాదాంశం. ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే సంపూర్ణ అధికారం పార్లమెంటు, శాసనసభలలో స్పీకర్‌కు, రాజ్యసభలో సభ ఛైర్మన్‌కు ఇవ్వబడ్డాయి. ఈనిర్ణయాన్ని ఆక్షేపించాల్సిన అవసరంలేదు. స్పీకర్ అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడం విచారణకు నిర్ణీతవ్యవధి చట్టంలో కల్పించకపోవడమే. ఇది పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం సక్రమంగా అమలుకాకపోవడానికి ప్రధాన సమస్యగా మారింది.కనుక పార్టీఫిరాయించిన ప్రజా ప్రతినిధులపై వచ్చిన ఫిర్యాదులను విచారించి ఆ ఫిర్యాదుల పై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకునే విధంగా నిర్ణీత వ్యవధిని కల్పించాలి.**

**కైలసాని శివప్రసాద్**

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అనేది ప్రస్తుతం భారతదేశంలో ఒక మిథ్యగా మారింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించిన ప్రజాప్రతినిధులే ఈ చట్టాన్ని విస్మరించడం, ఉల్లంఘించడం దురదృష్టకరం. ఈ పరిణామం కచ్చితంగా ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే. భారతదేశంలో 1967 సంవత్సరం నుంచి పార్టీ ఫిరాయింపులు మొదలయ్యాయి. అప్పటినుంచి పార్టీ ఫిరాయింపులకు అడ్డుకట్ట వేయాలని ఉభయ పార్లమెంటు సభలలో అనేక పర్యాయాలు అనేక చర్చలు జరిగాయి. ఫలితంగా 1985 సంవత్సరంలో అప్పటి దేశ ప్రధాని రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం 52వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా ఉభయ పార్లమెంటు సభల్లో ప్రవేశపెట్టబడింది. ఉభయ సభల్లో ఈ బిల్లు సులభంగా నెగ్గడం, రాష్ట్రపతి ఆమోదం పొందడం, అమల్లోకి రావడం చకచకా జరిగిపోయాయి. 1985వ సంవత్సరం మార్చి నెల 18వ తేదీ నుంచి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. అయినా 1991 సంవత్సరంలో భారతదేశ ప్రధాని కుర్చీలో కూర్చొన్న పి.వి.నరసింహారావు తన మైనారిటీప్రభుత్వాన్ని బలనిరూపణ సమయంలో గట్టెక్కించుకునేందుకు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకుని వక్రమార్గాన్ని అనుసరించినట్లు అనేక వార్తలు వచ్చాయి. ఆ సమయంలో పార్లమెంటులో తెలుగుదేశంపార్టీకి 13మంది పార్లమెంటు సభ్యుల బలం ఉండేది. వారిలో ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు బలనిరూపణ సమయంలో సభకు గైర్హాజరయ్యారు. ప్రధాని పివి నరసింహారావు స్వయంగా చొరవ తీసుకోవడం వలనే టిడిపికి చెందిన పార్లమెంటు సభ్యులు ఓటింగ్ సమయంలో సభకు గైర్హాజరైనట్లు అప్పట్లో బలంగా వినిపించింది. తరువాత జరిగిన రాజకీయ పరిణామాలు ఈ వార్తలకు ఊతమిచ్చేటట్లు కనిపించాయి. టిడిపికి చెందిన పార్లమెంటు సభ్యులు గైర్హాజరు వలన పివి.నరసింహారావు ప్రభుత్వం బలనిరూపణ పరీక్షలో సులభంగా గట్టెక్కింది. తరువాత భూపతిరాజు, విజయకుమార్ రాజు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన తెలుగుదేశం పార్టీకి చెందిన 8 మంది పార్లమెంటు సభ్యులకు అప్పటి లోక్‌సభ స్పీకర్ శివరాజ్ పాటిల్ తెలుగుదేశం (వి)కి చెందిన ప్రత్యేక వర్గంగా ఆ పార్లమెంటులో గుర్తింపునిచ్చారు. కొద్ది రోజుల తరువాత తెలుగుదేశంపార్టీ (వి)అనే ప్రత్యేక వర్గానికి చెందిన 8 మంది పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో విలీనం అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి అదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరక అంటించడం శోచనీయం. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా ఫిరాయింపులు ఆగకపోవడంతో చట్టాన్నిపటిష్టంగా తయారు చేయవలసిన అవశ్యకత మళ్లీ ఏర్పడింది. పర్యవసానంగా 2003వ సంవత్సరంలో 97వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో అదనంగా కొన్ని నియమాలు పొందుపరచబడ్డాయి. అయినా ప్రజాస్వామ్యవాదుల ఆశలు ఏమాత్రం నెరవేరే దాఖలాలు కనిపించలేదు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు, గోవా,మణిపూర్, మధ్యప్రదేశ్, లాంటి అనేక రాష్ట్రాలలో దేశవ్యాప్తంగా పార్టీ ఫిరాయింపులు ఉధృతరూపం దాల్చాయి.ప్రజాప్రతినిధులు తాము గెలిచిన పార్టీ అధికారంలోకి రాకపోవడంతో అధికారం దక్కిన పార్టీలలోకి సులభంగా మారిపోతున్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధులు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని నామమాత్రంగానైనా పరిగణనలోకి తీసుకున్న దాఖలాలు దేశంలో ఎక్కడా కనిపించడంలేదు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఒకటి ఉందనే విషయం పార్టీ ఫిరాయి



స్తున్న ప్రజాప్రతినిధులకు తెలుసా? లేదా? అనేది అంతు చిక్కడం లేదు. లక్షలాది ప్రజలకు ప్రతినిధులుగా ఉండి నైతిక విలువలు పాటించడం, ప్రజాస్వామ్య విలువలు కాపాడడం,రాజకీయ జవాబుదారీతనం, చట్టాలను గౌరవించడం వంటి సహజ సూత్రాలను విస్మరించి జంపింగ్ జలానీలు పార్టీలు మారుతూ ఉండడం అమానుషం.అధికార పార్టీలోకి వెళితే తమ పదవికి పూర్తికాలం ఢోకా ఉండదనే భరోసాతో నిర్భయంగా ప్రజాప్రతినిధులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. అందుకు తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు జరుగుతుండడం గమనార్హం. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, రెండు తెలుగు రాష్ట్రాలలోని అనేక మంది శాసనసభ్యులు గత రెండు దశాబ్దాలుగా యధేచ్ఛగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. ఒక విధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో జరిగిన పార్టీ ఫిరాయింపులు వికృతరూపం దాల్చయని చెప్పవచ్చు. అలా పార్టీ ఫిరాయించినవారంతా ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడం చర్చనీయాంశం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004, 2009లలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చొన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన వై.యస్. రాజశేఖర్ రెడ్డి టిఆర్‌యస్,తెలుగుదేశం పార్టీలకు చెందిన కొద్దిమంది శాసనసభ్యులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని స్వయంగా పార్టీ ఫిరాయింపులకు బీజం వేశారు.2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయింది.2014 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలలో పార్టీ ఫిరాయింపులు జుగుప్సాకరంగాజరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో అప్పట్లో అధికారంలోకి వచ్చినవెంటనే టిఆర్‌యస్ పార్టీలోకి తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు శాసనసభ్యులు ఫిరాయించారు. ఆ ఇద్దరిలో ఒకరు కెసిఆర్ ప్రభుత్వంలో అసహజ పద్ధతులలో మంత్రిపదవి చేపట్టడం పలు విమర్శలకు తావిచ్చింది. 2016లో తెలుగుదేశంపార్టీకి చెందిన మొత్తం పదిహేనుమంది శాసనసభ్యులు టిఆర్‌యస్ పార్టీలో చేరిపోయారు.దాంతో టిఆర్‌యస్ పార్టీ లో టిడిపి విలీనం అయినట్లయింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పన్నెండుమంది శాసనసభ్యులు టిఆర్‌యస్ పార్టీలోకి జంప్‌చేశారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీలోకి వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకిచెందిన 23 మంది శాసనసభ్యులు ఫిరాయించారు. వారిలో ఇద్దరు చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో స్థానం సంపాదించి ఫిరాయింపులను మరోస్థాయికి చేర్చారు.2018లో రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చిన టిఆర్‌యస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీకి చెందిన పదహారు మంది శాసన సభ్యులు ఫిరాయించారు. అప్పట్లో కాంగ్రెస్‌పార్టీకి శాసన సభలో 19 మంది సభ్యులు మాత్రమే ఉండేవారు. దాంతో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో అధికార టిఆర్‌యస్ పార్టీలో కాంగ్రెస్‌పార్టీ విలీనం అయినట్లయింది. 2019లో రాజ్యసభలో తెలుగుదేశం పార్టీకి ఆరుమంది సభ్యుల బలం ఉండేది. వారిలో నలుగురు సభ్యులు బిజెపి తీర్థంపుచ్చుకున్నారు. దాంతో రాజ్యసభలో బిజెపిలో టిడిపి విలీనమైంది. 2019లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీలోకి తెలుగుదేశం పార్టీకిచెందిన నలుగురు శాసనసభ్యులు అధికారికంగా చేర కుండానే అధికార పార్టీ మీటింగులకు హాజరవుతూ, పార్టీకార్యక్రమాలలో పాల్గొనేవారు. 2023లో తెలంగాణ రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలోకి కొద్దిరోజుల వ్యవధిలోనే టిఆర్‌యస్ పార్టీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులు వలస వెళ్లారు. వీరిలో ఒక శాసనసభ్యుడు తన శాసనసభా స్థానానికి రాజీనామా చేయకుండానే ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో వలస వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేశారు. ఈ పరిణామం ఫిరాయింపులలో వింత పోకడలకు దారితీసింది. ఈవిధంగా అప్రజాస్వామిక పద్ధతులలో పార్టీలు మారుతున్న ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకుని అనర్హత వేటువేయమని సంబంధిత శాసనసభా స్పీకర్‌కు ఫిరాయింపుదారుల మాతృపార్టీలు ఫిర్యాదుచేస్తున్నాయి.తనకున్న విచక్షణాధికారాలతో ఆ ఫిర్యాదులను స్పీకర్ బుట్టదాఖలు చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో మాత్రమే పార్టీలు మారిన ప్రజాప్రతినిధుల సమయం ముగుస్తున్న చివరిరోజులలో తూతూమంత్రంగా కొందరిపై అనర్హతవేటు వేసిస్పీకర్ మమా అనిపిస్తున్నారు. దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా జరుగుతున్న పార్టీఫిరాయింపుల నిరోధానికి స్పీకర్‌కు ఉన్న విచక్షణాధికారాలే అడ్డంకిగా మారుతున్నాయి అనేది నిర్వివాదాంశం. ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే సంపూర్ణ అధికారం పార్లమెంటు, శాసనసభలలో స్పీకర్‌కు, రాజ్యసభలో సభ ఛైర్మన్‌కు ఇవ్వబడ్డాయి. ఈ నిర్ణయాన్ని ఆక్షేపించాల్సిన అవసరంలేదు. స్పీకర్ అధికార పార్టీకి చెందిన వ్యక్తికావడం విచారణకు నిర్ణీతవ్యవధి చట్టంలో కల్పించకపోవడమే. ఇది పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం సక్రమంగా అమలుకాకపోవడానికి ప్రధాన సమస్యగా మారింది.కనుక పార్టీఫిరాయించిన ప్రజాప్రతినిధులపై వచ్చిన ఫిర్యాదులను విచారించి ఆ ఫిర్యాదులపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకునేవిధంగా నిర్ణీతవ్యవధిని కల్పించాలి. ●

# లోక్‌సభలో తెలుగు 'వెలుగు'

సుదీర్ఘచరిత్ర, మరెంతో ప్రాముఖ్యత కలిగిన తెలుగుభాష స్వజనుల నుండే నిరాదరణకు గురవుతుందనే ఆవేదన చెందుతున్న ఈ తరుణంలో సోమవారం పార్లమెంటులో తెలుగు ప్రతిధ్వనించడం భాషాభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగులో మాట్లాడడం నామోషిగా భావించే ఈ దురదృష్టపు రోజుల్లో కొత్తలోక్‌సభలో తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్రమంత్రులు, సభ్యులు తెలుగులో ప్రమాణస్వీకారాలు చేయడం సర్వత్రా ఆనందం వ్యక్తమవుతున్నది. కొత్త లోక్‌సభలో కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న మంత్రులు తమ మాతృభాషలోనే ప్రమాణం చేశారు. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న గంగాపురం కిషన్‌రెడ్డి,బండిసంజయ్, ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కింజారపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలుగులోనే ప్రమాణస్వీకారం చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్‌నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు పన్నెండు మంది తెలుగులో ప్రమాణస్వీకారం చేయగా, ఒకరు సంస్కృతంలో చేశారు.మంగళవారం ప్రమాణం చేసినవారిలో తమిళనాడుకు చెందిన కృష్ణగిరి ఎంపి గోపీనాథ్ తెలుగులో ప్రమాణం చేశారు. మొత్తం మీద ఈ పరిణామం తెలుగు ప్రజల్లో నూతనోత్సాహాన్ని రేకెత్తిస్తుందని చెప్పొచ్చు. తెలుగుభాష విషయంలో తెలుగు రాష్ట్రాల్లోనే పాలకులు వ్యవహరిస్తు న్న తీరు పలువిమర్శలకు గురవుతున్నది. తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటూనే మరొకపక్క తెలుగుభాష నిరాదరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇప్పుడేకాదు ఎక్కడో ఉన్న పశ్చిమబెంగాల్ ప్రభు త్వం తెలుగుభాషను గుర్తించి ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ఏనాడో ప్రకటించి ప్రోత్సహిస్తున్నది. ఇలా చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శలు వెలుగుచూస్తు న్నా తెలుగుభాషను అలా ఆ రాష్ట్రం గుర్తించడం ప్రతి తెలుగువారు సంతోషించదగ్గ పరిణామం. దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఎంతో మంది తెలుగువారు ఉన్నారు. కానీ తెలుగుభాష ప్రాముఖ్యత మాట్లాడేవారి సంఖ్య రాను రాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండో స్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1 శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011 నాటికి 8.3 శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19 శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగుభాష మూడో స్థానంలో ఉండేది. కానీ 2011 నాటికి తెలుగు మాట్లాడే వారి సంఖ్య 6.93 శాతానికి పడిపోవడంతో మూడోస్థా నాన్ని మరాఠీ భాష దక్కించుకున్నది. 2001లో 6.99 శాతం ఉన్న మరాఠీభాష 2011 నాటికి 7.09 శాతానికి పెరిగింది. తెలుగు నాలుగో స్థానానికి చేరుకున్నది. ఇలా ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతున్నదేమోననిపిస్తున్నది. తెలుగుభాషకు పుట్టినిల్లయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవచ్చు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం మంచిదికాదు. మాతృభాషగావిశేష స్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్రతాంబూలాలు ఇవ్వడం క్షమించరాని నేరం.తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరుగుతున్నది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారనే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామోషిగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధికార సంఘాన్ని ఏర్పాటు చేశారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో రెండు అధికారభాషా సంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారం కట్టబెట్టలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెలుగు భాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. అలాని ఏమీచేయడం లేదని కాదు. తెలుగుభాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని పాలకులు పదేపదే చెప్పుకుంటూనే ఉన్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలు జరుగుతున్న తీరును పరిశీలిస్తే సామాన్యులు సైతం ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు.అటు అభివృద్ధిపైన, ఇటు శాంతిభద్రతలపైన ఈ ప్రభావం పడుతుందంటే ఆశ్చర్యం కలగకతప్పదు. పోలీసు స్టేషన్‌లో నమోదు అవుతున్న కేసులు న్యాయస్థానంలో వాదనలు, ప్రతివాదనలు, చివరకు తీర్పులు ఆంగ్లంలోనే ఉండడంతో బాధితులకు అర్థంకాక అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో ఇంగ్లీషు వాడడం వల్లఎన్నో వైఫల్యాలు జరుగుతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనైనా తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారవుతారు. ప్రపంచ మహాసభలంటూ పెద్దఎత్తున కార్యక్రమాలు చేయడమేకాదు త్రికరణశుద్ధిగా అమలుకు పాలకులు కృషి చేయాలి.

కలకాలం నిలిచిపోయే పనులు చేయడంలో ఖర్చు అయిన జీవితమే చాలా ఉపయోగకరమైన జీవితం.



విలియం జేమ్స్

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దానిమీద మరకపడితే,మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# మాదకద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్టేది?

**రామకిష్టయ్య సంగన భట్ల**

ప్రపంచాన్ని మాదకద్రవ్యాల ముక్తం చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు సహకారాన్ని, చర్యలను బలోపేతం చేసేందుకు ప్రతి యేడాది జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 7,1987న చేసిన తీర్మానం 42బై 112 ద్వారా ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేకదినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. ఈ తీర్మానం 1987 ఇంటర్నేషనల్ కాన్ఫెరెన్స్ ఆన్ డ్రగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ నివేదిక ఇతర అంశాలపై మరికొన్ని చర్యల కోసం సిఫార్సుచేసింది. ప్రపంచవ్యాప్తంగా ది యునైటెడ్ నేషన్స్ ఆఫీస్‌ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ ఈ రోజున మత్తు పదార్థాల వల్ల ఏర్పడే సమస్యల పట్ల చైతన్యం కోసం అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ప్రతి యేటా జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాలను స్వాధీనపర్చుకుని దేశదేశాల్లో బహిరంగంగా వాటిని తగులబెట్టడం,బహిరంగ సభలు, ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపర్చడం మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం వంటిచర్యలను పెద్దఎత్తున ఐరాస ప్రోత్సహిస్తోంది.మాదకద్రవ్యాలు మానసిక స్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలను అస్తవ్యస్తం చేస్తాయి. వాటికి బానిసలై ఒక్కసారిగా దూరమైన వారి ప్రవర్తన చాలా భిన్నంగా ఉంటుంది. వీటికి అలవాటు పడి ప్రాణాలు కోల్పోతున్న వారెందరో, ఇంతకుముందు ఇరవై అయిదేళ్ల వయస్సులో వ్యసనాలకులోనైనవారు ఇప్పుడు పదహారేళ్లకే ఈ పదార్థాలను వాడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. మత్తుపదార్థాల వాడకం వల్ల మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. వాటిని ఎండార్ఫిన్స్ అంటారు. మత్తు ఉంటేనే ఎండార్ఫిన్స్ విడుదలవుతాయి. అవి దొరకని సమయంలో వారు నీరసంగా కనిపిస్తారు. కుటుంబ విలువలు విచ్ఛిన్నం కావడం, కుతుహలం, పిచ్చెక్కిస్తున్న పోటీ, భావోద్వేగ సమస్యలు,నిత్యజీవిత సమస్యల ఒత్తిడులు, చేతిలో డబ్బు బాగా ఆడడం, యువకులలో, పెద్దలలో వృత్తినిపుణులలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుండడానికి మరికొన్ని కారణాలు. మాదకద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్స్టెన్సస్ చట్టాన్నిచేసింది. ఈమత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు,చట్టపరంగా కఠినంగా శిక్షార్హులు.మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేస్తూ వీటిని తీసుకునే వారిని డీఅడిక్ట్ చేసేందుకు సహకారం అందించాలి. ●

# ప్రజావాక్కు



## పరీక్షకుడు పరీక్ష తప్పాడు

**దేశంలో** ఉన్నతవిద్యలోప్రవేశానికి ఏర్పరుచుకున్న పరీక్షా వ్యవస్థ లోపభూయిష్టంగామారి విద్యార్థి లోకానికి శాపంగా మారింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వైఫల్యం వల్ల పలుపరీక్షల వాయిదాలు, రద్దులతో విద్యాసంవత్సరానికి, విద్యార్థులకష్టానికి, తల్లిదండ్రుల ఆర్థిక స్థితికి తగులుతున్న దెబ్బల తీవ్రత గణింపలేనిది. లక్షలాది విద్యార్థులు రాసిన యూజిసి నెట్‌పరీక్ష ఒకటిరద్దు కాగా, రాయబోయేది మరొకటి వాయిదా పడింది. ఇప్పుడు నీట్ పీజీ ప్రవేశపరీక్ష ఆఖరు నిమిషంలో వాయిదాపడింది. మొదట నీట్ పరీక్షలో బయటపడ్డ తీవ్ర లోపాలు సుప్రీంకోర్టులో బాధితులు కేసు వేసేవరకూ ప్రభుత్వాన్ని కదిలించలేదు. తప్పులేమీ జరగలేదంటూ వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు కొన్నిచోట్ల మాత్రమే అలాజరిగాయని అంటుంది. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా జరపడానికి సూచనలు కోరుతూ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయడం ముదావహం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలి

**ఉభయ రాష్ట్రాల్లో** అనేక మార్లు వివాహ వేడుకకు ట్రావెల్ బస్‌లలో ప్రయాణించిన వారు బస్‌అతివేగం, డ్రైవర్ విశ్రాంతి కొరతవల్ల విగత జీవులుగా మారిన దుర్ఘటనలు అనేకం. వేగపరిమితి లేకుండా గమ్యం చేరడమే ముఖ్యం కాదని తెలిసినా, డ్రైవర్ల పోటీ, ఇతర కారణాల వల్ల కొన్ని చోట్ల రహదారుల దుస్థితివల్ల ప్రమాదాలు కోరి తెచ్చుకునే రీతిలో ఉంటున్నాయి.రవాణా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి, పాటించని వారిపై చర్య తీసుకోవచ్చు. బస్ ఓనర్లు కూడా సిబ్బందిని ఆ విధంగా సూచనలు ఇవ్వాలి.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

## విద్యార్థులు తక్కువ.. కాలేజీలు ఎక్కువ

హైస్కూళ్లలో కూడా అప్‌గ్రేడ్ చేసి ఇంటర్ కాలేజీలుగా మార్చారు.మరొకపక్క ప్రైవేట్ కళాశాలల ప్రాబల్యం కొనసాగుతూనేఉంది. ఎక్కువ మంది హాస్టల్ సదుపాయమున్నకళాశాలల్లో జాయినవ్వడానికే ప్రాధాన్యతనిస్తారు. అధికారులేమో అనాలోచితంగా విద్యార్థులను జాయిన్ చేయమనిఒత్తిడులు తెస్తుంటారు.చివరికి ప్రభుత్వ కళాశాలలు బోసిపోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకుంటే మంచిది.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## కోర్టు తీర్పును గౌరవించరా?

**పులివెందుల** గుత్తేదార్ల బిల్లుల చెల్లింపులకు కోర్టుకు వెళదాం అని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉంది. ఒక్క పులివెందుల గుత్తేదారులే కాదు, రాష్ట్రవ్యాప్తంగా వేలకోట్లు బకాయిలు పెట్టింది వైకాపా ప్రభుత్వమే. అప్పులు తీసుకొచ్చి అయినవాళ్లకు, కమిషన్ ముట్టచెప్పిన వారికి చెల్లింపులు చేశారు. అలాగే తన హయాంలో 14వేల పైచిలుకుకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనలు జరిగాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసి ఆటవిక పాలన సాగించారు. ఇంకా ఏ మొహం పెట్టుకొని కోర్టుకి వెళతారు?ప్రజలు నవ్వుకోవడం కాదు, అసహ్యించుకుంటున్నారు. ఒకసారి అవకాశం ఇచ్చినందుకు సిగ్గుపడుతున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నిరాశలో వైద్య విద్యార్థులు

**దేశవ్యాప్తంగా** ఉన్న వైద్యకళాశాలల్లో ఎండి, ఎంఎస్, మెడికల్ పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు జూన్ 23న జరగాల్సిన నీట్ ప్రవేశ పరీక్ష కొన్ని గంటల ముందు వాయిదా పడింది. ఈ చర్యతో గత యేడాదిగా ఈ పరీక్ష కొరకు సిద్ధమైన వైద్య విద్యార్థులు నిరుత్సాహపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని కేంద్రం వెల్లడించింది. నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ తీసుకున్న నిర్ణయం ముందు జాగ్రత్త చర్యగా భావిస్తున్నప్పటికీ గతకొద్ది రోజులుగా నీట్ యుజి ప్రశ్న పత్రం లీకేజీ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో కనీసం రెండు మూడు రోజుల ముందు నీట్ పీజీ పరీక్ష వాయిదా నిర్ణయాన్ని ప్రకటించి ఉంటే బాగుండేది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## వాటర్ షెడ్‌తో కూరగాయల సాగు

టమాటా ఉల్లితోపాటు మిగిలిన కూరగాయల సాగు విస్తృతంగా చేపట్టడంతోపాటుఎగుమతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. దానికి ఉపాధి హామీల ద్వారా మరింత ప్రోత్సహకాలు అందించడం అవసరం.ప్రధానమంత్రి కృషి సించాయి యోజన ద్వారా దాదాపు 20కుంటల స్థలంలో కూరగాయల సాగు చేసే అవకాశం ఉంది. ఉల్లి లాంటి పంటల కొరకు ఒక్క మహారాష్ట్ర మీదనే ఆధారపడటం మంచిది కాదు. పంటల విస్తృతి వేరే రాష్ట్రాలకు కూడా విస్తరించాలి. వాటర్ షెడ్ ద్వారా కూరగాయల సాగు చేసి ఉత్పత్తిని పెంచుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

# 'విద్యుత్' చుట్టూ ముసురుతున్న చీకట్లు!



మహేష్‌కుమార్ గౌడ్

గత బిఆర్‌ఎస్ సర్కార్ హయాంలో చత్తీస్‌గఢ్‌తో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్‌ప్లాంట్ల నిర్మాణపనుల్లో జరిగిన అక్రమాలు నిగ్గు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జ్యుడీషియల్ కమిషన్ వేసింది. ఈ విచారణలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కమిషన్‌నోటీసులు జారీచేసింది.యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం టెండర్ పద్ధతిలో కాకుండా నామినేషన్ విధానంలో చేపట్టడం సహా విద్యుత్‌కొనుగోలు ఒప్పందాల వల్ల రాష్ట్రప్రభుత్వంపై అదనపు భారం పడినట్లుగా ప్రాథమికంగా గుర్తించామని, ఆయా అంశాల్లో సమగ్ర సమాచారం కోసం కెసిఆర్‌తోపాటు 25 మంది అధికారులు, ప్రజాప్రతినిధులకు లేఖలు రాసినట్లు జస్టిస్ నర్సింహారెడ్డి తెలిపారు. ఈ నోటీసులపై కెసిఆర్ కమిషన్ ఛైర్మన్‌పై ఎదురుదాడికి దిగారు. వచ్చి వివరణఇవ్వాలని కమిషన్ ఛైర్మన్ ఆదేశిస్తే విచారణకు తాను రాలేనని,మీరే విచారణ కమిషన్ ఛైర్మన్ పదవినుంచి దిగిపోవాలంటూ 12 పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. తమ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకలేవీ జరగలేదని, ఈ అంశంపై ఎంక్వైరీ చేయించడం చట్ట విరుద్ధమని కెసిఆర్ పేర్కొన్నారు.రాజకీయ కక్షలతోనున్న, అప్పటి నా ప్రభుత్వాన్ని, అప్రతిష్టపాలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు.మీ తీరు న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉన్నదని, విచారణ పూర్తికాకముందే తీర్పును ప్రకటించినట్లున్నదని, అందువల్ల మీముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనముండదని, కనుక ఈ ఎంక్వైరీ కమిషన్ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు కెసిఆర్ ఈ లేఖలో పేర్కొన్నారు. ఎలాగూ తాను చేసిన అవినీతిని కమిషన్ బయటపెడుతుందని కెసిఆర్‌కు తెలుసు.కెసిఆర్ విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడం ద్వారా తెలంగాణ డిస్కమ్‌లు అప్పుల భారంలో కూరుకుపోయాయి. రాష్ట్రం ఏర్పడే నాటికి రూ.12,186 కోట్లు అప్పులుండగా, పదేళ్ల కాలంలో డిస్కంలపై రుణభారం రూ. 81,516కోట్లకు చేరుకున్నాయి. దీనిలో డిస్కమ్‌లకు ప్రభుత్వం చెల్లించాల్సిన అన్నిరకాల బకాయిలు మొత్తం రూ.43,770 కోట్లుగా ఉన్నది. దీనిలో ఎత్తిపోతల పథకాలతోపాటు వివిధ ప్రభుత్వశాఖలు కలిపి గత యేడాది అక్టోబర్‌నాటికి చెల్లించాల్సిన బకాయిలు రూ.28,842.72 కోట్లు. రాష్ట్రంలో నాలుగువేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్రాజెక్టును 2015లో ప్రతిపాదించిన సమయంలో నిర్మాణ వ్యయం రూ.25,009 కోట్లు కాగా ఒక మెగావాట్‌కు రూ.6.27 కోట్ల చొప్పున ప్రతిపాదించగా, ప్రస్తుతం నిర్మాణ అంచనా వ్యయం రూ. 34,543 కోట్లకు చేరిన ఒక మెగావాట్‌కు వ్యయం రూ.8.64 కోట్లకుచేరింది. రామగుండంలోని ఎన్‌టిపిసి తొలిదశలో ఒక మెగావాట్ కు రూ. 7.63 కోట్లు మాత్రమే అయింది. కాలం చెల్లిన సబ్



క్రిటికల్ టెక్నాలజీతో కట్టిన భద్రాద్రిలోని 1080 మెగావాట్ల పవర్ ప్రాజెక్టును మెగావాట్‌కు రూ.6.75 కోట్లతో ప్రతిపాదించి ఏడేళ్ల కాలంలో పూర్తిచేయడంతో ఒక మెగావాట్ రూ.9.74కోట్లకు చేరింది. ఇదేగాక యాదాద్రి పవర్ ప్రాజెక్టును బొగ్గుదొరికే స్థలానికి 360కి.మీ.ల దూరాన ఏర్పాటు చేశారు. బొగ్గును రైలు మార్గంలో తరలించి కరెంట్ ఉత్పత్తి చేయడంవల్ల యేటా రూ.803 కోట్లు అదనంగా ఖర్చవుతుంది. రామగుండంలో తెలంగాణకోసం ప్రత్యేకంగా 2400 మెగావాట్ల ప్లాంట్ నిర్మిస్తామని గత బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అడిగితే, భూమి, నీరు ఇవ్వకుండా సతాయించిందని ఎన్‌టిపిసి ఛైర్మన్ గురుదీప్ స్వయంగా పార్లమెంట్ కమిటీకి చెప్పారు. కెసిఆర్ సహకరించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి పెట్టుబడి పెట్టాల్సినఅవసరం లేకుండా ఎన్‌టిపిసి 2400 మెగావాట్ల ప్లాంట్ నిర్మించి రాష్ట్రానికి కరెంట్ ఇచ్చేది. పునర్విభజన చట్టంప్రకారం తెలంగాణకు రావాల్సిన 4వేల మెగావాట్ల ఎన్‌టిపిసి విద్యుత్ పదేళ్లయినా పూర్తిగా అందుబాటులోకిరాలేదు.ఇప్పటిదాకా 1600మెగావాట్ల ప్లాంట్ మాత్రమే అందుబాటులోకి వచ్చింది. ఇటీవల మొదలుపెట్టిన రెండోదశ 2400మెగావాట్ల ప్లాంట్ పూర్తికావాలంటే మరో ఐదేళ్ల పడుతుంది.ప్రస్తుతం ఎన్‌టిపిసిలో ఒక యూనిట్‌ధర రూ.5.90ఉంది. రెండోదశ పూర్తయేసరికి యూనిట్ కాస్ట్‌రూ.8 నుంచి రూ.9 దాకా పెరుగుతుందని ఇప్పటి ప్రభుత్వానికి రిపోర్టులు అందాయి. ఇదే సమయంలో సోలార్‌ఎనర్జీ కార్పొరేషన్ సోలార్ విద్యుత్‌ను రాబోయే 25యేళ్ల కాలానికి యూనిట్‌కు రూ.5.59కే ఇవ్వడానికి ముందుకు వచ్చింది. చౌకగా దొరికే ఈవిద్యుత్‌ను ప్రజలకుఇస్తే మంచిదని కొత్తగా ప్రభుత్వం ఎన్‌టిపిసితో పిపిఎలు చేసుకోలేదు. చత్తీస్‌గఢ్ కరెంట్ ఒక్కోయూనిట్ కొనుగోలు ధర రూ.3.90 అని కెసిఆర్ తెలిపారు.కానీ 2017నుంచి2022 వరకుకొన్న17,996 మిలియన్ యూనిట్లకు చత్తీస్‌గఢ్‌కు తెలంగాణ డిస్కంలు రూ.7,719కోట్లు చెల్లించాయి.ఇంకా రూ.1,081 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందనిడిస్కంలు చెబుతున్నాయి.కరెంట్ సరఫరా లైన్‌ఛార్జీలు రూ.1,362కోట్లు దీనికి అదనం.ఇవన్నీ లెక్కిస్తే ఒక్కోయూనిట్ ఖర్చు రూ.5.64అయిందని డిస్కంలు వెల్లడించాయి. దీనిప్రకారం దాదాపు రూ.3,110 కోట్లు అదనపు భారంపడింది. తెలంగాణ డిస్కంలు రూ. 1,081 కోట్లు బకాయిలు ఉన్నట్లు చెబుతుండగా చత్తీస్‌గఢ్ విద్యుత్ సంస్థలు మాత్రం రూ.1,715 కోట్లు ఇవ్వాలని చెబుతున్నాయి. చత్తీస్‌గఢ్ 2022, ఏప్రిల్ నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేసింది.దీనితో బహిరంగ మార్కెట్‌నుంచి రూ.2,083 కోట్లు చెల్లించి కరెంట్ కొనాల్సి వచ్చింది. చత్తీస్‌గఢ్ నుంచి కరెంట్ తెచ్చుకునేందుకు పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ లైన్ కారిడార్‌ను అద్దెకుతీసుకోవాల్సివచ్చింది. రెండువేల మెగావాట్లకు లైన్‌రిజర్వ్ చేసుకున్నారు. దీనికి రూ. 638 కోట్లు అదనపు ఛార్జీలు చెల్లించాల్సివచ్చింది.కానీ వెయ్యిమెగావాట్లుమాత్రమే కరెంట్ తీసుకున్నారు. దీనితో వెయ్యి మెగావాట్ల కరెంట్ రాకున్నా పరిహారం కింద రూ.261 కోట్లుకట్టాలని డిస్కంలకు పిజిసిఐఎల్ నోటీసులు జారీచేసింది. ఈవిధంగా కెసిఆర్ ప్రభుత్వానికి ముందుచూపులేకపోవడం,విద్యుత్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేయలేకపోవడం, విద్యుత్ ఒప్పందాల్లో అవినీతి కారణంగా విద్యుత్ సంస్థలు తీవ్ర నష్టాల్లో మునిగిపోయాయి.ప్రస్తుతం రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ డిమాండ్ గరిష్టంగా 15,622 మెగావాట్లు కాగా 2031-32 నాటికి 27,059 మెగావాట్లకు చేరుతుందని అంచనా. పెద్దఎత్తున సాంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి, సరఫరాకు ముందుకు వచ్చే ప్రైవేట్ కంపెనీలను ఆహ్వానించి ఒప్పందాలు చేసుకోవాలని ఈ ప్రభుత్వం భావిస్తోంది. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఢిల్లీ మంత్రి అతిశి నిరవధిక దీక్ష విరమణ

**న్యూఢిల్లీ,జూన్ 25:** ఢిల్లీలో ఎదురయిన నీటిసంక్షోభంపై నిరవధిక దీక్ష చేస్తున్న ఆప్ ప్రభుత్వ మంత్రి అతిశి ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం దీక్షను విరమించారు. ఆమెకు రక్తంలో చక్కెరస్థాయి పడిపోయిందని వైద్యులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించాలని లేనిపక్షంలో ఆమె ప్రాణానికి ప్రమాదమని హెచ్చరించారు. అందువల్లనే తెల్లవారుఝామున నాలుగు గంటలకు అతిశిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఐసియులో కోలుకుంటున్నారు. అతిశి రక్తంలో చెక్కరస్థాయి అర్ధరాత్రికి 43కి పడిపోతే తెల్లవారుఝామున మూడు గంటలకు 36కి చేరిందని ఆప్ నాయకులు వెల్లడించారు. గడచిన ఐదురోజులుగా ఆమె ఘనాహారం ఏదీ తీసుకోలేదని పార్టీ సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టు చేసింది. రోజురోజుకూ ఆమె ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ఆమెను లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆసుపత్రికి తరలించినట్లు ఆప్ వెల్లడించింది. ఈనెల 21వ తేదీనుంచి ఆమె నిరవధిక దీక్షను ప్రారంభించింది. ఢిల్లీలో నెలకొన్న వేసవి



వడగాడ్పుల తీవ్రత ఉన్నప్పటికీ ఆమె దీక్షను కొనసాగించారు. బిజెపి ఆధ్వర్యంలోని హర్యానా ప్రభుత్వం దేశ రాజధానికి మంచినీటిని అందించడంలేదని ఆమె ఆరోపించారు. హర్యానా ఢిల్లీలోని 28 లక్షల ప్రజలకు మంచినీటిని అడుకుంటున్నదని, రోజుకు 100 మిలియన్ గాలన్ల నీటిని విడుదలచేయాల్సి ఉండగా తక్కువ సరఫరాచేస్తోందని ఆమె విమర్శించారు. దేశరాజధానిలో 2.8 లక్షలమంది ప్రజలున్నారని, వారంతా ఇపుడు చుక్కనీటికోసం తహతహలాడుతున్నారన్నారు. తక్షణమే ఢిల్లీకి నీటి వాటాను విడుదలచేయాలని ఆమె డిమాండ్‌చేసారు. ఇదిలా ఉంటే ఆమ్ ఆద్మీపార్టీ ఒక ప్రకటన విడుదలచేస్తూ అతిశి నాలుగురోజుల్లో రెండు కిలోలు బరువు తగ్గిపోయారని ఆందోళన వ్యక్తంచేసింది. దీక్షకు ముందు ఆమె బరువు 65.8 కిలోలుగా ఉన్నారని, ఇపుడు 63.6 కిలోలకు తగ్గారని, గడచిన నాలుగురోజుల్లోనే 2.2 కిలోలు తగ్గారని ఆప్ తన ప్రకటనలో వెల్లడించింది. ఆమె రక్తంలో చక్కెరస్థాయి 28 యూనిట్లుతగ్గిపోయిందని, మొదటిరోజుకంటే నాలుగు రోజులకు మరింతగా క్షీణించారని వివరించింది. అంతకుముందు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆప్ నేతల బృంతంతో సమావేశం అయి చర్చలు జరిపారు. హర్యానా ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్‌షైనీతో మాట్లాడామని, అదనపు నీటిని విడుదలచేయగలమా లేదా అన్నది కచ్చితంగాపరిశీలించి న్యాయంచేస్తామని చెప్పారన్నారు. ఆప్ నేత ఎంపి సంజయ్‌సింగ్ మాట్లాడుతూ 43 ఏళ్ల ఢిల్లీ జలవనరుల మంత్రిని ఢిల్లీలోని లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.



# అమెరికాలో బద్దలైన డ్యామ్..

## వరదల్లో విలవిలతాడుతున్న నాలుగు రాష్ట్రాలు

**వాషింగ్టన్, జూన్ 25:** అమెరికాలో వరదలు తీవ్రమయ్యాయి. ఆ ప్రవాహ తీవ్రతకు ఓ డ్యామ్ బద్దలై జనావాసాల్లోకి నీరు చేరింది. అక్కడి ఐయోవా, సౌత్ డకోటా, మిన్నెసోటా, నెబ్రోస్కా రాష్ట్రాల్లో దాదాపు 30 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిన్నెసోటాలో బ్లూఎర్త్ కౌంటీలో ది ర్యాపిడాన్ డ్యామ్ వరద తీవ్రతకు బద్దలైంది. దీంతో అక్కడి సమీప ప్రాంతం ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఘటనలో డ్యామ్ కొంత దెబ్బతిన్నట్లు అధికారులు చెబుతున్నారు. దక్షిణ మిన్నెసోటా ప్రాంతం ఇప్పటికీ వరదలోనే ఉంది. ఈ వారాంతంలో ఐయోవాలో వచ్చిన వరదల్లో ఓ వ్యక్తి కొట్టుకుపోయినట్లు అధికారులు చెబుతున్నారు. దాదాపు 11 వేల మంది జీవించే స్పెన్సర్ నగరం, క్లే కౌంటీలకు ఇతర ప్రాంతాలతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. 383 మందిని వరద నుంచి కాపాడారు. సియోక్స్ నగరానికి చెందిన ఫైర్ మార్షల్ ఈ వరదను తాము ఊహించలేకపోయినట్లు వెల్లడించారు. ఇక్కడ ఒక రైల్‌రోడ్ వంతెన నీటి ప్రవాహం తీవ్రతకు కుప్పకూలిపోయింది. ఇది ఐయోవా నుంచి దక్షిణ డకోటాలోని ప్రాంతాలను కలుపుతుంది. 1993లో వచ్చిన భయానక వరదలను ప్రస్తుత పరిస్థితి గుర్తు చేస్తోందని ఐయోవా గవర్నర్ కిమ్ రేనోల్డ్స్ పేర్కొన్నారు. ఇక్కడ ప్రధాన వ్యాపారాలు మొత్తం మూతపడ్డాయని, ఆసుపత్రులను ఖాళీ చేయించినట్లు వెల్లడించారు. ఇక ఈ వారం మొదట్లో నీటి ప్రవాహ తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నీరు మొత్తం మిస్సోరీ, మిసిస్సిప్పి నదిలోకి చేరనుంది. సియోక్స్ ప్రాంతంలో భారీ వర్షాలు కురిశాయి. ఇక్కడి విమానాశ్రయంలో ఏడు అంగుళాల భారీ వర్షపాతం నమోదైంది. ఇక ఐయోవాలోని రాక్ ర్యాపిడ్స్ ప్రాంతంలో 11 అంగుళాల వాన పడింది. ఇటీవల కాలంలో కురిసిన విడతల వారీగా భారీ కుండపోతలతో ఈ పరిస్థితి తలెత్తినట్లు జోసఫ్ అనే వాతావరణ నిపుణుడు పేర్కొన్నాడు. ఇప్పటికే నేల పూర్తిగా తేమతో నిండిపోవడంతో భూమిలోకి నీరు ఇక ఇంకని పరిస్థితి ఏర్పడి వరదగా మారిందన్నారు.



# మోడీకి ఆ చెడు అలవాటు ఉంది..

## బిజెపి సీనియర్ నేత సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూన్ 25:** కేంద్ర మాజీ మంత్రి, బిజెపి నేత సుబ్రమణ్యస్వామి గత కొంతకాలంగా ప్రధాని నరేంద్రమోడీపై విమర్శలు గుప్పిస్తున్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అప్పట్లో విధించిన ఎమర్జెన్సీ గురించి మోడీ మాట్లాడటంపై ఆయన స్పందించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా మోడీ పోరాడలేదు. ఆ సమయంలో ఆయన గుజరాత్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్‌గా ఉన్నారు. బాబుభాయ్ నేతృత్వంలోని జనతా మోర్చా సర్కార్ గుజరాత్‌లో ఉన్న కారణంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు రాలేదు. ఇలాంటి అంశాల్లో క్రెడిట్ కొట్టేయాలనే ఓ చెడ్డ అలవాటు మోడీకి ఉంది అని సుబ్రహ్మణ్యస్వామి ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ సంచలనం సృష్టిస్తున్న వేళ సుబ్రహ్మణ్యస్వామి బిజెపిపై విమర్శలు గుప్పించారు. పార్లమెంట్‌లో మెజారిటీ లేని ప్రభుత్వం ఉంది. దేశంలో నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగిపోతోంది. ఎవరు గెలిచినా విద్యార్థుల కష్టాలో పట్టించుకోరు? పిల్లల జీవితాలతో ఆడుకోవడం, వారి కలలను నాశనం చేయడమే వారి పని అని సుబ్రహ్మణ్య స్వామి తీవ్రంగా స్పందించారు.

# జూలైలో రష్యా పర్యటనకు ప్రధాని మోడీ

**మాస్కో, జూన్ 25 :** ప్రధాని నరేంద్రమోడీ జూలైలో రష్యాలో పర్యటించనున్నారని సమాచారం. భారత్-రష్యా మధ్య వార్షిక చర్చల నిమిత్తం ఈ పర్యటన జరగనుంది. అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ వర్గాలను ఉటంకిస్తూ రష్యా అధికారిక మీడియా సంస్థ వెల్లడించింది. మోడీ పర్యటన విషయంలో రష్యా నుంచి బహిరంగ ఆహ్వానం ఉందని, పుతిన్‌తో ఆయన సమావేశం ఉంటుందని మార్చి నెలలో క్రెమ్లిన్ వెల్లడించింది. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య నేపథ్యంలో భారత్ స్వతంత్ర వైఖరి ప్రదర్శిస్తోంది. అమెరికా, ఐరోపా సమాఖ్య ఆంక్షలు ఉన్నప్పటికీ.. మనం మాత్రం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. భౌగోళిక, రాజకీయ పరిస్థితుల సంగతి ఎలా ఉన్నా.. మాస్కో-ఢిల్లీ మధ్య సంప్రదాయ స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని గతంలోనే పుతిన్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ పరిణామాలపై తాను మోడీతో మాట్లాడానని చెప్పారు.



ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం దిశగా భారత ప్రధాని తన వంతు ప్రయత్నాలు చేస్తారని తనకు తెలుసన్నారు. అలాగే తన స్నేహితుడు మోడీని కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, ఆయన రష్యా వస్తే.. వర్తమాన అంశాలు, రెండు దేశాల సంబంధాల బలోపేతం గురించి మాట్లాడుకునే అవకాశం ఉంటుం దన్నారు. అందుకే ఆయన తన దేశంలో పర్యటించాలని గతంలో ఆకాంక్షించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మోడీ పర్యటన ఉండనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, పుతిన్ మాత్రం భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జి-20 సదస్సుకు హాజరు కాలేదు. దీనిపై ఆయన గతంలో స్పష్టత ఇచ్చారు. 'సమావేశాల సమయంలో నా స్నేహితులకు ఎందుకు సమస్యలు సృష్టించాలి?' అని వ్యాఖ్యానించారు. ఇక ఇటీవల ఉక్రెయిన్‌లో శాంతి సాధనకు స్విట్జర్లాండ్‌లో నిర్వహించిన సదస్సులో భారత్ తన ప్రతినిధిని పంపింది. స్విస్ శాంతి సాధన సదస్సు సంయుక్త ప్రకటనపై భారత్ సంతకం చేయలేదు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వెంటనే ముగిసిపోవాలని భారత్ బలంగా కోరుకుంటున్నా, మాస్కోతో ద్వైపాక్షిక బంధాన్ని విచ్ఛిన్నం చేసుకోవడానికి సిద్ధంగా లేదని ఈ పరిణామం వెల్లడి చేసింది.



# నిజ్జర్‌కు ఆ అర్హత లేదు

## ట్రూడో సొంత పార్టీలోనే వ్యతిరేకత

ఒట్టావా, జూన్ 25: ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్‌కు కెనడా పార్లమెంట్ దిగువసభలో మౌనం పాటించి నివాళులర్పించడంపై అధికార పక్షంలోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. లిబరల్ పార్టీకి చెందిన ఎంపి చంద్ర ఆర్య తాజాగా ట్రూడో నిర్ణయంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆయన చర్య ఎంతో మంది గౌరవనీయులైన కెనడా వాసుల ఉన్నతత్వాన్ని దెబ్బ తీసిందన్నారు. గత వారం హౌస్ కామన్స్ నిజ్జంకు నివాళులర్పిస్తూ కొన్ని నిమిషాల మౌనం పాటించడం ఏ మాత్రం సరికాదని చంద్ర అభిప్రాయపడ్డారు. అతడికి వేర్పాటు వాదులతో సంబంధాలున్నాయని కెనడా ఆందోళన చెందినట్లు గతవారం ఒక పత్రిక ఇన్వెస్టిగేషన్ కథనంలో పేర్కొన్న విషయాన్ని ఉటంకించారు. ఆయన సదరు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జీవిత కాలం కెనడాకు సేవచేసిన అతి కొద్దిమంది గొప్పవారికి ఇచ్చే అరుదైన గౌరవం అది. నిజ్జర్ ఆ కోవకు చెందిన వ్యక్తికాదు. విదేశీ ప్రభుత్వం హత్య చేసిందంటూ చెబుతున్న నమ్మదగిన ఆరోపణలుతో మాత్రమే అతడిని గౌరవనీయులైన కెనడా వాసుల సరసన చేర్చడం తప్పు అని పేర్కొన్నారు. ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురై ఏడాదైన సందర్భంగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రభుత్వం గత వారం ప్రత్యేకంగా నివాళులర్పిం చింది. ఏకంగా దేశ పార్లమెంటులోని దిగువ సభలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించగా ఎంపిలందరూ నిలబడి మౌనం పాటించారు. సభలో ఉన్న వివిధ పార్టీల సభ్యులందరూ చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చినందున నిజ్జర్ జ్ఞాపకార్థం మౌనం పాటించామని హౌస్ ఆఫ్ కామన్స్ స్పీకర్ నాడు తెలిపారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో ట్రూడో సర్కార్‌పై విమర్శలు వచ్చాయి. భారత్ అధికారికంగా నిరసనను కెనడా ప్రభుత్వానికి తెలిపింది. 2023 జూన్ 18న బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంలో ఓ గురుద్వారా వెలుపల నిజ్జర్ హత్య జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.

# 61కి పెరిగిన కళ్లకురిచ్చి కల్తీసారా మృతులు





**చెన్నై, జూన్ 25:** కళ్లకురిచ్చి కల్తీసారా ఘటనలో సోమవారం వరకూ మృతిచెందినవారి సంఖ్య 61కిచేరింది. 12 మంది బాధితులు పూర్తిగా కంటిచూపును కోల్పోయారు. సారాతాగి అస్వస్థతకు లోనైనవారిలో 155 మందికి ఆసుపత్రిలో ఇంకా చికిత్స అందిస్తున్నారు. ఈ విషాదకరఘటనకు కారకులైనవారిని సిబిసిఐడి వరుసగా అరెస్టులు చేసి కస్టడీలోకి తీసుకుని విచారించాలని నిర్ణయించింది. 18వ తేదీ కళ్లకురిచ్చిలో మెథనాల్ కలిసిన కల్తీసారాను సుమారు 200 మందికిపైగా సేవించారు. వీరిలో ఇప్పటివరకూ 61 మంది చనిపోయారు. కల్తీసారా బాధితులను కళ్లకురిచ్చితోపాటు విల్లుపురం, సేలం, పుదుచ్చేరి జిప్మర్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. బాధితుల్లో వరుసవెంట మరణాలు సంభవిస్తున్నాయి. మొత్తం రెండురోజుల క్రితం వరకూ 55 మందిమృతిచెందగా తాజాగా ఆ మృతుల సంఖ్య 61కి పెరిగింది. కళ్లకురిచ్చ ప్రభుత్వ ఆసుపత్రిలో 109 మంది, సేలం ప్రభుత్వ కళాశాలలో 30, పుదుచ్చేరిజిప్మర్ ఆసుపత్రిలో 12 మంది విల్లుపురం ప్రభుత్వ వైద్యకళాశాలల ఆసుపత్రిలో నలుగురు మొత్తం 155 మంది చికిత్స పొందుతున్నారు. వీరిలో 16 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈకల్తీసారా బాధితుల్లో 12 మందికి పూర్తిగా కంటిచూపు పోయింది. మిగిలిన వారి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు కృషి చేస్తున్నారు. మరోవైపు కల్తీసారా తయారీకి సహకరించిన వారితోపాటు కల్తీసారా విక్రయించిన వారు సరఫరా చేసినవారు ఈసారా తయారీకి ముడిసరుకు సరఫరా చేసినవారు మొత్తం 12 మందిని పోలీసులు అరెస్టు చేసారు. ముందు రోజు కూడా అయ్యాస్వామి, దేవేంద్రన్ అనే ఇద్దరిని అరెస్టు చేసారు. దీనితో ఈకేసులో అరెస్టు చేసిన వారి సంఖ్య 14కు పెరిగింది. మవరోవైపు ఈకేసు విచారిస్తున్న సిబిసిఐడి అరెస్టు అయిన వారందరినీ కస్టడీలోకి తీసుకుని విచారించాలని నిర్ణయించింది.



ఎంపిగా ప్రమాణం చేసిన ఇందిర హంతకుడి కుమారుడు సరబ్‌జీత్ ఖల్సా

**న్యూఢిల్లీ, జూన్ 25:** దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీని హత్య చేసిన బాడీగార్డుల్లో ఒకరైన బీంట్‌సింగ్ కుమారుడు సరబ్‌జీత్‌సింగ్ ఖల్సా మంగళవారం లోక్‌సభలో ఎంపిగా ప్రమాణస్వీకారం చేశారు. పంజాబ్‌లోని ఫరీద్‌కోట్ లోక్‌సభ స్థానం నుంచి ఖల్సా స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. మంగళవారం ఆయన లోక్‌సభలో పంజాబీ భాషలోనే ఎంపిగా ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకారం ముగిసిన తర్వాత 'వహే గురుజీ కా ఖల్సా, వహే గురూ జీకీ ఫతేహ్' అని సరబ్‌జీత్ వ్యాఖ్యానించారు.

# పట్టాలెక్కనున్న వందే భారత్ స్లీపర్!

**న్యూఢిల్లీ,జూన్ 25:** దేశంలో మొట్ట మొదటి సారిగా వందే స్లీపర్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. ప్రస్తుతం వందే భారత్ రైళ్లు ఛైర్‌కార్ సర్వీసులను మాత్రమే అందిస్తున్నాయి. అంటే ఆగస్టు15నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ దీనిని ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్లీపర్ రైలు పనులను పర్యవేక్షించడానికి బెంగళూరు వెళ్లారు. వందే భారత్ రైలు తయారీ చివరిదశలో ఉందని ఆయన పేర్కొన్నారు. దేశంలో మొట్టమొదటి వందేభారత్ స్లీపర్ రైలు ఢిల్లీ, ముంబయి రైల్వే మార్గంలో నడుస్తుందని, రద్దీగా ఉండే ఈ మార్గంలో స్లీపర్ రైలును అందుబాటులోకి తీసుకువస్తే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. స్లీపర్ ట్రైన్ ఢిల్లీ నుంచి భోపాల్, సూరత్ మీదుగా ముంబయి చేరుకుంటుందని తెలిపారు. త్వరలో పట్టాలెక్కనున్న ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయిని అందులో 10థర్డ్ ఏసీకి, 4సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్



ఏసికి కేటాయించారని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్ తోపాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి. గంటలకు 130 కి.మీ వేగంతో నడిచే ఈ రైలు వేగాన్ని కొద్ది రోజుల అనంతరం క్రమంగా గంటకు 160-220 కి.మీ.లకు పెంచనున్నారు.

# కబాబ్స్‌లో కృత్రిమ రంగుల వినియోగంపై నిషేధం!

**బెంగళూరు, జూన్ 25:** ఎంతో మంది ఇష్టంగా తినే స్ట్రీట్ ఫుడ్ కబాబ్‌లో ఉపయోగించే కృత్రిమ రంగులను కర్ణాటక ప్రభుత్వం నిషేధించింది. వెజ్ - నాన్‌వెజ్ కబాబ్స్‌లో కృత్రిమ రంగులు కలపడం వల్ల ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉంటుందని పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా అమ్ముడవుతున్న కబాబ్‌లో కృత్రిమ రంగు ఉపయోగిస్తున్నారని, దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం ఉంటుందని ఇటీవల మీడియా కథనాలు వెలువడడంతో ఫుడ్ సెఫ్టీ అండ్ క్వాలిటీ డిపార్టమెంట్ రంగంలో దిగింది. రాష్ట్రం వ్యాప్తంగా విక్రయించే కబాబ్‌ల నమూనాలను సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షించింది. ఇవి నాసిరకంగా ఉన్నాయని గుర్తించిన అధికారులు కృత్రిమ రంగులపై నిషేధం విధించారు. ఆహార భద్రత, ప్రమానణాల చట్టం 2006 ప్రకారం కృత్రిమ రంగులపై నిషేధం విధించామని, దీనిని అతిక్రమిస్తే జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తామని



అధికారులు వెల్లడించారు. గతంలో రాష్ట్రంలో అమ్ముడవుతున్న కాటన్ క్యాండీ (పీచుమిఠాయి) లో కలిపే రంగుల్లో పేపర్ ప్రింటింగ్ ఎక్కువగా వినియోగించే రోడమైన్ -బి కెమికల్‌ను కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఇది ఎక్కువ మొత్తంలో శరీరంలోకి వెళ్తే,కిడ్నీ, లివర్ పనితీరుపై ప్రభావం చూపుతుందని, అల్సర్ వంటి సమస్యలతో పాటు క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదముందని ఆరోగ్య నిపుణులు వెల్లడించారు. దీంతో మార్చిలోనే పీచుమిఠాయిపై రాష్ట్ర వ్యాప్తంగా నిషేధం విధించారు.

# రామమందిరం పైకప్పునుంచి వర్షపునీరు లీక్

## టెంపుల్ కమిటీ దృష్టికి తెచ్చిన ప్రధాన పూజారి

**అయోధ్య, జూన్ 25:** ప్రపంచ ప్రఖ్యాతి పొందిన అయోధ్య రామమందిరంలో లీకేజిలు ఇపుడు మందిర ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మందిరం పైకప్పునుంచి ప్రధానమందిరం లోపలికి యధేచ్ఛగా వర్షపునీరు ధారలా లీక్ అవుతున్నట్లు మందిర ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్రదాస్ వెల్లడించారు. నిర్మాణంలో కొంత నిర్లక్ష్యం చూపించినట్లుగా ఉందని, అలాగే మందిరం ఆవరణనుంచి బయటికిపోయేందుకు ఎలాంటిడ్రైనేజి వ్యవస్థ కూడా లేదని ఆయన వెల్లడించారు. గడచిన వారంలో కురిసిన అర్ధరాత్రి వర్షంతో మొత్తం ప్రధాన మందిరంలోకి వర్షపునీరు ఏకధాటిగా లీక్ అవుతూ ఉన్నదని ఆయన అన్నారు. దేవాలయ కమిటీ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్రమిశ్రా వెంటనే మందిరప్రాంగణంలోకి వెళ్లి పైకప్పును వెంటనే మరమ్మతులు చేయాలని, లీకులు అరికట్టాలని ఆదేశాలు జారీచేసారు. మిశ్రా మాట్లాడుతూ దేవాలయం మొదటి అంతస్తు నిర్మాణం జులై చివరికి పూర్తి అవుతుందని, మొత్తం మందిర నిర్మాణం డిసెంబరునాటికి పూర్తిచేస్తామన్నారు. లీకులను తక్షణమే అరికట్టే చర్యలుచేపట్టామన్నారు. ఆలయ ప్రధానపూజారి సత్యేంద్రాస్ మాట్లాడుతూ భారీ వర్షం వస్తే ప్రధాన మందిరంలోకి వర్షపునీరు యధేచ్ఛగా లీక్ అవుతోందని, ప్రధాన పూజారి కూర్చున్న చోటే నేరుగా ఈ నీరుపడు తోందని చెప్పారు. అంతేకాకుండా విఐపి దర్శనాలకోసం వచ్చే వారి ప్రాంతంలోనూ లీకులు పెరిగాయన్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన ఇంజనీర్లు



రామ్‌మందిరాన్ని నిర్మిస్తున్నారని, జనవరి22వ తేదీ మందిరం ప్రారంభోత్సవం జరిగిందని, వర్షం వస్తే పైకప్పు లీక్ అవుతుందని వారికి తెలియదా అని ప్రశ్నించారు. అయితే గత శనివారం కురిసిన వర్షాలకు రామ్‌పథ్‌రోడ్డులోని ఇళ్లలోకిసైతం వర్షపునీరు వచ్చిచేరింది. అయోధ్యలో కొత్తగా నిర్మించిన రోడ్లపక్కన డ్రైన్లు లేకపోవడంతో ఆనీరంతా ఇళ్లలోకి చేరింది. జాల్వాన్‌పురానుంచి హను మాన్‌గర్హి భక్తిపథ్, టేఢీ బజార్‌నుంచి లోపలి రోడ్లలో కూడా వర్షపునీరు ఇళ్లలోకి చేరుతోందని స్థానికులు ఆరోపించారు. అయోధ్య మేయర్ గిరీష్ పాటి త్రిపాఠి మాట్లాడుతూ ఉదయంనుంచి కూడా మేం మరమ్మతులకు ఆదేశించామని, అనేక బృందాలు మున్సిపాలిటీ నుంచి వర్షపునీటిని తొలగించే పనిలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ అజయ్ రాయ్ మాట్లాడుతూ మందిర నిర్మాణంలో కూడా బిజెపి అవినీతి తెలుస్తోందని విమర్శించారు. శవపేటిక అయినా, దేవుడి మందిరం అయినా సరే బిజెపి అవినీతికి అవకాశాలుగా మారిపోతున్నాయని ఎద్దేవా చేసారు. మందిర ప్రధాన పూజారే పైకప్పునుంచి వర్షపునీరు లీక్ అవుతున్నదని చెప్పారని, కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నిర్మించినమందిరం వర్షాకాలంలో పైకప్పునుంచి నీరురాకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులకు లేదా అని ఆయన ప్రశ్నించారు.

రామ్‌పథ్ రోడ్డు మార్గంలో మొత్తం రోడ్లనిర్మాణాన్ని 624 కోట్లతో చేపట్టిం దని, అయోధ్యను అవినీతి హబ్‌గా బిజెపి మార్చివేసిందని ఆయన దుయ్యబట్టారు. ఇళ్లస్థలాలు స్వాధీనంచేసుకున్న ప్రభుత్వం నివాసితులకు సరైన పరిహారం కూడా ఇవ్వలేదని అజయ్‌రాయ్ ఆరోపించారు.

# రేషన్ ఇవ్వడంలేదని చెప్పులదండతో గ్రామంలో ఊరేగింపు

**దుంకా(జార్ఖండ్), జూన్ 25:** ప్రతినెలా ఇచ్చే రేషన్‌ను ఇవ్వడంలేదన్న ఆరోపణలపై ప్రజాపంపిణీ వ్యవస్థకు సంబంధించిన రేషన్ డీలర్‌కు మెడలో చెప్పుల దండవేసి గ్రామంలో ఊరేగించిన సంఘటన పోలీసుల దృష్టికి వెళ్లింది. సబ్సిడీ రేషన్ లబ్దిదారులు గడచిన నాలుగునెలలుగా ఆమె తమకు రేషన్ పంపిణీచేయడంలేదని వాదించారు. గోపోకందర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబన్‌గ్రామంలో ఈ సంఘటన జరిగిందని పోలీస్ స్టేషన్‌ఇన్‌ఛార్జి రంజీత్ మండల్ చెప్పారు. అలాగే గ్రామస్తులు గోవింద్‌పూర్ సాహెబ్ గంజ్ రాష్ట్ర హైవేను ఒక గంటపాటు స్తంభింపచేసి తమ నిరసనను తెలిపారన్నారు. మంగళవారంనుంచి రేషన్ ప్రారంభిస్తారన్న హామీ లభించడంతో గ్రామస్తులు శాంతించి తమ నిరసనను నిలిపివేసారని ఎస్‌ఐ తెలిపారు. స్థానిక బిడిఒ గౌతమ్ మోడీ మాట్లాడుతూ ప్రాథమిక విచారణలో డీలర్ 60శాతం ఆహారోత్పత్తులను మేలో పంపిణీచేసారని, ఏడుశాతం జూన్‌లో పంపిణీచేసినట్లు తేలిందన్నారు. జిల్లా సరఫరా అధికారి విశాల్‌కుమార్ మాట్లాడుతూ సకాలంలో మంగళవారం మొత్తం రేషన్‌పంపిణీ పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని బిడిఒను ఆదేశించినట్లు డిఎస్‌ఒ తెలిపారు.



# ప్రమాణ స్వీకారానికి ఒంటెపై పార్లమెంటుకు.. అడ్డుకున్న సిబ్బంది

**న్యూఢిల్లీ, జూన్ 25:** ప్రమాణస్వీకార సమయంలో తమ ప్రాంత సంప్రదాయాలు, భాషకు పెద్దపీట వేసేందుకు చాలామంది నాయకులు ప్రయత్నిస్తుంటారు. రాజస్థాన్‌కు చెందిన భారత్ ఆదివాసీ పార్టీ అధ్యక్షుడు, ఎంపి రాజ్‌కుమార్ రోత్ ప్రమాణస్వీకారానికి ఒంటెపై పార్లమెంట్‌కు వచ్చారు. అయితే, పార్లమెంట్ పరిసరాల్లోకి రాగానే ఆయనను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. ఒంటెను ఇంతకంటే ముందుకు అనుమతించడం కుదరదనిచెప్పారు. సిబ్బంది తీరుపై ఎంపి అసహనం వ్యక్తం చేశారు. గతంలో మూడుసార్లు ప్రధానిగా చేసిన వాజ్‌పేయి ఎద్దుల బండిలో పార్లమెంట్‌కు వస్తే తప్పులేదు కానీ, నేను ఒంటెపై వస్తే తప్పేంటి? అని నిలదీశారు. దీనిపై పార్లమెంట్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు. కాంగ్రెస్ మద్దతులో బాన్స్‌వారా లోక్‌సభ స్థానం నుంచి ఈయన విజయం సాధించారు. సోమవారం ప్రారంభమైన ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారంతో ముగియనుంది. బుధవారం స్పీకర్ పదవి కోసం ఎన్నిక నిర్వహించనున్నారు.





ప్రజావాణిలో దరఖాస్తుదారుల సమస్యలు వింటున్న ప్రజావాణి నోడల్ అధికారి దివ్యాదేవరాజన్

# ప్రజావాణికి తరలివచ్చిన ప్రజలు

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 25, ప్రభాతవార్త** :మహాత్మాజ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మంగళవారం పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు తరలివచ్చారు. వివిధ సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు వారు దరఖాస్తులు అందజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్‌కు సమస్యలు విన్నవించుకున్నారు. మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 687 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ సమస్యలకు సంబంధించి 225, ఆహారం, పౌరసరఫరాల శాఖలకు సంబంధించి 82,హౌసింగ్‌కు సంబంధించి 59, హోంశాఖకు సంబంధించి 47,పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 40, ఇతర శాఖలకు సంబంధించి 234 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్ అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించడంతోపాటు వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు.

# మాదకద్రవ్యాలపై అందరు పోరాటం చేయాలి

## ఉపముఖ్యమంత్రి భట్టి పిలుపు

## జలవిహార్‌లో విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్నివర్గాల వారు పోరాటం చేయాలని, ఈ విషయంలో ప్రభుత్వం చేబడుతున్న చర్య లకు మద్దతు ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కోరారు. మాదకద్రవ్యాల వాడకం అనేది విష ప్రయోగం లాంటిదని, దీనికి దూరంగా వుండాలని యువతకు ఆయన పిలుపునిచ్చారు. నగరంలోని జలవిహార్‌లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో (టి.నాబ్) ఆధ్వర్యంలో జరిగిన డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని బట్టి విక్రమార్క ప్రారంభించారు. పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బట్టి విక్రమార్క మాట్లాడుతూ మాదకద్రవ్యాల విషయంలో తమ ప్ర భుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ విషయంలో ఎంతటి వారున్నా ఉపేక్షించడం లేదని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాలకు యువత దూరంగా వుండా లని, డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజం కోసం అందరు కృషి చేయాలని ఆయన కోరారు. డ్రగ్స్ నిర్మూలనకు టి.నాబ్ చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. డ్రగ్స్ స్మ గ్లర్లను పెద్ద సంఖ్యలో అరెస్టు చేయడంతో పాటు విదేశాల్లో వున్న వారిని కూడా వదలకుండా వెంటాడి పట్టుకుంటున్న పోలీసులను ఆయన అభినందించారు. పోలీసుల చేస్తున్న కృషికి అందరు తోడుగా వుండాలని, దీనిని బాధ్యతగా భావించాలని ఆయన కోరారు. తమ ప్రభుత్వం విద్యకు ఎంతగానో ప్రాధాన్యతను ఇస్తోందని, దీనిని అందరు సద్వినియోగం చేసు కోవాలని యువతకు ఆయన సూచించారు. యువత తాత్కాలిక వ్యసనాలతో పాటు డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా వుండాలని, ఈ విషయంలో ప్రలోభ పెట్టే వారి గురించిన సమాచారాన్ని పోలీసులకు అందించాలని భట్టి కోరారు. టి.నాబ్ డైరక్టర్ సందీప్‌శాండిల్యా మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు ఏర్పాటైన తమ విభాగం ఇప్పటివరకు 30వేల మంది యువతను మాదకద్ర వ్యాల నివారణకు చేబట్టిన కార్యక్రమంలో సైనికులుగా వుండడం సంతోషకరమని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కేవలం టి.నాబ్ లేదా పోలీసుల వల్లే జరగదని, ప్రజలు కూడా ఈ విషయంలో కలిసి రావాలని, యువత ముందుండాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా రూపొందిన రామచక్కని కొడుగా అనే పాటను భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ పాట అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారితో పాటు డిజిపి రవి గుప్తా, సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, రైల్వేస్ అదనపు డిజి మహేష్ భగవత్, నగర అదనపు పోలీసు కమిషనర్ (శాంతిభద్రతలు) విక్రం సింగ్ మాన్, శాంతిభద్రతల అదనపు డిజి సంజయ్‌కుమార్‌జైన్, డ్రగ్స్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ కమలాసన్ రెడ్డి, రాచకొండ కొత్వాల్ తరుణ్ జోషి, అంతర్జాతీయ షూటర్ ఇషా సింగ్, గాయని అంజనాసౌమ్యా తదితరులు పాల్గొన్నారు.



డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. చిత్రంలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతికుమారితోపాటు డిజిపి రవిగుప్తా, టి.నాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

# విస్తరణలో బిసిలకు ఐదు మంత్రి పదవులు, నామినేటేడ్‌లలో 50 శాతం కోటా కేటాయించాలి

## ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 25, ప్రభాతవార్త:** త్వరలో జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బిసిలకు 5 మంత్రి పదవులు ఇవ్వాలని, నామినేటెడ్ పదవులలో 50శాతం బిసిలకు కేటాయించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గతంలో జరిగిన మంత్రివర్గ విస్తరణలో బిసిలకు కేవలం రెండు మంత్రి పదవులు ఇచ్చి చేతులు దులుపుకుందని, ఈసారైనా అవకాశం కల్పిస్తే న్యాయం జరుగుతుందని చెప్పారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ బిసిలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామని దేశవ్యాప్తంగా బహిరంగ సభలలో ప్రచారం చేసుంటే రాష్ట్రంలో మాత్రం బిసిలకు అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.
కార్పొరేషన్, ప్రభుత్వరంగ సంస్థల్లో, ఇతర సంస్థల ఛైర్మన్‌లు, డైరెక్టర్ల పోస్టులలో బిసిలకు 50 శాతం కోటా ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం బిసిలు ఎంతో కష్టపడ్డారని, కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకులు ఉన్నారని వారికి అవకాశం కల్పి ంచాలని ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

# మంత్రి శ్రీధర్‌బాబుపై ఆరోపణలు చేసేస్థాయి మధుకర్‌కు లేదు: కమల్ యోగేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** పెద్దపల్లి జడ్పీచైర్మన్ పుట్టమధు మంత్రిశ్రీధర్ బాబుపై అడ్డగోలు ఆరోపణలు చేసే స్థాయిలేదని ఇకపై నోరు అదుపులో పెట్టుకోవాలని టిపిసిసి అధికార ప్రతినిధి కమల్, యోగేశ్వర్‌రెడ్డిలు సంయుక్తంగా హెచ్చరించారు. గాంధీభవన్‌లో మంగళవారం కమల్ మాట్లాడుతూ పుట్ట మధుకర్ ఒక ఇసుక మాఫియా లీడర్ ఆయన అక్రమాలకు పాల్పడుతున్నారని వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేస్తుందని అన్నారు. శ్రీధర్‌బాబు నిజాయతీ రాజకీయాలు చేస్తాడని ఇకపై ఆయన పై ఆరోపణలు చేస్తే చూస్తూ వూర్కొమని అన్నారు. యోగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పుట్టమధుకర్ ఎమ్మెల్యేగా, జడ్పీచైర్మన్‌గా ఎన్నో అరాచకాలు చేశారని ఆయన హత్యారాజకీయాలు ఏఏ నేరాలు చేశారో రాష్ట్ర ప్రజలకు తెలుసని ఆయన అన్నారు. మచ్చలేని నాయకుడు శ్రీధర్ బాబు పై ఆరోపణలు చేయడంతగదని ఇప్పటికైనా ఆరోపణలు వెనక్కితీసుకోవాలని హితవు చెప్పారు. రాజకీయ ఉనికి కోసం ఆరోపణల చేయకని యోగేశ్వర్ హెచ్చరించారు. శ్రీధర్‌బాబుపై చేసిన ఆరోపణలు ఎవరూ నమ్మరని ఆయన అన్నారు.

# ధనిక వర్గాల కొమ్ముకాస్తూ రైతులను విస్మరిస్తోన్న మోడీ ప్రభుత్వం: వడ్డే



సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి ఎపి మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వర్‌రావు, చిత్రంలో టి.సాగర్, రవి తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), జూన్ 25, ప్రభాతవార్త:** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ధనిక వర్గాలకు, కార్పొరేట్‌శక్తులకు మాత్రమే పనిచేస్తున్నదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మాజీమంత్రి వడ్డే శోభనాద్రీశ్వర్ రావు ఆరోపించారు. కేంద్రం మద్దతు ధరల గ్యారంటీ చట్టం తీసుకు రావాలని, రుణ మాఫీకి మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభు త్వాలు లేఖలు రాయాలని కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళ వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు. ఈ యేడాది కేంద్రం ప్రక టిం చిన ఖరీఫ్ కనీస మద్దతు ధరలపై రైతు నాయకులు స్పం దిస్తూ మోడీ ప్రభుత్వ ఖరీఫ్ ఎంఎస్‌పి ప్రకటనతో రైతులు నిరాశ చెందాం న్నారు. సమావేశంలో పాల్గొన్న సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు సాగ ర్, కన్నెగంటి రవి, జక్కుల వెంకటయ్య, మురళీ ధర్‌రెడ్డి, విస్సా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పైడిమాండ్లపైన జూలై 10న ఢిల్లీలో జరిగే రైతు సంఘాల సమావేశంలో మాట్లాడతామని చెప్పారు.

# కొంపల్లి శ్రీచైతన్య టెక్నో రెసిడెన్షియల్ విద్యార్థి అనుమానాస్పదస్థితిలో మృతి



మల్లికార్జున్ (ఫైల్)

**హైదరాబాద్ (పేట్ బషీరాబాద్), జూన్ 25, ప్రభాత వార్త:** అనుమానాస్పదస్థితిలో ఏడో తరగతి చదువుతున్న ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం జరిగింది. బాధితులు, తోటి విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా అల్లాదుర్గ మండలం చిలువర గ్రామానికి చెందిన వడ్డే బీరప్ప మాధవి దంపతుల పెద్ద కుమారుడు మల్లికార్జున్ (12) కొంపల్లిలోని శ్రీ చైతన్య టెక్నో రెసిడెన్షియల్ పాఠశాలలో గత ఏడాది ఆరవ తరగతిలో చేరాడు. ఏడవ తరగతి అందులోనే ఉంటూ చదువుకుంటున్నాడు. కాగా ఊరి నుండి సోమవారం సాయంత్రం రెసిడెన్షియల్‌కు చేరుకున్నాడు. తనతో పాటు మరో ఐదుగురు విద్యార్థులు పాఠశాలలో కొత్తగా అడ్మిషన్ తీసుకున్నారు. క్యాంపస్ 4లో రూమ్ నెంబర్ 4లో తోటి విద్యార్థులతో భోజనం చేసుకొని పడుకున్నాడని గ్రహించారు. ఉదయం ఐదు గంటలకు వార్డెన్ వచ్చి పిల్లలను లేపగా ఎవరి పనులు వారు చేసుకుంటుండగా కేవలం మల్లికార్జున్ పడుకునే ఉన్నాడు. వార్డెన్ గమనించి లేసే ప్రయత్నం చేయగా లేవకపోవడంతో యాజమాన్యానికి సమాచారం ఇచ్చి హుటాహుటీన సుచిత్రలోని రష్ ఆసుపత్రికి తరలించారు. కాగా అక్కడి వైద్యులు పరీక్షలు చేయగా అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు.

# ఉపాధ్యాయ ఖాళీలను ఈసారి డిఎస్సీలోనే భర్తీ చేయాలి

## పరీక్షలు నెల రోజులపాటు వాయిదా వేయాలి

## రాష్ట్రవ్యాప్త ఆందోళన చేపట్టిన డిఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతుల మూలంగా ఏర్పడిన ఖాళీలను కూడా ప్రస్తుతం నిర్వహిస్తున్న డీఎస్సీ-2024 ద్వారానే భర్తీ చేయాలని నిరుద్యోగ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. పదోన్నతుల ద్వారా ఏర్పడిన ఖాళీలను కలిపి మెగా డీఎస్సీని ప్రకటించాలని డీఎస్సీ అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. జులై 17 నుంచి నిర్వహించాలని భావిస్తున్న డీఎస్సీ పరీక్షలను నెల రోజులు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ద్వారా 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ఎన్నికల ముందు నిరుద్యోగులకు హామీ ఇచ్చి.. గత ప్రభుత్వం జారీ చేసిన 5089 టీచర్ పోస్టులకు మరో 6వేలు మాత్రమే పోస్టులు కలిపి 11,062 పోస్టులకు నోటిఫికేషన్‌ను జారీ చేశారని నిరుద్యోగులు గుర్తుచేశారు.
కానీ ఇప్పుడు టీచర్ల బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగింపు దశలో ఉంది కాబట్టి .. కొత్తగా ఏర్పడిన 15వేల టీచర్ పోస్టులు ప్రస్తుత డీఎస్సీలోనే జత చేసి 20 వేల నుంచి 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని.. ఎన్నికలకి ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని అలాగే డీఎస్సీ పరీక్షలు ఆన్‌లైన్ విధానంలో రద్దు చేసి ఆఫ్‌లైన్‌లోనే ఆగస్టులో పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా డీఎస్సీ అభ్యర్థులు అన్ని జిల్లాల్లోనూ ఆందోళనలు చేస్తున్నారు. లైబ్రరీలు, స్టడీ హాల్స్ వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రమోషన్ల ద్వారా ఏర్పడిన ఖాళీలను ఈ డీఎస్సీలోనే కలిపి పరీక్షలను నిర్వహించాలని లేకపోతే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని అభ్యర్థులు హెచ్చరించారు.

# గ్రీన్ ట్రిబ్యునల్ వివాదాలకు సత్వర పరిష్కారం చూపండి

## రోడ్ల విస్తరణతో ప్రమాదాల నివారణ, ప్రాణనష్టానికి అడ్డుకట్ట

## ఎన్‌హెచ్ఎఐ చైర్మన్‌తో ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి సమావేశం

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వివాదాలకు సత్వర పరిష్కారం చూపాలని రాష్ట్రంలో రహదారుల నిర్మాణాన్ని వేగిరతరం చేయాలని ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఢిల్లీలోని నేషనల్‌హైవే అథారిటి ఆఫ్ ఇండియా చైర్మన్ సంతోష్ కుమార్ యాదవ్‌తో మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశమైనారు .రాష్ట్రంలోని పెండింగ్‌లో ఉన్న జాతీయ రహదారులకు వెంటనే అనుమతి ఇవ్వాలని కోరారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ నత్తనడక నడుస్తుండటంతో ప్రమాదాలు సంభవించి అనేకమంది చనిపోతున్నారని ఆయన వివరించారు. కొత్త జాతీయ రహదారుల ప్రతిపాదనలు కూడా ఆయన చేశారు. హైదరాబాద్ -మన్నెగూడ ఎన్‌హెచ్163, హైదరాబాద్ విజయ వాడ ఎన్‌హెచ్ 65 విస్తరణ కోసం జిఎం ఆర్‌సంస్థ వివాదం పరిష్కారం కోసం చూడకుండా చేయా లని కోరారు. ఎన్‌హెచ్ 765 హైదరాబాద్ కల్వకుర్తి నాలుగు లైన్లరోడ్డుగా విస్తరించాలని ఆయన కోరారు. సంతోష్‌కుమార్‌కు రహదారలకు సంబం ధించిన అనే అంశాలు వివరించారు. అదే విధంగా రీజినల్ రింగ్‌రోడ్ కుప్రధాన రహదారులు రేడియల్ రహదారులుగా విస్తరించాలని దానికి ప్రతిపాదనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జాతీయరహదారులలో బ్లాక్‌స్పాట్స్ ఉన్న చోట్ల ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు కారణాలు వాటి పరిష్కరాలను కూడా కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. హైదరాబాద్ కల్వకుర్తి డిపిఆర్ తయారీ వేగిరతరం చేయాలని కోరారు.



## కంటోన్మెంట్ల పరిధిలోని సివిల్ ప్రాంతాలను

# మున్సిపాలిటీల్లో విలీన ప్రక్రియ వేగవంతం చేయండి

## కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి ఎ.గిరిధర్

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** కంటోన్మెంట్‌ల పరిధిలో ఉన్న సివిల్ ప్రాంతాలను మున్సిపాలిటీలలో విలీనం చేసే విధి విధానాలపై కేంద్ర రక్షణ కార్యదర్శి ఎ.గిరిధర్ మంగళవారం రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పాల్గొన్నారు. బ్రిటీష్ పాల నుంచి నేటి వరకు భారతదేశంలో కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నందున కంటోన్మెంట్ ఏరియాలలోని సివిల్ ప్రాంతాలను మున్సిపాలిటీలలో విలీనం చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ అధికారులను గిరిధర్ కోరారు. సికిందరాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సవిల్ ఏరియాలను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమ్మతిని తెలిపిందని సిఎస్ శాంతికుమారి తెలిపారు. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉందని తెలిపారు. సివిల్ ఏరియాల తొలగింపు విధివిధానాలను ఖరారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ తమ నివేదికను రాష్ట్ర ప్రభుత్వంతో ఇంకా పంచుకోలేదన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని తెలిపారు. ఈ విడియో కాన్ఫరెన్సు లో పురపాలక శాఖ కార్యదర్శి దానికిషోర్‌తో పాటు మున్సిపల్ కంటోన్మెంట్ అధికారులను పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి దృష్టి ఫిరాయింపుల మీద కాదు..

## పంతుళ్ల సమస్యలు తీర్చడంపై పెట్టాలి

## బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి పార్టీ ఫిరాయింపుల మీద కాకుండా బడి పంతుళ్ల సమస్యల మీద దృష్టిసారించాలని బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరాగాంధీ భారత దేశ పౌరుల హక్కులను కాలరాసేలా ఎమర్జెన్సీ విధించిన రోజు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను కాలరాస్తోందన్నారు. ఇందిరాగాంధీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు లెక్కలేనట్లుగా భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 13 హామీలు మొత్తం 400 హామీల పేరుతో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దగా చేసి జనం నెత్తిన గాడిదగుడ్డు మోపిందన్నారు. ఆరు నెలలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సిఎం కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వఉద్యోగుల సమస్యలు చెప్పుకునేందుకు కనీసం విద్యాశాఖ మంత్రి కూడా లేని దుస్థితి ఏర్పడిందన్నారు. విద్యాశాఖను గుప్పిట్లో పెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టించుకోని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం ఎస్జీటిలుగా నియమింపబడిన వారికి ప్రమోషన్లు ఇవ్వకుండా వేధిస్తోందన్నారు. రాష్ట్రంలో ఉన్న 6500 మంది ఎస్‌జిటి కేటగిరి ఉపా ధ్యాయులకు ప్రమోషన్స్‌లో సమన్యాయం చే యాలన్నారు. రాష్ట్రంలో ఎస్జీటి ఉపాధ్యాయు లకు పదోన్నతులు కల్పించి న్యాయంచేయాలని, వారి హక్కులు కాపాడాలన్నారు.

# సామాజిక రిజర్వేషన్లపై స్పష్టమైన విధాన ప్రకటన చేయాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్ (ముషీరాబాద్), జూన్ 25, ప్రభాత వార్త:** పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో సామాజిక రిజర్వేషన్లపై ప్రధాని మోడీ స్పష్టమైన విధాన ప్రకటన చేయా లని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మాజీ ప్రధాని వి.పి. సింగ్ 93వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో మండల్ కమిషన్ సిఫార్సులను మొట్టమొదటి సారిగా అమలుచేసి, ఓబీసీలకు ఉద్యోగరంగంలో 27శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత వీ.పీ.సింగ్‌దేనని గుర్తుచేశారు. వీపీ సింగ్ ఓబీసలకు రిజర్వేషన్లు కల్పిస్తే, ఓబీసీ అని చెప్పుకుంటున్న మోడీ మాత్రం రాజ్యాంగానికి వ్యతిరేకంగా అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్లు పెట్టి బీసీల నోట్లో మట్టి కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టి, జనాభా దామాషా ప్రకారం బీసీలకు 50శాతం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. బీసీలకు తక్షణమే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించక పోతే దేశవ్యాప్తంగా గల్లి నుండి ఢిల్లీ వరకు మరో మహా మండల్ ఉద్యమాన్ని పెద్ద ఎత్తున చేపడతామని హెచ్చరించారు.



మాజీ ప్రధాని విపి సింగ్‌కు నివాళులర్పిస్తున్న బిసి నేతలు

# పాఠశాల విద్య కమిషనర్‌గా శ్రీదేవసేన మరికొంతకాలం కొనసాగింపు

## ఉపాధ్యాయ సంఘాల అభ్యర్థన మేరకు బదలీ నిలుపుదల

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం బదలీ అయిన పాఠశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన మరికొంత కాలంపాటు పాఠశాల విద్య కమిషనర్‌గా బాధ్యతలు కొనసాగించనున్నారు. ఈ నెల 8 నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైంది.
ఈ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 30 వరకు ఈ ప్రక్రియ ముగియనుంది. ఇప్పటికే మల్టీజోన్-1లో పదోన్నతుల ప్రక్రియ ముగియగా.. బదలీల ప్రక్రియ కొనసాగుతోంది. మల్టీజోన్-2లో పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతోంది. ఒకటి, రెండు రోజుల్లో పదోన్నతుల క్రియ ముగియనుంది. ఈ నెలాఖరు వరకు బదలీల ప్రక్రియ కూడా ముగియనుంది. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాలు .. బదలీలు, పదోన్నతుల ప్రక్రియ కొనసాగుతోందని.. ఈ సమయంలో పాఠశాల విద్య కమిషనర్‌ను బదలీపై వెళితే ఇబ్బంది కలుగుతుందని ఉపాధ్యాయ సంఘాలు ముఖ్యమంత్రి కార్యాలయంలో విజ్ఞప్తి చేశాయి. ఈ నేపథ్యంలో సోమవారం పాఠశాల విద్య కమిషనర్ నుంచి బదలీ అయిన శ్రీదేవసేన కళాశాల, సాంకేతిక విద్య కమిషనర్‌గా బదలీ అయినప్పటికీ.. పాఠశాల విద్య కమిషనర్‌గా మరికొంత కాలం కొనసాగే అవకాశం ఉంది. రాష్ట్రంలో 44 మంది ఐఏఎస్‌లను బదలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం జీవో ఆర్‌టీ నంబర్ 876ను జారీ చేశారు. పాఠశాల విద్య కమిషనర్‌గా కొనసాగుతున్న 2008 ఐఏఎస్ బ్యాచ్‌కి చెందిన శ్రీదేవసేనను కళాశాల, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్‌గా బదలీ చేసిన విషయం తెలిసిందే. పాఠశాల విద్య డైరక్టర్‌గా ఇప్పటి వరకు గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్‌గా కొనసాగుతున్న ఈవీ నరసింహారెడ్డిని బదలీ చేశారు. 2017 బ్యాచ్‌కి చెందిన ఐఏఎస్ అధికారి అయిన ఈవీ నరసింహారెడ్డి సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్‌గా, టీజీఈడబ్ల్యూఐడీసీ ఎండీ బాధ్యతలను కొనసాగిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

# వ్యవసాయాభివృద్ధిపై దృష్టి సారించాలి

### ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వ్యవసాయభివృద్ధిపై దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్థిక శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్క స్పష్టం చేశారు. జిడిపి అధికంగా వచ్చే రంగాలపైన కేంద్రీకరించాలన్నారు. సచివాలయంలో మంగళవారం బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో కలిసి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల వారీగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే ఉత్పత్తులు పెరిగి రాష్ట్ర ఖజానాకు, రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందన్నారు. అత్యధిక ఆదాయం సమకూర్చే రంగాలపై చేస్తున్న ఖర్చుల విషయంలో నియంత్రణ అవసరం ఉందని తెలిపారు. రైతు భరోసాపై రాష్ట్ర వ్యాప్తంగా రైతుల నుండి అభిప్రాయ సేకరణ చేయాలన్నారు.

ఇందులో మంత్రులు కూడా పాల్గొంటే మరింత ప్రయోజనాత్మకంగా ఉంటుందని చెప్పారు. వచ్చే సీజనుకు పంటల బీమా టెండర్లపై చర్చించారు. అలాగే ఉమ్మడి జిల్లాల్లోని వ్యవసాయ కళాశాలు, లేని జిల్లాల వివరాలతో పాటు, విత్తనాభివృద్ధి సంస్థ తీరుపై తెలుసుకున్నారు.

రైతు రుణ మాఫీ, బీమా పథకాలకు ఇప్పటి వరకూ చేస్తున్న ఖర్చు, అది వచ్చే రోజుల్లో మరింత పెరిగే అవకాశాలపై సమీక్షించారు. పామాయిల్ సాగులో కేంద్ర, రాష్ట్రాల వాటాలపై చర్చించారు.

**రామగుండంలో 800 మెగావాట్ల ఆధునిక ప్లాంట్**

రామగుండంలో 800 మెగావాట్ల ఆధునిక థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను నిర్మిస్తామని విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడుతూ స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు, విద్యుత్ కొరతను అధికమించేందుకు సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో దీన్ని నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

నిజాం కాలంలో నిర్మించిన చారిత్రాత్మక రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌ను తిరిగి నిర్మిస్తామని స్పష్టం చేశారు. పిట్ హెడ్ ప్లాంట్‌ను సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించేందుకు చర్యలు చేపడతామన్నారు.

## హైదరాబాద్‌లో ఓఎం చారిటీ సంస్థ కార్యాలయాలలో ఇడి సోదాలు

### పేద పిల్లల పేరుతో రూ.300 కోట్ల విరాళాలు స్వాహా

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి ఈడీ సోదాలు కలకలం రేపాయి. విదేశాల నుంచి వచ్చిన విరాళాలు పక్కదారి పట్టించారనే ఆరోపణ లపై ఆపరేషన్ మొబిలిటీ (ఓఎం) అనే చారిటీ సంస్థపై ఈడీ దాడులు నిర్వహించింది. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాలలో ఈ సంస్థకు చెందిన 11 కార్యాల యాలలో ఈడీ అధికారులు ఈ నెల 21, 22 తేదీలలో సోదాలు జరిపినట్లు ఈడీ అధికారులు మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఓఎం సంస్థపై మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఈడీ వెల్లడించింది. అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, అర్జెంటీనా, డెన్మార్క్, జర్మనీ, ఫిన్లాండ్, ఐర్లాండ్, మలే షి యా, నార్వే, బ్రెజిల్, చెక్ రిపబ్లిక్, ఫ్రాన్స్, రొమేని యా, సింగపూర్, స్వీడన్, స్విజ్జర్లాండ్ సహా మొత్తం 16 దేశాల నుంచి ఓఎం సంస్థ చారిటీ పేరిట భారీగా విరాళాలు సేకరించినట్లు ఇడి గుర్తించింది. అనాథలకు, పేద పిల్లలకు ఉచిత విద్యతో పాటు భోజనం అందిస్తామని, పాఠశా లలో మౌలిక వసతులు కల్పిస్తామని విదేశీ ధాతల నుంచి ఈ సంస్థ 300 కోట్ల రూపాయల వరకు విరాళాలను సేకరించిందని ఇడి గుర్తించింది.

## పవర్ కమిషన్‌ను రద్దు చేయండి

### హైకోర్టును ఆశ్రయించిన కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 25:** రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై వేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలని బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు హైకోర్టును ఆశ్రయించారు. ఆ కమిషన్‌ను రద్దు చేయాలని రిట్ పిటీషన్ దాఖలు చేశారు. జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏర్పాటు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని ఆ పిటీషన్‌లో పేర్కొన్నారు. నిబంధనల మేరకే విద్యుత్ కొనుగోలు జరిగిందని పునరుద్ఘాటించారు. జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో కమిషన్ జస్టిస్ నరసింహారెడ్డి, ఎనర్జీ విభాగాలను ప్రతివాదులుగా ఉన్నారు. పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపేందుకు గత మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిషన్ ఇప్పటికే విచారణను ప్రారంభించి తెలంగాణ విద్యుత్ సంస్థలకు చెందిన దాదాపు 25 మంది అధికారులను, మాజీ అధికారులను విచారించింది. కెసిఆర్‌కు కూడా ఈనెల 15లోపు వివరణ ఇవ్వాలంటూ నోటీసులు జారీ చేసింది. దీనిపై స్పందించిన కెసిఆర్ 12 పేజీల లేఖ రాశారు. అందులో కమిషన్‌కు చట్టబద్ధత లేదని, జస్టిస్ నర్సింహారెడ్డి స్వచ్ఛందంగా తప్పుకోవాలని లేఖలో పేర్కొన్నారు. దీనిపై మంగళవారం హైకోర్టును ఆశ్రయించారు.

## కెసిఆర్ హైకోర్టులో ఊరట

### రైల్‌రోకో కేసులో విచారణపై స్టే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 25:** బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. 2011 సంవత్సరలో రైలు రైలు రోకో ఆందోళనలో భాగంగా నమోదైన కేసును కొట్టివేయాలని హైకోర్టును ఆశ్రయిస్తూ... ఆయన పిటీషన్ దాఖలు చేశారు. మంగళవారం విచారణ చేసిన న్యాయస్థానం ఆ కేసు విచారణ జరపకుండా స్టే విధిస్తూ ఆదేశాలు ఇచ్చింది. 2011లో తెలంగాణ ఉద్యమ సమయంలో రైల్‌రోకో ఆందోళనను అప్పటి టిఆర్ఎస్ పార్టీ చేపట్టింది. రైల్ రోకోను తప్పుపడుతూ రైల్వే శాఖ కేసులు పెట్టింది. ఈ కేసులో కెసిఆర్ పేరు కూడా ఉంది, ఈ రైల్ రోకోలో స్వయంగా పాల్గొనలేదని ఇది తప్పుడు కేసు అని ఈ కేసును కట్టివేయాలంటూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటీషన్‌పై విచారణ చేసిన న్యాయమూర్తులు... ఆ కేసు విచారణపై స్టే విధించారు. ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూలై 28వ తేదీకి వాయిదా వేసింది.

### ఫోన్ ట్యాపింగ్‌లో మూడోసారి ఛార్జిషీట్ దాఖలు చేసిన పోలీసులు

#### వివరాలు గోప్యంగా ఉంచాలని కోర్టుకు వినతి

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ ఘటనపై సిటీ పోలీసులు మూడవసారి నాంపల్లి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశా రు. ఇంతకు ముందు రెండుసార్లు ఛార్జిషీట్ దాఖలు చేయగా సాంకేతిక కారణాల వల్ల కోర్టు దీనిని వెనక్కు పంపగా మంగళవారం నాడు అన్ని ఆధారాలతో పక్కాగా మరోమారు కోర్టుకు సమర్పించారు. ఛార్జిషీట్ దాఖలు సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు ఒక వినతి చేస్తూ ఇందులోని వివరాలు గోప్యంగా వుంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిందితులకు తెలియకూడదని కోరారు. రాష్ట్ర పోలీసు శాఖలో దుమారం రేపి, రాజకీయంగా ప్రకంపనలు రేపిన ఫోన్ ట్యాపింగ్‌పై కోర్టులో విచారణ జరిగేందుకు రంగం సిద్ధమయ్యింది. ఈ కేసులో ఇప్ప టి వరకు ఎస్ఐబి నాటి డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్ రావుతో పాటు అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్న, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రా వులు అరెస్టవడం తెలిసిందే. వీరితో పాటు ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్ రావులను కూడా పోలీసులు నిందితులుగా చేర్చడం విదిత మే. వీరిద్దరు అమెరికాలో వుండడంతో వారిని వెనక్కు రప్పించేందుకు మొదట ఎల్ఓసి జారీ చేసినా ఫలితం లేకపోవడంతో రెడ్ కార్నర్ నోటీసు జారీకి ఇంటర్ పోల్ సహాయం తీసుకుంటున్నారు. ఈ కేసులో మొదటి నిందితుడుగా ప్రభాకర్ రావు పేరు వుండడం గమనార్హం.

## కెటిఆర్ తీరు దొంగే దొంగా అన్నట్లుగా ఉంది

### బహిరంగ లేఖపై మంత్రి తుమ్మల కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 25:** గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏనాడూ కూడా చేనేత కార్మికులను పట్టించుకోలేదని, ఫలితంగా వారి బతుకులు బుగ్గిపాలయ్యాయని జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కెటిఆర్ బహిరంగ లేఖపై స్పందించిన మంత్రి గత పదేళ్లలో చేనేత రంగాన్ని అన్ని స్థాయిలో అస్తవ్యస్థం చేసి స్వంత లాభాలకు వాడుకుని ఇప్పుడు లేఖ పేరిట రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందని తప్పుపట్టారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మాజీ మంత్రి కెటిఆర్.. సిఎం రేవంత్‌రెడ్డికి రాసిన లేఖ... దొంగే దొంగా...దొంగా అన్నట్లుగా ఉందంటూ ఆక్షేపించారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేనేత కార్మికుల దీర్ఘకాలిక లబ్దిచేకూరే పథకాల కోసం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మరమగ్గాలు, చేనేత మగ్గాల ఆధునీకరణకు బీసీ సంక్షేమ శాఖ ద్వారా 2024-25 సంవత్సరానికి కేటాయించిన రూ.400 కోట్ల బడ్జెట్ వినియోగించేందుకు సిఎం అంగీకరించారని ప్రకటించారు. టెస్కో ద్వారా వస్త్రాలు కొనుగోలు చేయడానికి ఇచ్చిన ఆదేశాలు ప్రకారం ప్రభుత్వ శాఖల నుంచి సుమారు రూ.255.27 కోట్లు విలువైన అర్డర్లు వస్త్ర సరఫరా కోసం వచ్చాయని తెలిపారు. 2023లో బతుకమ్మ చీరల పథకం కింద టెస్కోకు చెల్లించాల్సిన రూ.351.52 కోట్లు గత ప్రభుత్వం చెల్లించలేదని, తాము వచ్చిన తర్వాత రూ.100 కోట్లు విడుదల చేశామని చెప్పారు. సమగ్రశిక్ష 2023-24 పథకం కింద గత ప్రభుత్వ బకాయి ఉన్న రూ.108 కోట్లు విడుదల చేశామని పేర్కొన్నారు.

## ఒక్కో రాష్ట్ర ఎంపీది ఒక్కో స్టైల్

### విభిన్న నినాదాలతో మారుమోగిన లోక్‌సభ

### మొత్తం 535 ఎంపిలతో ప్రమాణస్వీకారం



**న్యూఢిల్లీ, జూన్ 25:** లోక్‌సభ రెండోరోజు సమావేశాల్లో మిగిలి ఉన్న ఎంపిల ప్రమాణ స్వీకారంతో మొత్తం 535 మంది ఎంపిలచేత ప్రమాణస్వీకారం పూర్తిచేసినట్లయింది. రెండోరోజుప్రమాణంచేసినవారిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్‌యాదవ్, డింపుల్ యాదవ్ బిజెపినేత హేమమాలిని డిఎంకె నేత కనిమొళి, 17వ లోక్‌సభకు స్పీకర్‌గా ఉన్న ఓం బిర్లా తదితరులు ప్రమాణంచేసిన వారిలో ఉన్నారు. సోమమంగళవారాల్లో మొత్తం 535 మంది ఈ ప్రక్రియను పూర్తిచేయగా ఇంకా ఏడుగురు మిగిలి ఉన్నారు. మహారాష్ట్రలోని నందుర్బార్ కాంగ్రెస్ ఎంపి గోవాల్‌కగదా పడావితో రెండోరోజుప్రమాణాలు ప్రారంభించారు. కొంతమంది ప్రతిపక్ష ఎంపిలు రాజ్యాంగప్రతిని చేతబట్టుకుని ప్రమాణంచేసారు. రాహుల్‌గాంధీ జైహింద్ జైసంవిధానం అంటూ నినాదాలుచేసారు. కొందరు ఇతరత్రా వ్యాఖ్యలుచేయగా ప్రొటెం స్పీకర్ వారించారు. రాసిచ్చిన అంశాలుమాత్రమే చదవాలని పలు సందర్భాల్లో గుర్తుచేసారు. ఓంబిర్లాప్రమాణానికివచ్చినపుడు సభకు అధ్యక్షత వహిస్తున్న రాధామోహన్‌సింగ్ లేచి నిలబడి ఆయనకు అభివాదంచేసారు. యుపిలోని నగీనానుంచి ఎన్నికైన ఆజాద్‌సమాజ్‌పార్టీ ఎంపి చంద్రశేఖర్ నినాదాల జాబితా సుదీర్ఘంగా ఉంది. రాజ్యాంగప్రతిని చేతబట్టి జైభీం, జైభారత్, జై సంవిధాన్, జైమండల్, జైజవాన్ జైకిసాన్ అనినినాదాలుచేసారు. ఎన్సీపీ ఎ స్పీ ఎంపి సుప్రియా సూలేప్రమాణం అనంతరంప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్ పాదాలకు నమస్కరించారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీనుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు. డింపుల్ యాదవ్, అక్షయ్ యాదవ్; ఉత్కర్ష్‌వర్మ తదితర ఎస్పీ ఎంపీలు సోషలిజం నినాదాలుచేసారు. పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, ప్రస్తుత అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్‌లను గుర్తుచేసుకున్నారు. యుపిలోని బరేలి ఎంపి ఛత్రపాల్‌సింగ్ గంగ్వార్ హిందూరాష్ట్ర అంటూనినాదాలుచేయడాన్ని ప్రతిపక్ష నేతలు తప్పుపట్టారు.

## పాలసీదారుల ప్రయోజనాలే ముఖ్యం: ఎల్ఐసి

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** పాలసీదారుల ప్రయోజనాలే సంస్థకు ముఖ్యమని ఎల్ఐసీ స్పష్టం చేసింది. పారదర్శకత, ప్రయోజనాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. ఇటీవల కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలపై స్పందించిన ఎల్ఐసీ ఒక ప్రకటన విడుదల చేస్తూ అందులో పాలసీదారులకు కొన్ని సూచనలు చేసింది. ఎల్ఐసీ అందిస్తున్న ఉత్పత్తులు లేదా సేవలతో అనుబంధించబడలేదని స్పష్టం చేసింది. అటువంటి సంస్థల ద్వారా, ఎవరైనా ఎల్ఐసి మాజీ ఉద్యోగులు తదితరులు ఏవైనా ప్రకటనలు చేసినట్లయితే అది వారి వ్యక్తిగతమైనదని తెలిపింది. వాటికి తమ సంస్థకు ఎటువంటి బాధ్యత లేదని వెల్లడించింది. ఎల్ఐసీ పాలసీల విక్రయం, బదిలీ, కేటాయింపులు బీమా చట్టం 1938, సెక్షన్ 38 ప్రకారం ఉంటాయని పేర్కొంది. పాలసీల విక్రయం, బదిలీ, కేటాయింపుపై చర్య తీసుకునేందుకు పాలసీదారుల ప్రయోజనాలకు లోబడి ఉంటాయని తెలియచేసింది. పాలసీదారులందరూ నిర్ణయం తీసుకునే ముందు పూర్తి జాగ్రత్త వహించాలని కోరుతున్నట్లు వెల్లడించింది. పాలసీదారుల ఆర్థిక భద్రత, కుటుంబానికి నష్టం కలిగించే విధానం ఎవరైనా అవలంబిస్తే తమ బ్రాంచ్‌లోని అధికారులతో సంప్రదించాలని ఎల్ఐసీ తెలిపింది.

## గంజాయి మత్తులో యువత పెడదారి

### ఓ యువతిని డ్రగ్స్‌కు బానిసను చేసి గ్యాంగ్‌రేప్ చేసిన ఐదుగురు యువకులు

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్) జూన్ 25, ప్రభాతవార్త:** గంజాయి మత్తులో యువత పెడదారి పడుడుతుంది. ఓ వైపు ప్రభుత్వం గంజాయిని అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇస్తున్నప్పటికి పోలీసులు వాటిని అరికట్టడంలో విఫలం అవుతున్నారు. దానికి నిదర్శనమే తాజాగా జరిగిన ఓ సంఘటన విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్‌కు చెందిన ఓ మహిళ తన 15యేళ్ల కూతురుతో నగరంలోని కాచిగూడ పరిధిలో నివాసం ఉంటూ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తుంది.

ఈ క్రమంలో తన తల్లి పనికి వెళ్ళిన తరువాత తనకు పరిచయం ఉన్న నేరేడ్‌మెట్‌కు చెందిన విజయ్‌కుమార్ (23)తో నిత్యం ఫోన్ చేసి మాట్లాడుతూ ఉండేది. అంతేకాకుండా వారిద్దరి మధ్య మంచి స్నేహం ఏర్పడడంతో విజయ్ ప్రతిరోజు తనను తీసుకొని నేరేడ్‌మెట్ ప్రాంతానికి తీసుకొని వెళ్ళేవాడు. అనంతరం ఆ యువతికి బాలు(25), క్రిష్ణ (25), కిరణ్ (24), విజయ్ (25)లతో పరిచయం చేయించాడు. అప్పటికే ఆ యువకులందరికి గంజాయి తీసుకునే అలవాటు ఉంది. అదే క్రమంలో ఆ యువతికి సైతం గంజాయిని అలవాటు చేయించారు. ఆ తరుణంలోనే ఐదుగురు యువకులు కలసి ఆ యువతిపై పలమార్లు అత్యాచారానికి పాల్పడ్డారు.

కేసు నమోదు చేసకొని దర్యాప్తు ప్రారంభించి నేరేడ్‌మెట్ పోలీసులు మంగళవారం నిందితులను అదుపులోకి తీసుకుంటామని మల్కాజిగిరి డీసిపి పద్మజారెడ్డి తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని డిఫెన్స్ కాలనీ, దినకర్‌నగర్, కాకతీయనగర్, అమ్ముగూడ, సైనిక్‌పురి తదతర ప్రాంతాల్లో గంజాయి మత్తు పదార్థాలు జోరుగా విక్రయిస్తున్నట్లు సమాచారం.

## దివ్యాంగులను మోసం చేసింది కాంగ్రెసే

### జూలై 5లోపు 'చేయూత' ఇవ్వకుంటే తాడోపేడో తేల్చుకుంటాం

### ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** దివ్యాంగులను మోసగించిన చరిత్ర ఈదేశంలోనే ఎక్కడా లేదని కానీ ఆఘనత రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్‌కే దక్కుతుందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు మంగళవారం ఎమ్మార్పీఎస్- వికలాంగుల హక్కుల పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల ఫించన్లపై రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సిఎం కెసిఆర్ ఆయా వర్గాలకు ఫించన్లు ఇవ్వడంతోపాటు వాటిని పెంచి ఆసరా అందించారన్నారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడునెలలు కావస్తుందని, ఇప్పటివరకు ఫించన్లు చెల్లించకపోవడం అత్యంత విచారకరమన్నారు. సొంతగా పనులు చేసుకోలేని దివ్యాంగులను సైతం విస్మరించారని, మానవత్వంలేని వారు మాత్రమే ఇలా చేస్తారని రేవంత్ సర్కార్‌కు మానవత్వం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగ్యారెంటీల్లో చేయూత ఫించన్లు ఒకటని, ప్రభుత్వం ఏర్పడిన మొదటినెల నుంచే చేయూత ఫించన్లు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు.

కెసిఆర్ ప్రభుత్వంలో ఆయా లబ్దిదారులకు ఒకటినుంచి పదోతేది లోపు ఫించన్లు చెల్లించేవారని గుర్తుచేశారు. ఈఏడునెల కాలంలో నెలకు రూ.896కోట్ల చొప్పున సుమారు 6,300కోట్లు చేయూత చెల్లించాల్సి ఉందని పెంచుతామని చెప్పిన ఆపింఛన్లు ఎక్కడికి

## మహేశ్ హత్య కేసులో నలుగురు నిందితుల రిమాండ్

### పరారీలో మరో ఇద్దరు నిందితులు

**ఘట్‌కేసర్, జూన్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో హత్యకు గురైన మాజీ ఎంపిటిసి గడ్డం మహేశ్ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తెలిపారు. ఘట్‌కేసర్‌లో ఈనెల 15న అదృశ్యమైన గడ్డం మహేశ్ ప్రత్యర్థుల చేతుల్లో దారుణ హత్యకు గురయ్యాడు. ఘట్‌కేసర్ అంబేద్కర్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ అలియాస్ చిన్న, కడుపొల్ల ప్రవీణ్‌లు మహేశ్‌పై కక్ష్యతో రియల్‌ఎస్టేట్ కార్యాలయంలో కర్రలతో కొట్టి చంపి కొండాపూర్ సమీపంలోని డంపింగ్‌యార్డులో బొంత తీసి శవాన్ని పాతిపెట్టారు. వారం రోజుల తర్వాత వెలుగులోకి వచ్చిన ఈసంఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించగా ఘట్‌కేసర్ పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేయగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ప్రధాన నిందితుడు శ్రీనివాస్‌కు హతుడు గడ్డం మహేశ్‌కు మద్య ప్లాట్/ఇంటి వివాదం ఉండగా 2019లో ఒక క్రిమినల్ కేసు, సివిల్‌కేసు కూడా శ్రీనివాస్‌పై పెట్టారు. ఈవిషయమై కేసు కోర్టులో విచారణకు రాగా శ్రీనివాస్ తీవ్ర మనస్థాపానికి గురై ఎలాగైనా మహేశ్‌ను అంతం చేయాలని కడుపొల్ల ప్రవీణ్‌తో కలిసి హత్యకు కుట్ర పన్నారు. స్థల వివాదంపై రాజీ కోసం చర్చించుకుందాం ఆఫీస్‌కు రావాలని శ్రీనివాస్ ఈనెల 14న మహేశ్‌కు ఫోన్ చేయగా 15న ఉదయం వస్తానని చెప్పాడు.



మహేశ్ హత్య కేసులో నిందితులు శ్రీనివాస్, ప్రవీణ్, సోహన్, నరేశ్

పథకం ప్రకారం శ్రీనివాస్, ప్రవీణ్‌లు మహేశ్ రాగానే కంట్లో కారం చల్లి కర్రలతో తలపై కొట్టి ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశారు. ఆఫీస్ మూసి వెళ్లిన శ్రీనివాస్, ప్రవీణ్‌లు తిరిగి రాత్రి సమయంలో వచ్చి శవాన్ని పూడ్చిపెట్టాలని నిర్ణయించుకొని శ్రీరాములు, రాజులను సహాయం కోరగా వారు అంగీకరించారు. మహేశ్ శవాన్ని కారులో ఎక్కించి డంపింగ్‌యార్డు వద్దకు తీసుకువెళ్లారు. గుంత తవ్వడానికి జేసీబిని పంపాలని కడుపొల్ల నరేశ్‌ను కోరగా బీహార్‌కు చెందిన డ్రైవర్ సోహాన్‌తో జేసీబీని పంపించారు. శ్రీనివాస్, శ్రీరాములు ఇద్దరు కలిసి బైక్‌పై వెళ్లి జేసీబీ సహాయంతో డంపింగ్‌యార్డులో గుంత తవ్వారు. నలుగురు కలిసి మహేశ్ శవాన్ని గుంతలో వేసి పాతి పెట్టారు. మహేశ్ మిస్సింగ్ కేసులో పోలీసులు సీసీ టీవీ ఫ్యూటేజ్, ఫోన్‌కాల్ డాటా ద్వారా దర్యాప్తు చేపట్టడంతో భయపడి పోయిన శ్రీనివాస్, ప్రవీణ్‌లో మల్కాజ్‌గిరి డిసిపి పద్మజారెడ్డి వద్ద లొంగిపోయి హత్య చేసిన విషయాన్ని తెలిపారు.

## ఆదాయ మార్గాల అన్వేషణ లక్ష్యంగా తెలంగాణ బెస్ట్ రవాణా పాలసీపై అధ్యయనం

### రవాణా శాఖ మంత్రి పొన్నం



**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** తెలంగాణలో అత్యుత్తమ రవాణా పాలసీని అమలు చేసే దిశగా వివిధ రాష్ట్రాలలో అధ్యయనం చేస్తున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆదాయ మార్గాలను పెంచుకోవడానికి ఆయా రాష్ట్రాల్లో ఉపయోగిస్తున్న మార్గాలు అక్కడ అమలవుతున్న వాటిలో మంచి టాక్సేషన్ ఇక్కడ అమలయ్యేలా చూస్తామని పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం హైదరాబాద్‌లో మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రవాణా అధునాతన సాంకేతిక టెక్నాలజి ఉపయోగించుకుని వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న బెస్ట్ పాలసీపై రవాణా శాఖ అధికారుల ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాలలో అధ్యయనం సాగుతోందన్నారు. ముఖ్యంగా కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అమలవుతున్న విధానాలపై నాలుగు బృందాలుగా పర్యటిస్తున్నట్లు తెలిపారు.

## పకడ్బందీగా రైతు భరోసా

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రైతు బంధు తరహాలో ప్రజాధనం వృధా అయిందని, అలా జరగకుండా రైతు భరోసాను పగడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు వీడియో కాన్ఫరెన్స్‌లో మంగళవారం పలువురు రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఎకరానికి 15 వేల రూపాయలకు పెంచడంతో దీన్ని అర్హులైన వారికి మాత్రమే అదేలా పటిష్ట విధానాలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం సాగులోని భూములకు ఇవ్వడం వల్ల దాదాపు 25,670 కోట్ల రూపాయల మేర వృధా అయిందన్నారు. 93 శాతం ఉన్న సన్న, చిన్నకారు రైతులకు ఇచ్చింది 68 శాతం కూడా లేదని వివరించారు. అంతేకాకుండా కౌలు రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

## ఫిట్‌నెస్ లేకుండానే రోడ్లపైకి విద్యాసంస్థల బస్సులు 57 సీజ్

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమై దాదాపు 20 రోజులు గడచినప్పటికీ ఇంకా సరైన ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులు రోడ్లపై తిరుగుతూనే ఉన్నాయి. దీంతో తెలంగాణ రవాణా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై రవాణా శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. మంగళవారం హైదరాబాద్‌లో 17 బస్సులు, రంగారెడ్డి జిల్లాలో 40 పాఠశాలల బస్సులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే సీజ్ చేస్తామనీ, హెచ్చరించిన రవాణా శాఖ అధికారులు పాఠశాలలకు విద్యార్థులను తరలించే ఆటోలు, వ్యాన్లలో సైతం పరిమితికి మించి విద్యార్థులను తరలించొద్దని ఆదేశాలు జారీ చేశారు.

## అక్రిడిటెడ్ జర్నలిస్టుల బస్‌పాస్ గడువు పొడిగింపు

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అక్రిడిటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్ పాస్‌ల గడువును తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) పొడిగించింది. ప్రస్తుత బస్‌పాస్‌ల గడువు ఈనెల 30తో ముగుస్తుంది. తాజాగా సెప్టెంబర్ 30 వరకు మూడు నెలలపాటు జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని పొడిగిస్తూ తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు బస్ పాస్‌ల గడువును మూడు నెలలపాటు టీజీఎస్‌ఆర్టీసీ పొడిగించింది. బుధవారం నుంచి సమీపంలోని బస్ పాస్ సెంటర్లకు నేరుగా వెళ్లి తీసుకునే సదుపాయాన్ని కల్పించింది.

## శంషాబాద్ విమనాశ్రయంలో బంగారం పట్టివేత

**శంషాబాద్ జూన్25,ప్రభాతవార్త :** శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం కస్టమ్స్ అధికారులు అక్రమ బంగారాన్ని గుర్తించారు. అబుదబి నుండి హదరాబాద్-శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన ఓ ప్రయాణికుడు 806 గ్రాముల అక్రమ బంగారాన్ని తన మర్మంగాల్లో దాచుకుని వచ్చాడు. అయితే నిందితుడు బంగారం పొడిగా తయారు చేసి దానిని నల్లటి ఉండల్లో చుట్టి తన మర్మంగాల వద్ద అమర్చుకొని తీసుకుని వచ్చాడు. బంగారాన్ని వెలికి తీయించిన కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## ఆన్‌లైన్ మనీ సర్క్యులేషన్ స్కీమ్ పేరిట ఘరానా మోసం

### రూ.100 కోట్లు డిపాజిట్‌లు సేకరించినట్లు ప్రచారం

### ఒకరిపై పోలీసులు కేసు నమోదు

**నేలకొండపల్లి, జూన్ 25 ప్రభాతవార్త:** ఆన్‌లైన్ మనీ సర్క్యులేషన్ స్కీమ్ పేరిట రూ.100కోట్లకు మోసాలకు పాల్పడిన ఘరానా మోసగాడి ఉదంతం వెలుగులోకి వచ్చింది. అసలుకు రెట్టింపు లబ్ది చేకూరుతుందనే ప్రచారంతో అత్యాశకు గురై మోసపోయిన బాధితులు ఆవేదన చెందుతున్నారు. ఆమాయకులను నమ్మించి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న మంగాపురంతండాకు చెందిన వీరన్న అనే వ్యక్తి పై నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఆన్‌లైన్ మనీ సర్క్యులేషన్ స్కీమ్ పేరిట ఏర్పాటు చేసిన సంస్థ ద్వారా అమాయకులైన లబ్దిదారుల నుంచి దాదాపు రూ.100కోట్ల వరకు వసూళ్ళు చేసినట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. నేలకొండపల్లి మండలంలోని మంగాపురంతండాకు చెందిన వీరన్న అనే వ్యక్తి 2023 జూన్ 18న ఎస్ఎస్‌వి ఆన్‌లైన్ మనీ సర్క్యులేషన్ పేరుతో ఒక సంస్థను ప్రారంభించారు. చెన్నారం గ్రామానికి చెందిన మానుకొండ రామారావు రూ.4.37లక్షలు మేరకు తాను డిపాజిట్ చేసానని, బాగా ఆర్ధికంగా నష్టపోయానని నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో సామవారం రాత్రి ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నేలకొండపల్లి ఎస్సై తోట నాగరాజు తెలిపారు.

## తెలంగాణలో పెరిగిపోతున్న గంజాయి, డ్రగ్స్ వినియోగం

### నియంత్రణకు ప్రజలు సహకరించాలి : కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 25, ప్రభాతవార్త :** డ్రగ్స్ పెనుభూతం మానవాళి మనుగడకు ప్రమాదకారిగా పరిణమిస్తోంది. పెరుగుతున్న విదేశీ సంస్కృతి, పట్టణాల నుంచి పల్లెల వరకు వ్యాపించింది. విదేశీ భాష, వేషధారణతో పాటు డ్రగ్స్ సైతం మన దరికి చేరాయి. ప్రస్తుతం ఎన్నడూ కనని వినని పేర్లు కలిగిని డ్రగ్స్ మార్కెట్‌లోకి వచ్చాయి. డ్రగ్స్‌తో పాటు మందుల తయారీలో వినియోగించే ఔషధ మొక్కగా పిలువబడే గంజాయి కూడా డ్రగ్స్ జాబితాలో చేరింది. మత్తును కలిగించే డ్రగ్స్‌తో ప్రపంచవ్యాప్తంగా 27 కోట్ల మంది బానిసలుగా మారారనీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ జూన్ 26ను మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా వ్యతిరేక దినోత్సవంగా గుర్తించింది.

## బ్యాంక్ ఆఫ్ బరోడాలో నకిలీ బంగారంతో మోసం

### 8 మంది నిందితుల అరెస్ట్

**హుజూర్‌నగర్‌టౌన్, జూన్ 25, ప్రభాతవార్త:** నకిలీ బంగారంతో బ్యాంక్ ఆఫ్ బరోడాలో రూ.53లక్షల 89 వేల రుణం పొందిన 8 మందిని అరెస్ట్ చేసినట్లు సిఐ జి.చరమందరాజు మంగళవారం హుజూర్‌నగర్ సిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. నేరేడుచర్ల మండలం వైకుంఠపురంకు చెందిన కేశవరపు రాజేష్ బంగారు నగిషీ వృత్తి చేస్తూ మిర్యాలగూడలో కొంతకాలం పనిచేసి షాపు స క్రమంగా నడవక, అప్పులు పెరగడంతో అ క్రమమార్గానికి అలవాటు పడ్డాడు. నెల్లూరు, తెనాలిలో నకిలీ బంగారు గొలుసు తయారు చేయించి దానిపై కెడిఎం 916గా దొంగ ముద్ర వేసి గరిడేపల్లి మండలం రాయినిగూడెంలోని బ్యాంక్ ఆఫ్ బరోడాకు చెందిన బంగారు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకు ద్వారా నియమించబడిన బ్యాంక్ అప్రయిజర్ జిల్లేపల్లి నరేందర్‌తో రుణం ఇప్పించేలా ఒప్పందం చేసుకున్నారు. ఇలా రుణం తీసుకునే క్రమంలో భార్య వర్షిత, బంధువులు కొమరపూడి వెంకటచారి, కణితి సాయిరాం, స్నేహితులు అర్రగొర్ల పరుశురాములు, దోనేటి ముఖేష్, మోత్కూరి సూర్యల ద్వారా బ్యాంకులో నకిలీ బంగారాన్ని పెట్టి బ్యాంకు నుండి రూ.53 లక్షల 89 వేలు రుణం మోసం చేసి తీసుకున్నారని తెలిపారు.

# 'విశ్వంభర' సెట్స్‌లో వివి వినాయక్


మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర'. వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తోంది. 'విశ్వంభర'తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి విశ్వంభర టీమ్ అన్నీ క్రాఫ్ట్స్‌లో చాలా కేర్ తీసుకుంటుంది. ప్రస్తుతం అన్నపూర్ణ సెవెన్ ఎకర్స్‌లో వేసిన మ్యాసీవ్ సెట్‌లో షూట్ జరుగుతోంది. ఈ రోజు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వివి వినాయక్ 'విశ్వంభర' సెట్స్‌లోకి వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో ఆయనకున్న ప్రత్యేక అనుబంధాన్ని పంచుకుంటూ కాసేపు మాట్లాడుకున్నారు. చిత్ర



యూనిట్‌కి, డైరెక్టర్ వశిష్టకి ఆల్‌ది బెస్ట్ చెప్పారు. మెగా స్టార్ చిరంజీవి, వశిష్ట వివి వినాయక్ కలిసివున్న ఫోటోని మేకర్స్ షేర్ చేశారు. విశ్వంభరలో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. విశ్వంభర 2025 సంక్రాంతి జనవరి 10న విడుదల కానుంది. తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, త్రిషకృష్ణన్, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వశిష్ట, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, బ్యానర్: యువి క్రియేషన్స్, సంగీతం: ఎంఎం కీరవాణి, డీవోపీ: చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ : ఏఎస్ ప్రకాష్, పీఆర్వో: వంశీ - శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో తదితరులు.

# 'వైజయంతి ఐపిఎస్' ఫస్ట్ గ్లింప్స్ విడుదల

తన కెరీర్‌లో పోషించిన అద్భుతమైన ఇంటెన్స్ క్యారెక్టర్స్‌తో లెడీ సూపర్ స్టార్‌గా పేరుపొందారు విజయశాంతి. చాలాకాలం తర్వాత ఆమె నందమూరి కళ్యాణ్ రామ్ ఎన్‌కెఆర్21 చిత్రానికి సైన్ చేశారు. ఇది చాలా అద్భుతమైన స్క్రిప్ట్. ఇందులో కర్తవ్యం తరహాలో నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. విజయశాంతికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా ఆమె పాత్రను వైజయంతి ఐపిఎస్‌గా పరిచయంచేసారు. ఆమె షెడ్స్‌తో ఖాకీదుస్తుల్లో డాషింగ్‌గా కనిపించారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌తోనే ఆ పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో అర్థమవుతోంది. మేకర్స్ క్యారెక్టర్‌ని పరిచయం చేయడానికి ఒక గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. 'వైజయంతి ఐపీఎస్..తను పట్టు కుంటే పోలీస్ తుపాకికే ధైర్యం వస్తుంది.. వేసు కుంటే యూనిఫాంకే పౌరుషం వస్తుంది.. తానే ఒక యుద్ధం.. నేనే తన సైన్యం..' అంటూ కళ్యాణ్‌రామ్ వాయిస్ ఓవర్‌తో క్యారెక్టర్ ప్రజెంట్ చేయడం అదిరిపోయింది. కళ్యాణ్‌రామ్ వీడియోలో ఫెరోషియస్‌గా కనిపించారు. ప్రదీప్ చిలుకూరి రచన, దర్శకత్వంవహిస్తున్న ఎన్‌కెఆర్21 నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా విడుదలైన ది ఫస్ట్ ఫ్రేమ్ గ్లింప్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. గ్లింప్స్ యాక్షన్‌తో అదరగొట్టింది. కళ్యాణ్ రామ్‌ని కొత్త గెటప్‌లో ప్రజెంట్ చేసింది. ఎన్‌కెఆర్21 అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ బిగ్ స్కేల్‌లో జరుగుతోంది. ఈ చిత్రంలో సోహెల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. టాప్



టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. రామ్ ప్రసాద్ డీవోపీగా పని చేస్తుండగా, అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. శ్రీకాంత్ విస్సా స్క్రీన్‌ప్లే అందిస్తున్న ఈచిత్రానికి తమ్మిరాజు ఎడిటర్. సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు. నటీనటులు: నందమూరి కళ్యాణ్‌రామ్, విజయశాంతి, సోహెల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీవోపీ: రామ్ ప్రసాద్, బ్యానర్స్: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకటయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా.

# జులై 19న 'డార్లింగ్'



ఈ సంవత్సరం ప్రారంభంలో పాన్ ఇండియా సెన్సేషన్ 'హను-మాన్' అందించిన బ్లాక్ బస్టర్ ప్రొడక్షన్ హౌస్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పుడు ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో 'డార్లింగ్' టైటిల్‌తో రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌తో వస్తోంది. నిరంజన్‌రెడ్డి, చైతన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి అశ్విన్‌రామ్ రైటర్, డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు ఈమూవీని థియేటర్లలో విడుదలచేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జులై19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. రోమ్ - కామ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీతో మరో బ్లాక్ బస్టర్‌ని స్కోర్ చేయడంపై మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ప్రస్తుత ట్రెండ్‌లో మోస్ట్ రిలేటేబుల్ కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ చిత్రం రెడీగా వుంది. బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అనన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. నరేష్ రామదురై డీవోపీ వ్యవహరిస్తుండగా, హేమంత్ డైలాగ్స్ అందిస్తున్నారు. లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ ఇ రాఘవ్ చిత్రానికి ఎడిటర్. గాంధీ ప్రొడక్షన్ డిజైనర్. నటీనటులు: ప్రియదర్శి, నభా నటేష్. రచన - దర్శకత్వం: అశ్విన్‌రామ్, నిర్మాతలు: కె నిరంజన్ రెడ్డి, చైతన్య, బ్యానర్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్.

# 'తిరగబడరసామీ' నుంచి రాధాభాయ్ సాంగ్

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ' మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూత్ ఆకట్టుకునే రోమాన్స్‌తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. సెన్సేషనల్ బ్యూటీ మన్నారా చోప్రా ఈ చిత్రంలో ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌తో పాటు ఒక స్పెషల్ సాంగ్‌లో అలరించబోతుంది. తాజాగా మేకర్స్ మన్నారాపై చిత్రీకరించిన రాధాభాయ్ లిరికల్ సాంగ్‌ని విడుదల చేశారు. భోలే షావలి ఈ పాటని క్యాచి మాస్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. భోలే షావలి లిరిక్స్ అందించిన ఈ పాటని శ్రావణ భార్గవి హైలీ ఎనర్జిటిక్‌గా ఆలపించారు. ఈ పాటలో మన్నారా చోప్రా మాస్ డ్యాన్స్ మూవెంట్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి జవహర్ రెడ్డి కెమెరామెన్‌గా పనిచేస్తున్నారు. బస్వా పైడి రెడ్డి ఎడిటర్, రవికుమార్ గుర్రం ఆర్ట్ డైరెక్టర్.



తారాగణం: రాజ్ తరుణ్, మాల్వీ మల్హోత్రా, మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే, రఘుబాబు, జాన్ విజయ్, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి. సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం: ఎఎస్ రవికుమార్ చౌదరి, నిర్మాత: మల్కాపురం శివకుమార్, బ్యానర్: సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా, సంగీతం: జెబి అండ్ భోలే షావలి, డీవోపీ: జవహర్‌రెడ్డి యం. ఎన్, ఎడిటర్: బస్వా పైడిరెడ్డి, ఆర్ట్: రవికుమార్ గుర్రం, ఫైట్స్: పృధ్వీ, కార్తీక్, లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ, శ్రీమణి, పీఆర్వో: వంశీ శేఖర్ తదితరులు.

రిద్ధి కుమార్ నయా లుక్



# 'ఎస్ బాస్' సినిమా షూటింగ్ పూర్తి

ప్రముఖ నిర్మాత, విద్యావేత్త, కె.ఎల్.యూనివర్సిటీ ఛైర్మన్ కొనేరు సత్యనారాయణ సినీరంగంలోనూ రాణిస్తున్నారు. కె స్టూడియోస్ బ్యానర్‌పై 'రాక్షసుడు' 'ఖిలాడి' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన ఆయన ఇప్పుడు తన తదుపరి చిత్రం 'ఎస్ బాస్'ను రూపొందిస్తున్నారు. కాంచన కోనేరు సమర్పణలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. మిస్టరీ థ్రిల్లర్ 'సెవెన్' తర్వాత డైనమిక్ యాక్టర్ హవీష్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. 'నువ్విలా' చిత్రంతో సినీ రంగం ప్రవేశం చేసిన హవీష్, 'రామ్ లీల', 'జీనియస్' వంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే. 'భాగమతి' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు అశోక్ 'ఎస్ బాస్' చిత్రాన్ని తెరకెక్కించారు. ఇది పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లా అన్నీ అంశాలతో రూపొందుతోంది. మంగళవారం హవీష్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఎస్ బాస్ చిత్రం నుంచి హవీష్ స్టైలిష్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. సినిమా షూటింగ్ పూర్తయింది.



# సతీష్ చేసిన ఆరోపణలు నిజమైతే ఇండస్ట్రీ వదిలేస్తా

## జానీ మాస్టర్

నృత్య దర్శకుడిగా మాస్టర్ స్థాయి పాన్ ఇండియా లెవల్ సినిమా వరకు వెళ్లింది. తెలుగుతో పాటు తమిళ, హిందీ సినిమాల్లో పాటలకు ఆయన కొరియోగ్రఫీ చేస్తున్నారు. మరో వైపు తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్ అండ్ డైరెక్టర్ అసోసియేషన్ (టిఎఫ్‌టిడిడిఎ) అధ్యక్షుడిగా డ్యాన్సర్ అభివృద్ధికి పాటుపడుతున్నారు. అయితే.. ఇటీవల సతీష్ అనే డ్యాన్సర్ జానీ మాస్టర్ మీద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతోపాటు ఒక వీడియో విడుదల చేశారు. అందులో పలు ఆరోపణలు చేశారు. అవి నిజమని నిరూపిస్తే తాను ఇండస్ట్రీ వదిలేసి వెళ్లిపోతానని జానీ మాస్టర్ చెప్పారు. ఈ వివాదం పూర్వాపరాలు వెల్లడించానికి అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్ అండ్ డైరెక్టర్స్ అసోసియేషన్ (టిఎఫ్‌టిడిడిఎ) అధ్యక్షుడు జానీ మాస్టర్ మాట్లాడుతూ.. 'ఇక్కడ నేను ఓ పార్టీకి, ఓ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తిగా కాకుండా ఈ అసోసియేషన్ అధ్యక్షుడిగా మాట్లాడుతున్నాను. మా యూనియన్ కోసం ఒక ప్రాంతంలో ఐదు కోట్లతో ఒక ల్యాండ్ తీసుకున్నాం. అది సమస్యల్లో చిక్కుకున్నది. జానీ మాస్టర్ ఉంటే పెద్దలతో మాట్లాడి అది తీసుకు వస్తారని, హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తారని నమ్మి నన్ను ఎన్నుకున్నారు. నేను అధ్యక్షుడు అయి ఆరు నెలలు అవుతోంది. ఈ సమయంలో ఏపీ, తెలంగాణలో ఎన్నికల కోడ్ ఉంది. మధ్యలో రంజాన్ వచ్చింది. ఆ సమయంలో నేను పాటలు వినను. కొరియోగ్రఫీ కూడా చేయను. నెల రోజులు దీక్షలో ఉన్నాను. ఈ ఆరు నెలల్లో హెల్త్ ఇన్సూరెన్స్ గురించి రామ్ చరణ్, ఉపాసనతో మాట్లాడాను. యూనియన్ అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాం. పలు పనులు చేశాం. ఇక, సతీష్ విషయానికి వస్తే.. అయేషా చెప్పినవన్నీ నిజాలు రూల్స్ ప్రకారం కమిటీ కొరియోగ్రాఫర్లతో మాట్లాడి అతడికి లక్ష రూపాయల ఫైన్ విధించారు. మా అసోయేషన్‌లో ఎవరికైనా ఇబ్బంది వస్తే నేను డబ్బులు ఇచ్చాను. ఒకరి పొట్ట కొట్టాలని అనుకోను. సతీష్ గనుక తప్పు అయిందని లెటర్ రాస్తే మొదటి తప్పుగా క్షమించి వదిలేసే వాళ్లం. నేను ఎంటో చూపిస్తానని కొందరిని బెదిరించారు. నాలుగు నెలల్లో కొన్నిపాటలు చేశారు. పైగా నాపై ఆరోపణలు చేశారు. సతీష్ ఒక వీడియో విడుదల చేశారు. అందులో ఒక్కటి నిజమైనా సరే నేను ఇండస్ట్రీ వదిలేసి వెళ్లిపోతా. నాతరఫున తెలంగాణకు ఇబ్బంది రాకూడదు అందుకే ఈ ప్రెస్ మీట్ పెట్టాను అని చెప్పారు.ప్రధాన కార్యదర్శి శ్రీను దేవర మాట్లాడుతూ, మాది 33 ఏళ్ల చరిత్ర ఉన్న అసోసియేషన్ దీనికి కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, బైలాస్ ఉన్నాయి. సంస్థ సభ్యులు ఎవరైన తప్పు చేస్తే ఏంచేయాలనేది బైలాస్ పుస్తకంలో ఉంది. మా సభ్యుడు జీ.సతీష్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా బయటకువెళ్లి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఇంతకుముందు ఈవిధంగా జరిగిందిలేదు. అలీషా మాస్టర్ మాట్లాడుతూ, జనరల్ బాడీ విషయాలను నోటీసు బోర్డులో పెట్టిన తర్వాత ఎవరైనా బయటకు చెప్పాలి. కానీ అతడికి లీక్ చేశాడు. అతని స్టేటస్ జానీకి చూపించాను. ఆయన కమిటీ సభ్యులకు ఫోన్ చేసి తీయమని చెప్పమన్నారు. అప్పుడు అతడు జానీ ఫోన్ చేసి బూతులు తిట్టారు. నా భర్తను తిట్టారని కాదు. ఒక కొరియోగ్రాఫర్, యూనియన్ అధ్యక్షుడిగా తిట్టడం కరెక్ట్ కాదు. సోమరాజు మాట్లాడుతూ, చెన్నై నుంచి మద్రాస్ వచ్చినప్పుడు మేం తక్కువమందితో ఈ అసోయేషన్ స్థాపించాం. ఇందులో సభ్యులు కొందరు ఇండియా స్థాయికి వెళ్లారు. మా సంఘంలో క్రమశిక్షణ ఉందన్నారు.



# ఆగస్టు 15న '35-చిన్న కథ కాదు'

60 ఇయర్స్ సక్సెస్‌ఫుల్ లెగసీ గల సురేష్ ప్రొడక్షన్స్, 2 ఇయర్స్ లాంగ్ గ్యాప్ తర్వాత వారి కొత్త చిత్రం క్లీన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన న్యూఏజ్ ఫ్యామిలీ డ్రామాతో వస్తోంది. సురేష్ ప్రొడక్షన్స్‌తో పాటు ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో రూపొందిన ఈ మూవీనీ నివేదితా థామస్, ప్రియదర్శిని, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమని రైటర్, డైరెక్టర్. ఈ మూవీకి '35-చిన్న కథ కాదు' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. ప్లజెంట్‌గా డిజైన్ చేసిన పోస్టర్ ద్వారా మేకర్స్ టైటిల్‌ని రివిల్ చేశారు. గుడి మెట్లపై కూర్చున్న ఫ్యామిలీని ప్రజెంట్ చేస్తూ క్యారికేచర్‌గా దీన్ని రూపొందించారు. థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్‌టైన్‌మెంట్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా సిద్ధమైంది. బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టడం ఖాయమని మేకర్స్ కాన్ఫిరెంట్‌గా ఉన్నారు. పెళ్లిచూపులు, సమ్మోహనం, అంటే సుందరానికీ తదితర చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించిన వివేక్ సాగర్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. ఆకాశం నీ హద్దురా, అంటే సుందరానికి, సర్ఫిరా, కుమేర తదితర చిత్రాలకు గ్రేట్ విజువల్స్‌తో మంచి పేరు తెచ్చుకున్న నికేత్ బొమ్మి ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌లను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టి.సి ప్రసన్న కుమార్ ఎడిటర్. '35-చిన్న కథ కాదు' మూవీ తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది.



నటీనటులు : నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్. రచన, దర్శకత్వం: నంద కిషోర్ ఈ మాని, నిర్మాతలు: రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి, బ్యానర్: సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్, సంగీతం: వివేక్ సాగర్, డీవోపీ: నికేత్ బొమ్మి, ఎడిటర్: టిసి ప్రసన్న, డైలాగ్స్: నంద కిషోర్ ఈ మాని, ప్రశాంత్ విఘ్నేష్ అమరావతి, ప్రొడక్షన్ డిజైనర్, లతా నాయుడు, పబ్లిసిటీ డిజైనర్: శక్తి గ్రాఫిసస్ట, అనీష్ పెంటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్ సౌమిత్రి, క్రియేటివ్ ప్రొడ్యూసర్: శివాని దోభాల్.

# ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్' గ్రాండ్ రిలీజ్

ఎన్నో సక్సెస్ ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న చిత్రం 'ఆయ్'. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కె. మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. డిఫరెంట్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'ఆయ్' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలు సూపర్బ్ రెస్పాన్స్‌ను రాబట్టుకున్నాయి. సోషల్ మీడియా రీల్స్, షార్ట్స్ రూపంలో తెగ వైరల్ అయ్యాయి. దీంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పాడ్డాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫన్ ఎంటర్ టైనర్ ఆయ్ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15 విడుదల చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది. ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్'ను విడుదల చేయడానికి ఇండిపెండెన్స్ డే ఫర్‌ఫెక్ట్ డేట్. ఎందుకంటే ఆగస్ట్ 15న గురువారం, తర్వాత రోజు నుంచి వీకెండ్ ప్రారంభం అవుతుంది. ఇక సోమవారం రోజున రక్షా బంధన్ కావున ఆ రోజు కూడా కలిసొస్తుంది. ఆయ్ సినిమా నుంచి ఇప్పటికే క్యారెక్టర్ టీజర్, పాటలను మేకర్స్ విడుదల చేశారు. రెగ్యులర్‌గా మూవీ అప్‌డేట్స్‌ను ఇస్తున్నారు. గోదావరి బ్యాక్‌డ్రాప్‌తో ఆయ్ సినిమా రూపొందింది. ఈ ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో నార్నే నితిన్ ప్రేక్షలను ఆకట్టుకుంటారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాను ప్రేక్షకులకు అందించడానికి మంచి టీమ్ కూడా చేతులు కలిపింది. ఏస్ ప్రొడ్యూసర్ అల్లూ అరవింద్ సమర్పణలో రూపొందుతోన్న ఈ సినిమాకు కిరణ్‌కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా, సమీర్ కళ్యాణి సినిమాటోగ్రాఫర్‌గా రామ్ మిర్యాల సంగీత దర్శకుడిగా వర్క్ చేశారు. జిఎ2 పిక్చర్స్: ఎస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, డైనమిక్ యంగ్ ప్రొడ్యూసర్ బన్నీవాస్ కలయికలో జిఎ2 పిక్చర్స్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలను అందిస్తూ వస్తున్నారు. భలే భలే మగాడివోయ్, గీతా గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ వంటి హిట్ చిత్రాలు ఈ బ్యానర్‌లో రూపొందాయి.



నటీనటులు: నార్నేనితిన్, నయన్ సారిక తదితరులు. సాంకేతిక వర్గం: బ్యానర్ - జిఎ2 పిక్చర్స్, సమర్పణ - అల్లు అరవింద్, నిర్మాతలు - బన్నీవాస్, విద్యా కొప్పినీడి, డైరెక్టర్ - అంజి కె.మణిపుత్ర, సహ నిర్మాతలు - భాను ప్రతాప్, రియాజ్ చౌదరి, సినిమాటోగ్రఫీ - సమీర్ కళ్యాణి, సంగీతం - రామ్ మిర్యాల, ఎడిటర్ - కోదాడి పవన్ కళ్యాణ్, ఆర్ట్ డైరెక్టర్ - కిరణ్ కుమార్ మన్నె, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - అజయ్ గద్దె, కాస్ట్యూమ్స్ - సుష్మిత, శిల్ప, కో డైరెక్టర్ - రామ నరేష్ నున్న, పి.ఆర్.ఒ - వంశీ కాకా, మార్కెటింగ్ -విష్ణు తేజ్ పుట్ట, పోస్టర్స్ - అనిల్, భాను తదితరులు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. ప్రస్తుతం ఎవరినోట విన్నా ఇదేమాట. ఇది సామాన్యుల్ని ఎలా ప్రభావితం చేసింది. దానివల్ల ఎవరికి నష్టం జరుగుతుంది. వంటివాటిని పరిశోధించి 'కోడ్ డిపెండెంట్ అనే పుస్తకం రాశారు **మధుమితా ముర్గియా.** తాజాగా ఇది నాన్ ఫిక్షన్ కేటగిరీలో విమెన్స్ ప్రైజ్‌కు షార్ట్‌లిస్ట్ అయింది. మనం ఎక్కడకు వెళ్తున్నాం, వస్తున్నాం.. లాంటి ఎన్నో విషయాలు మన స్నేహితులైనా కనిపెట్టలేరేమో కానీ ఏఐ కనిపెడుతుంది. అసలు ఇప్పుడది పెద్ద విషయం కూడా కాదు.




# ఎఐ టార్గెట్ వాళ్లేనా ?

ఎందుకంటే ఆ వివరాలన్నీ చెప్పే కంపెనీలు కూడా ఉన్నాయట. అదెలానో తెలుసు కోవాలనుకున్నారు. జర్నలిస్ట్ మధుమితా. కొన్ని షాడో కంపెనీలు మన ఆన్‌లైన్ డేటాను కలెక్ట్ చేసి, ఆ ప్రొఫైల్స్‌ను అమ్ముకుంటాయని తెలుసుకుంది. దాన్ని పరీక్షించడం కోసం ఆమె ఒక యాడ్‌టెక్ స్టార్టప్‌ను సంప్రదించింది. ఆమె వెబ్‌బ్రౌజర్ నుంచి తన గురించి సేకరించిన సమాచారాన్ని డీకోడ్ చేయమని అడిగింది. తీరా వారు పంపిన సమాచారం చూసి ఆశ్చర్యపోయింది. అందులో ఆమె పనిచేసిన చోటు, నివసించిన ప్రాంతం, గత ఏడాది ఆమె తీసుకున్న సెలవులు, డబ్బు ఎలా ఖర్చుచేసింది. తన అభిప్రాయాలు, రాజకీయ ఆసక్తులు, అలవాట్లు, వ్యక్తిత్వం.. ఇలా ఎంతో సమాచారం కనిపించింది. ఆ తర్వాత దీనిపై ఏళ్లపాటు పరిశోధించి. తన పుస్తకం కోడ్ డిపెండెంట్ లివింగ్ ఇన్ ద షాడో ఆఫ్ ఏఐ ద్వారా అనేక విషయాలు వెల్లడించింది. ఏఐ వల్ల సాధారణ ప్రజల జీవితాలు ఎలా ప్రభావితమవున్నాయో ఈ పుస్తకంలో వివరించింది. కెన్యాలోని డేటా లేబర్ల (డేటా సెట్‌లను ట్యాగింగ్, లేబులింగ్ చేస్తూ ఏఐ సాఫ్ట్‌వేర్‌కు ఉపయోగ పడేవాళ్లు) జీవితాలు దీనివల్ల ఎలా ప్రభావిత మయ్యాయి? ఫేషియల్ రికగ్నిషన్ లేదా క్రిమినల్ జస్టిస్ ప్రిడిక్షన్ అల్గారిథమ్‌లో లోపాలు.. వంటివాటిపై పరిశోధించింది. ఇలాంటి వాటికి మహిళలు, నల్లజాతీయులు, వలసదారులు, మైనారిటీలు, పేదవాళ్లే ఎక్కువగా బాధితులయ్యారట. సాంకేతికంగా ఏఐ ఎలా లోపభూయిష్టంగా ఉంటుందనే దాని గురించీ చర్చించింది. ప్రస్తుతం ఫైనాన్షియల్ టైమ్స్ ఏఐ ఎడిటర్‌గా పనిచేస్తోందీమె. □

# పేద పిల్లల కోసం 'డయాబెస్టీస్'



సంపన్న కుటుంబంలో పుట్టింది. చదువుల్లో ఆటల్లో ఫస్టే ఉండేది. కానీ చిన్నియవసులోనే టైప్-1 చక్కెర వ్యాధి వచ్చింది. అది మొదలు.. ఇన్సులిన్ పంపూ ఒంట్లో భాగంగా మారింది. దాన్ని వెంటేసుకుని తిరగడం ఎంతో కష్టమయ్యేది. కానీ తప్పలేదు. అన్నీ ఉన్న తనే ఈ వ్యాధితో ఇంత ఇబ్బంది పడుతోంటే పేద పిల్లల స్థితి ఏమిటీ అని ఆలోచించింది. ఫలితమే 'డయాబెస్టీస్ ఫౌండేషన్' పెరిగి పెద్దయ్యి కొరియోగ్రాఫర్‌గా రచయితగా రాణిస్తోన్న ఆ అమ్మాయి. ప్రముఖ బిలియర్డ్స్ ఆటగాడు గీత్‌సేథీ కూతురు **జాజ్‌సేథీ !**



మాది అహ్మదాబాద్. నాన్న బిలియర్డ్స్ క్రీడాకారుడైతే, అమ్మ కిరణ్‌బీర్ విద్యావేత్త. వాళ్ల స్ఫూర్తితో నేను అన్నింటా ముందుండేదాన్ని. అప్పుడు నా వయసు పదమూడు. ఓసారి స్కూల్లో ఫేట్‌బాల్ టోర్నమెంట్‌కి సిద్ధమవుతుంటే.. ఒక వారంలోనే ఏడు కిలోలు తగ్గా. అమ్మానాన్న భయపడి వైద్య పరీక్షలు చేయిస్తే.. టైప్ 1డి అని తెలిసింది. అది వినగానే వాళ్లు కుప్పకూలిపోయారు. నేనూ ఆందోళన చెందా. రోగనిరోధక వ్యవస్థలో తలెత్తే లోపాలూ.. జన్యులోపం.. కారణమేదయినా ఒకసారి ఈ వ్యాధి వస్తే అనుక్షణ గ్లూకోజ్ మానిటరింగ్ ఉండాల్సిలందే. అది చూసుకుంటూ ఇన్సులిన్‌ను అందించాలి. నా శరీరంలో మారే గ్లూకోజు స్థాయులను గుర్తించడానికీ, ఇన్సులిన్ డెలివరీని క్రమబద్ధీకరించడానికీ నాకు అనుసంధానంగా ఇన్సులిన్ పంప్, సిజిఎం (కంగిన్యూస్ గ్లూకోజ్ మానిటర్) ఏర్పాటుచేశారు. హస్పటల్‌కి వెళ్లినప్పుడు ఈ వ్యాధితో బాధపడే పేద పిల్లలూ వచ్చేవారు. వీటి ఖరీదు ఎక్కువ కావడంతో వాళ్లకి ఇవి అందుబాటులో ఉండేవి కాదు. అప్పుడే అనిపించింది. పెద్దయ్యాక వాళ్లకోసం ఏమైనా చేయాలని.

**అలా మొదలైంది.....** ముందు 'పెప్పీ' యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించి. ఈ సమస్య ఉన్న వారందరినీ ఒక కమ్యూనిటీగా ఏర్పాటుచేశా. ప్రస్తుతం ఇందులో ఏడు లక్షలమందికి పైగా ఉన్నారు. అయితే ఈ సమస్యతో బాధపడుతోన్న వాళ్లలో లక్షలాది మంది చిన్నవయసులోనే చనిపోయారు. ఎందుకంటే ఇన్సులిన్ చికిత్స ఖరీదుతో కూడుకున్నది. పైగా గ్రామాల్లో వైద్యులు సకాలంలో గుర్తించపోవడం కూడా ఈ మరణాలకు కారణమే. అందుకే 2018లో 'డయాబెస్టీస్' ఫౌండేషన్ స్థాపించి బాధితులందరినీ ఒకచోట సమావేశపరిచి తమ అనుభవాలను ఎదుటివారితో పంచుకునేలా చేశా. తమలాగే మరెందరో ఉన్నారనే అవగాహన కలిగించడంతోపాటు అందిరిలానే తామూ జీవించొచ్చు అని తెలుసుకునేలా చేయగలిగా. దాంతో వాళ్లలో ఆత్మస్థైర్యం పెరిగింది. మా ఫౌండేషన్ నిర్వహిస్తున్న బ్యాక్ టు బేసిక్స్ (బి2బి) కార్యక్రమం ద్వారా రోగుల్లో అపోహల్ని పోగొడతాం. నిపుణుల ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పిస్తాం. డి-టూర్ పేరుతో పాఠశాలలు, కళాశాలలు, కార్పొరేట్ కార్యాలయాల్లోనూ అవగాహన కలిగిస్తున్నాం. ఫార్మా ఇండస్ట్రీతో కలిసి ఈ సమస్య ఉన్న నిరుపేద పిల్లలకు వెయ్యిమందికి పైగా ఉచితంగా ఇన్సులిన్, టెస్ట్ స్ట్రిప్స్ అందించాం. దయాబెటిస్ ఉన్న పేద పిల్లల తల్లుల కోసం 'మిష్టి' ప్రాజెక్టు ప్రారంభించి ఎన్జీవోల ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం. తద్వారా వారి పిల్లలకు స్వయంగా చికిత్స చేయించుకునే ఆర్థికస్థోమతనీ కల్పిస్తున్నాం. అని చెబుతోన్న జాజ్‌సేథీ.. దేశంలోనే 'డూ ఇట్ యువర్ సెల్ఫ్ ఆర్టిఫిషియల్ పాంక్రియాస్ (డిఐవైఎపి)'ను తొలిగా అమర్చుకున్న దీశాలి కూడా. □

**లోకంగా బతికేస్తారు కొందరు అమ్మలు. వారికోసం ఇష్టాలు, కెరియర్ వదిలిపెడతారు. అలాంటివారికి పిల్లలకు దూరంగా బతకడం ఎంత కష్టం? దీన్నే 'ఎమ్టీ నెస్ట్ సిండ్రోమ్'గా చెబుతున్నారు నిపుణులు.**

# అమ్మ ఇల్లు, మనసు ఖాళీ !

పిల్లలకు టిఫిన్, పుస్తకాలు గుర్తుచేయడం, సమయానికి స్కూలు, కాలేజీకి పంపడం.. వాళ్లలా అడుగు బయటపెట్టగానే వారి తాలూకూ పుస్తకాలు, దుస్తులు సర్దడం..తిరిగి సాయంత్రానికి స్నాక్స్, భోజనం సిద్ధం చేయడం..క్షణం తీరిక లేదన్నట్టుగా సాగుతుంది అమ్మల జీవితం. ఒక్కసారిగా పిల్లలు భవిష్యత్తు నిర్మించుకోవడానికని ఆమెకు దూరమయ్యాక బోలెడు ప్రశ్నలు వేధించడం మొదలుపెడతాయి. ఉరుకులు పరుగులుండవు. ఇల్లంతా బోసిగా కనిపిస్తుంది. సరిగా తిన్నారో లేదో! ఏమైనా ఇబ్బంది పడుతున్నారేమో! సురక్షితంగా చేరుకున్నారో లేదో.. ఇలా అనుకుంటూ భయపడటమే కాదు.. ఏడ్చేస్తుంటారు కూడా. ఇవన్నీ ఎమ్టీనెస్ట్ సిండ్రోమ్ లక్షణాలేనట. ఒంటరి తల్లులు, ఏకైక సంతానం ఉన్నవారు దీని బారిన పడుతున్నారట. అలాగని పిల్లలను భవిష్యత్తును నిర్మించుకోకుండా ఆపలేం కదా! ఈ ఆలోచనలతో నిండిపోతే మానసిక సమస్యలు ఎదురవుతాయి. దాన్నుంచి బయటపడటానికి.. కొత్త వ్యాపకాలు, అలవాట్లను ఏర్పరచుకోమంటున్నారు నిపుణులు. వాటిలో పడి, ఈ బాధనుంచి బయట పడతారట. ఇంకా పిల్లలతో ఫోన్, వీడియో కాల్స్ మాట్లాడటం, వీలున్నప్పుడల్లా సర్‌ప్రైజ్‌లిస్తూ కలిసొచ్చినా మంచిదే. ఇంకా చేయాలనుకుని పక్కన పడేసిన పనులపై దృష్టి పెట్టినా.. ఈ ఖాళీ భావన దూరమవుతుంది. మిమ్మల్ని మీరు కొత్తగా పరిచయం చేసుకునే వీలుంటుంది. □



## చెలి చిట్కా

కాకరకాయరసం రోజూ ఒకచెంచా సేవించటం వలన చర్మం నున్నగా వుండి మొటిమలు రాకుండా అరికడు తుంది. □

# జింక్ లోపం ఉంటే ..




జింక్ అనేది ఒక ట్రేస్ ఎలిమెంట్. ఇది చాలా ముఖ్యమైంది. థైరాయిడ్ గ్రంథి పనితీరులో క్రోమియం, జింక్, సెలీనియం వంటి మినరల్స్ ప్రధాన పాత్ర పోషిస్తుంటాయి. సాధారణంగా జింక్ స్థాయి 70 ఎంసిం/డిఎల్ నుంచి ఎంసిం/డిఎల్ వరకు ఉండాలి. జింక్ స్థాయి తక్కువగా ఉన్నప్పుడు జుట్టు రాలిపోవడం, చర్మం పొడిబారడం, తొందరగా అలసిపోవడం, నిద్ర ఎక్కువగా రావడం, బద్ధకం, చిరాకు వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. థైరాయిడ్ లక్షణాలు కూడా దాదాపు ఇదేవిధంగా ఉంటాయి. జింక్ లోపం ఉన్నవారు దానిని భర్తీ చేసుకోవడానికి జింక్ ఉన్న మల్టీ విటమిన్ మాత్రలు తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఇతర విటమిన్ల లోపం ఏదైనా ఉందా. అనేది కూడా చెక్ చేసుకోవడం మంచిది. ముఖ్యంగా క్రోమియం, సెలీనియం, బి 12, బి 1, విటమిన్ సి, విటమిన్ డి-3 కూడా చెక్‌చేయించుకోవాలి. ఒక్కో విటమిన్ లోపం ఉన్నప్పుడు ఒక్కో సమస్య ఉంటుంది. ఉదాహరణకు బి 12 తక్కువైతే తిమ్మిర్లు, బి 1 లోపిస్తే మతిమరుపు వంటి సమస్యలు వస్తుంటాయి. కాబట్టి, మీకు ఏయే విటమిన్ల లోపం ఎక్కువగా ఉందో వాటిని భర్తీ చేసే మల్టీ విటమిన్ మాత్రలను వైద్యుని సలహాతో ప్రతి రోజూ వేసుకుంటే సమస్య నుంచి బయటపడచ్చు. అలాగే ఆయా పోషకాలు అధికంగా లభించే పదార్థాలను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. □

# మొటిమల్ని తగ్గించే జామాకు..



**పర్యావరణ కాలుష్యం, మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ముఖంపై గీతలు, నల్లమచ్చలు ఏర్పడుతున్నాయి. వీటిని దూరం చేయడంలో జామాకు బాగా పనిచేస్తుంది.**

- జామాకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమల్ని తగ్గించడంలో సాయపడతాయి. ఇందుకు గుప్పెడు జామాకుల్ని తీసుకుని మిక్సీ పట్టుకోవాలి. రసం తీసి దానికి రెండు చెంచాల ఆవుపాలు కలిపి ముఖానికి పట్టించాలి. ఇది సెబమ్ ఉత్పత్తినే కాదు, మొటిమలతో వచ్చే వాపునీ తగ్గిస్తుంది.
- గంటల తరబడి కంప్యూటర్ల ముందు కూర్చున్న వారిలో నీలికాంతి వల్ల ముఖంపై పిగ్మెంటేషన్ ఏర్పడుతుంది. నల్లగా మారుతుంది. ఆ నలుపు తగ్గాలంటే నాలుగు జామాకుల్ని ఒక గిన్నెనీటిలో వేసి మరిగించాలి. ఆ నీటితో ముఖాన్ని కడిగితే సరి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే చర్మం కాంతిమంతంగా కనిపిస్తుంది. □

# బంధాన్ని సమన్వయం చేయాలి

**ఒక అమ్మాయికి ప్రేమించే భర్త దొరికాడు. అయితే కొన్నిసార్లు అనుకోకుండా ఒత్తిడికి గురై. ఆ ప్రభావాన్ని భర్తపై చూపిస్తుంది.**

దీనికి వ్యక్తిగత మానసికారోగ్యం కాపాడుకోవాలంటున్నారు నిపుణులు జీవితంలో బంధాలను పెంపొందించుకుంటూ ఆరోగ్యకరమైన మానిసికస్థితిని కొనసాగించడం ఓ సవాల్. మనసులో కలిగే ఆలోచనలు, అనుభూతులు, భావోద్వేగాలు మన ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. దీనిని అధిగమించాలంటే మనసు ఎప్పుడు ఎందుకు ట్రిగ్గర్ అవుతుందో స్వయంగా గుర్తించాలి. ఒత్తిడి, ఆందోళనసహా నిరాశ కలిగేటప్పుడు ఆ సంకేతాలను కనిపెట్టి నివారించాలి.



**ఆరోగ్యకరంగా...** ఆరోగ్య కరమైన జీవనశైలిని పాటించాలి. వ్యాయామం, సమతులాహారం, తగినంత నిద్ర మానిసికా రోగ్యాన్ని పెంపొందిస్తాయి. వ్యాయా మం ద్వారా విడుదలయ్యే ఎండార్ఫిన్‌లు సహజ మూడ్ లిఫ్టర్స్‌గా పని చేస్తాయి. అలాగే పోషకాహారం మెదడును ఆరోగ్యంగా, ధాన్యం, యోగావంటివి భావోద్వేగాలను అదుపులో ఉంచుతాయి. అలాగే మానసికా రోగ్యానికి సంబంధించి భాగస్వామితో పంచు కుని సాయాన్ని కోరాలి. దంపతులిద్దరూ కలిసి నాణ్యమైన సమయాన్ని గడపాలి. ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునే

# ఈ బుట్టని మడతపెట్టొచ్చు..

**సాధారణంగా డీప్‌ఫ్రై లాంటివి చేయాల్సి వచ్చినప్పుడు ఒక్కోసారి ఆహార పదార్థాలు** విడిపోయి నూనెంతా పాడవుతుంటుంది. అలాకాకుండా ఉండాలా? అయితే, ఈ డీప్ ఫ్రై



బాస్కెట్‌ను తెచ్చేసుకోండి. దీంతో ఫ్రెంచ్ ఫ్రైస్, చికెన్ ఫ్రై.. లాంటివి చేసుకోవచ్చు. అంతేకాదు, కూరగాయలను ఉడికించుకోవాల్సి వస్తే, ఇది స్టీమర్‌లానూ పనిచేస్తుంది. పని అయ్యాక, డిటర్జెంట్‌తో శుభ్రపరుచుకుని, మెత్తని క్లాత్‌తో తుడిచేస్తే సరి. పైగా ఇది ఫోల్డబుల్ ఫ్రైయర్ కాబట్టి, భద్రపరచాలంటే ఎక్కువ చోటూ అవసరం లేదు. మడతపెట్టేసి కబోర్డులో చిన్న స్థలంలో కూడా పెట్టుకోవచ్చు. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేసిన ఇది ఎక్కువకాలం మన్నుతుంది కూడా. □

# ఈ మచ్చలు పోవాలంటే..



ఇష్టమున్నా లేకున్నా కొంతమందికి కళ్లద్దాలు వాడక తప్పదు. అయితే అదేపనిగా కళ్లజోడు పెట్టుకవోడం వల్ల కొంతమందికి ముక్కుమీద మచ్చలుపడుతుంటాయి. మరి వీటిని ఎలా తగ్గించుకోవాలి చూద్దాం..

**కలబందతో...** అందుబాటులో ఉండే సహజమైన పదార్థాల్లో కలబంద కూడా ఒకటి. కళ్లద్దాల వల్ల ముక్కు మీద ఏర్పడే మచ్చలను తగ్గించడానికి కూడా ఇది బాగా



ఉపయోగపడుతుంది. కలబంద రసం లేదా అందులో ఉండే జిగురు లాంటి పదార్థాన్ని (జెల్) తీసుకుని మచ్చలు ఉన్న చోట అప్లై చేయాలి. ఇది సమస్య నుంచి తొందరగా ఉపశమనాన్ని ఇస్తుంది.

**కీరాదోసతో..** ఫేషియల్స్ వేసుకున్నప్పుడు కళ్ల విశ్రాంతి పొందడానికి, చల్లగా ఉండటానికి కళ్లపైన కీరాదోస



ముక్కలు పెడతాం అయితే ఇదే కీరా వల్ల ముక్కు మీద ఏర్పడే మచ్చలు కూడా తగ్గుతాయి. ఎలాగంటే కీరాదోస ముక్కతో మచ్చలు ఉన్న చోట రుద్దుకోవచ్చు లేదా కీరా రసానికి బంగాళాదుంప, టమాటా రసం కలిపి ఈ మిశ్రమాన్ని మచ్చలు ఉన్న చోట రాయాలి. బాగా ఆరనిచ్చి తర్వాత చల్ల నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

**ఇవి కూడా..** నారింజ తొక్కల పొడి, పాలు పెరుగు, బంగాళాదుంప టమాటా.. ఇలాంటి పదార్థాలను ఉపయోగించి మచ్చలు తగ్గించుకోవడానికి ప్రయత్నించవచ్చు.

- అలాగే సబ్బు, గోరు వెచ్చటి నీరు ఉపయోగించి కల్లద్దాలను శుభ్రపరచాలి. లేదంటే కళ్లద్దాలపూ ఏర్పడే బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం కంటి చుట్టు చర్మం నల్లగా మారిపోవడం, మచ్చలు ఏర్పడటం జరుగుతుంది.
- అలాగే నోజూ తగిననిన నీళ్లు తాగుతుంటే రక్త ప్రసరణ బాగుంటుంది.
- కళ్లద్దాలతో ఎక్కువగా అవసరం లేనప్పుడు వాటిని తీసేస్తూ ఉండాలి. □

# విజయం

**ప్రతివ్యక్తి తాను తలపెట్టే** పని విజయవంతం కావాలనే సంకల్పం చేసుకుని మొదలు పెడతాడు. కానీ విజయం అనేది అంగట్లో లభించే వస్తువుకాదు. విజయం వెనుక, శ్రమ, కృషి, పట్టుదల, ఓర్పు అంతిమంగా అదృష్టం కలిస్తే విజయం సాధించగలం ఎంతో శ్రమకోర్చి మానసిక దృఢత్వంతో ప్రతీ అడుగు పద్ధతి ప్రకారం వేస్తే విజయం తనంతట తానుగా వరిస్తుంది. అపజయాలకి బయటపడకుండా, విజయసాధన మార్గాలు అన్వేషించాలి. ఈ గమనంలో అపజయాలు కలిగిన నిరుత్సాహ పడకుండా మరల మరల ప్రయత్నించాలి. ముందు మనం చేసే పనిపై అవగాహన ఉండాలి. లక్ష్యం సరైనదై ఉండాలి. ప్రణాళిక ప్రకారం సాగుతూ ఎదురయ్యే సవాళ్లను కూడా అంచనా వేసుకోవాలి. సంకల్ప బలం పెంచుకోవాలి. మహాభారత యుద్ధంలో అర్జునుడు ధనుర్బాలను జారవిడచి వెనుకంజ వేసినపుడు శ్రీ కృష్ణుడు గీతా బోధన చేసే ధైర్యం కలిగించి యుద్ధంలో విజయం సంప్రాప్తించేలా చేసిన విషయం మనం తెలుసుకున్నాం. ఆ సమయంలో మార్గనిర్దేశం చేసి అర్జుననుకు విజయమార్గం చూపాడు. అమృతభాండమునకు క్షీరసాగరమథనము జరుగు సందర్భంలో దేవతలు ముందుగా వచ్చిన ఆశ్వము గజము వంటి వాటికి విసుగు చెందలేదు. తరువాత వచ్చిన రత్న లాభములకు తృప్తి చెంది విరమించలేదు. తుదకు అమృత భాండము లభించువరకూ వస్తున్న చంద్రుడు, రంభ, ఊర్వశి, మేనక, కామధేనువు, కల్పవృక్షం, పారిజాత వృక్షం, కౌస్తుభమణి, శంఖు చక్రాలు, మొదలైన అపురూపమైన వాటితో సంతృప్తి పడి లక్ష్యం మార్చు కోలేదు. అమృతం లభించు వరకూ కృషి చేసి విజయం చేపట్టారు. న్యాయ మార్గం వీడక, సత్బుద్ధితో ఎవరైతే గమనం సాగిస్తారో వారికి విజయము తధ్యము. మరొక ఉదాహరణగా శ్రీరామచంద్రుడు సీతమ్మ వారిని తిరిగి పొందటానికి పడిన కష్టాలు, హనుమంతుడు సీతమ్మ ఆచూకీ కనుగొనుటకు చేసిన కృషి, శ్రమ వానరులు వారధి బంధన చేయుటలో పడిన భక్తి పూర్వక సేవ, వారి పరిశ్రమ అంతిమంగా విజయానికి దగ్గరచేసింది. ధర్మ మార్గమును వీడక పాండవులు వనవాసకాలములోనూ, అజ్ఞాతవాసకాలంలోను పడిన కష్టం వెనుక వారికి విజయలక్ష్మి ధరించిన విషయం మనం గమనించవచ్చు. ధర్మపోరాటానికి జయభేరి మ్రోగుతుంది. విద్యార్థులు చదువు విషయంలో వారు నిర్దేశించుకున్న లక్ష్యం కొరకు నిరంతరం ప్రయత్నం చేస్తూ గమ్యం చేరుకోవాలి. ఫలితాలపై ఆకస్మిక నిర్ణయాలు జీవితానికి భంగం కాకూడదు. సహనముతో సమన్వయంతో జీవితాన్ని చక్క దిద్దుకోవాలి. మనకు స్వాతంత్య్రం అందించిన మహాత్ముడు పడిన శ్రమ ఉద్యమస్ఫూర్తి మరువరానిది. క్రియాశీల కార్యక్రమాలతో, భారతీయులందరినీ ఐక్యమత్యంతో కలిపి ఒక త్రాటిపైకి తెచ్చి, కర్మ సిద్ధాంతాన్ని, ఆచరించడం వలన విజయం సాధించింది. నేతి నియమాలు ఆచరిస్తున్నంత కాలము, ధర్మమార్గమును వీడనంతవరకూ అపజయాలకు వెరపు చెందవలసిన పనిలేదు. నీతిపై ఆధారపడినపుడే జీవితంలో అభివృద్ధి గోచరిస్తుంది. నరికివేసిన వృక్షం మరల చిగురిస్తుంది. క్షీణతనొందిన చంద్రుడు తిరిగి ఎదిగి ఎదిగి సంపూర్ణ వెన్నెలను వెదజల్లుతున్నాడు ధృడత కలిగిన వ్యక్తి మేరు పర్వతం చిన్న రాతివలె, సింహము జింకవలె, అగ్ని జలమువలె, విషము అమృతం వలె గోచరిస్తుంది. గురితప్పిని ఏకాగ్రత లక్ష్యాన్ని చేదిస్తుంది.

**- డాక్టర్ దేవులపల్లి పద్మజ**

ఆధ్యాత్మికం

# పచ్చి మిరప పొడి



కూర, చారు, రోడి పచ్చడి.. దేనికైనా పచ్చిమిరపకాయలతోనే మంచి ఫ్లేవర్, కమ్మదనం వస్తాయి. అవి లేకుండా వంట అంటే కొంచెం వెలితిగానే ఉంటుంది. కానీ.. ఒక్కో సీజన్‌లో ఇంతగా దొరకవు లేదా త్వరగా పాడై పోతుంటాయి. అలాంటప్పుడు పచ్చిమిరప కారం వేశామనుకోండి. చక్కటి రుచీ. పరిమళం. ఎండు మిర్చితోనే కాదు, పిచ్చ మిరప కాయలతోనూ కారం చేయొచ్చు. ఎలాగంటే.. ముందుగా నాణ్యమైన, తాజా కాయలను ఎంచుకోవాలి. తొడిమెలు తీసి.. కడిగి, తడి లేకుండా తుడవాలి. ఒక్కో మిర్చినీ నాలుగు చీలికలు చేయాలి. అన్నీ పూర్తయ్యాక.. ట్రేలో లేదా శుభ్రమైన వస్త్రం మీద పల్చగా ఆరబోసి ఎండబెట్టాలి. మూడు రోజుల పాటు పగలు ఎండలో, రాత్రిలోనికి తెచ్చి ఫ్యాన్ కింద ఎండబెట్టాలి. ఈ కాయలను తుంచితే.. సాగకుండా మిరిగినట్లయితే చక్కగా ఎండినట్లు. వీటిని మెత్తగా గ్రైండ్ చేస్తే సరి. పచ్చిమిర్చి కారం సిద్ధం. ఈ కారాన్ని తడి లేని సీసాలో భద్రం చేసుకుంటే సంవత్సరం పాటు నిలవుంటుంది. పచ్చి మిరపకాయలకు బదులుగానే కాదు. కూరల్లో కారానికి కూడా ప్రత్యామ్నాయం ఇది. ఈ పచ్చటి కారం మీరూ చేసి చూడండి. □

# బంగ్లాదేశ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ





### ఉత్కంఠ పోరులో సెమీస్‌లో అఫ్ఘానిస్థాన్

## టి 20 నుండి బంగ్లాతో పాటు, ఆస్ట్రేలియా ఔట్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్‌కౌన్సిల్ (ఐసీసీ)టీ 20వరల్డ్ కప్-2024లో ఆఫ్ఘనిస్థాన్ సంచలనం సృష్టించింది. ఈ టోర్నీలో ఇప్పటి వరకూ న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు షాకిచ్చిన ఆఫ్గన్లు తాజాగా బంగ్లాదేశ్‌ను ఖంగుతినిపించారు. కింగ్స్‌టౌన్‌లో మంగళవారం జరిగిన ఈ సూపర్-8 మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై ఆఫ్ఘనిస్థాన్ అపూర్వ విజయం సాధించింది. చివరి బంతి వరకూ హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్ వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్‌పద్ధతిలో 8 పరుగుల తేడాతో బంగ్లాపై థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. టాస్ గెలిసి తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్థాన్ నిర్ణత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. ఆఫ్గన్ బ్యాటర్లలో గుర్బాజ్ అత్యధికంగా 43 పరుగులు చేసి ఒక్కడే రాణించాడు. ఇబ్రహీం జరదాన్ 29 బంతుల్లో 18 పరుగులు, అజ్మతుల్లా 12 బంతుల్లో 10 పరుగులు, గుల్బదిన్ 3 బంతుల్లో 4 పరుగులు, నబీ 5 బంతుల్లో 1 పరుగుతో తక్కువ స్కోర్లకే పెవిలియన్‌కు చేరారు. ఆఖర్లో రషీద్ ఖాన్ 3 సిక్సర్లు కొట్టడంతో 10 బంతుల్లో 19 పరుగులు చేయడంతో ఆఫ్ఘనిస్థాన్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. బంగ్లా బౌలర్లలో రషీద్ హోసెన్ (4-0-26-3), తస్కిన్ అహ్మద్ (4-1-12-1), ముస్తాఫిజుర్ (4-0-17-1), షకీబ్ (4-0-19-0)తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. అనంతరం స్వల్పంగా 116 లక్ష్య చేదనలో బరిలోకి దిగిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఆరంభంలోనే వరుసగా వికెట్లను కోల్పోయింది. పేసర్లు ఫజల్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్ విజృంభించడం వల్ల 23 పరుగులకే 3 వికెట్లను కోల్పోయింది. ఈ దశలో సౌమ్య సర్కార్, లిటన్ దాస్ జట్టును కాస్త ఆదుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే స్వల్ప భాగస్వామ్యం నెలకొల్పిన తర్వాత సౌమ్య సర్కార్ పెవిలియన్ చేరాడు ఓ వైపు వికెట్లు పడుతున్నా మరోవైపు లిటన్ దాస్ 54 పరుగులతో క్రీజ్‌లో పాతుకు పోయి ఆడాడు. అర్ధ శతకం బాది చివరి వరకూ క్రీజులో ఉన్నా జట్టుకు విజయాన్ని అందించ లేకపోయాడు. దీంతో లక్ష్య ఛేదనలో 105 పరుగులకే పరిమితమైంది. దీంతో బంగ్లాదేశ్ సూపర్'8లో ఒక్క మ్యాచ్ గెలవకపోయినా, సెమీస్‌కు చేరే సువర్ణావకాశాన్ని చేజార్చుకుంది. ఆఫ్ఘనిస్థాన్ నిర్ధేశించిన 116 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఉంటే సెమీస్‌కు చేరి ఉండేది. అయితే ఇలా జరుగకపోగా చిత్తుగా ఓడి టోర్నీ నుండి నిష్క్రమించింది. కాగా ఈ అద్భుత విజయంతో తొలిసారి ఆఫ్గన్ నేరుగా గ్రూప్1 నుండి సెమీ ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. అయితే ఆఫ్గన్ విజయంతో బంగ్లాదేశ్‌తో పాటు, ఆస్ట్రేలియా కూడా టీ 20 ప్రపంచకప్ నుండి వైదొలగి ఇంటిదారి పట్టింది.

**ఈ నెల 27న సెమీ ఫైనల్స్**

టీ 20 వరల్డ్ కప్ టోర్నీ భాగంగా ఈ నెల 27వ తేదీ ఉదయం జరగబోయే సెమీ ఫైనల్స్‌లో ఆఫ్గనిస్థాన్ దక్షిణాఫ్రికాతో తలపడనుంది. సెమీస్ వరకూ సంచలన విజయాలతో దూసుకొచ్చిన ఆఫ్గనిస్తాన్ జట్టు దక్షిణాఫ్రికాపై ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లాంటి హాట్ ఫేవరెట్స్‌కు షాకిచ్చిన ఆఫ్గన్ జట్టును సఫారీలు అంత తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.




## పారిస్ ఒలింపిక్స్‌కు అదితి, దీక్ష

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ గోల్ఫర్లు అదితి అశోక్, దీక్షా దాగర్ అర్హత సాధించారు ప్రస్తుత ప్రపంచ ర్యాంకింగ్స్‌ను పరిగణలోకి తీసుకుంటూ విశ్వక్రీడలకు బెర్తులు ప్రకటించారు. ఇందులో అతిది, దీక్ష ఉండడ విశేషం. నిలకడగా రాణిస్తున అదితికి ఇది మోడో ఒలింపిక్స్ కాగా, దీక్షకు ఇది రెండోది. టోక్యోలో జరిగిన గత ఒలింపిక్స్‌లో అదితి నాలుగో స్థానంలో నిలిచి తృటిలో పతక అవకాశాన్ని చేజార్చుకుంది. మరోవైపు పురుషుల విభాగంలో భారత్ నుండి శుభాంకర్ శర్మ, గగన్‌జిత్ భుల్లార్ ఇప్పటికే పారిస్ ఒలింపిక్స్‌కు బెర్తులు దక్కించుకున్నారు.

## బ్రిక్స్ గేమ్స్‌లో భారత్‌కు 29 పతకాలు

**ఢిల్లీ:** రష్యా వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ అథ్లెట్లు సత్తా చాటారు. 29 పతకాలతో భారత్ 8వ స్థానంలో నిలిచింది. ?ఇందులో 3 స్వర్ణాలు, 6 రజతాలు, 20 కాంస్య పతకాలు ఉన్నాయి. బాక్సింగ్‌లో అత్యధికంగా 10 పతకాలు దక్కాయి. 48 కేజీల మహిళల విభాగంలో మీనాక్షి, మహిళ 50 కేజీల విభాగంలో అనామిక దాస్ గెలుచుకున్నారు. రెండు స్వర్ణాలతో పాటు, మూడు రజతాలు, ఐదు కాంస్యాలు భారత్ ఖాతాలో చేరాయి. ఇక వుషులో సాండా 48 కేజీల కేటగిరిలో అపర్ణ స్వర్ణ పతకంతో మెరవగా, అదే క్రీడలో మరో మూడు రజత పతకాలు దక్కాయి. ఫెన్సింగ్‌లో మూడు, అథ్లెటిక్స్‌లో మూడు, టేబుల్ టెన్నిస్‌లో రెండు, టెన్నిస్‌లో రెండు, రోయింగ్‌లో ఒకటి బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు ఆసిస్ స్టార్ వార్నర్ గుడ్ బై




**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024లో భాగంగా భారత్‌తో ఆస్ట్రేలియా మ్యాచ్ ఓడిపోవడంతో వార్నర్ అంతర్జాతీయ కెరియర్ ముగిసింది. టీమిండియా చేతిలో ఓటమిని చవి చూసిన ఆస్ట్రేలియా జట్టు దీన్ని జీర్ణించుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పటికే టెస్ట్, వన్డేలకు ఈ ఆసిస్ ఓపెనర్ గుడ్ బై చెప్పాడు. తాజాగా ఇంటర్నేషనల్ మ్యాచ్‌లకు కూడా ముగింపు పలికాడు. వరల్డ్ కప్‌లో భాగంగా ఈ నెల 24న ఆస్ట్రేలియా టీమిండియాతో మ్యాచ్ ఓడిపోయింది. దీంతో సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియాకు మరో ఎదురు దెబ్బ తగిలింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై ఆఫ్గనిస్తాన్ విజయం సాధించడంతో ఆస్ట్రేలియా సూపర్-8లోనే ఇంటిదారి పట్టక తప్ప లేదు. దీంతో ఈ టీ20 ప్రపంచ కప్ టోర్నీలో ఆడే అవకాశం లేకుండా పోయింది. తన చివరి మ్యాచ్‌లో వార్నర్ 6 పరుగులే చేసి అర్షదీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. వరల్డ్ కప్ టైటిల్‌తో ఆస్ట్రేలియాకు వీడ్కోలు చెబుదామనుకున్న వార్నర్‌కు నిరాశ తప్ప లేదు. మ్యాచ్ తర్వాత ఈ ఆసిస్ ఓపెనర్‌కు స్టాండింగ్ ఒవేషన్ కూడా లేదు. దీంతో బాధతోనే తన అంతర్జాతీయ క్రికెట్ నుండి వైదాల్సి వచ్చింది. కాగా ఈ ఏడాది జనవరి 6న టెస్ట్ ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన వార్నర్ వన్డేలకు గుడ్ బై చెప్పాడు. అయితే తన సేవలు క్రికెట్ ఆస్ట్రేలియాకు కావాలనుకుంటే వచ్చే ఏడాది పాక్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడతానని అతను చెప్పినప్పటికీ దానిపై నమ్మకం లేదు. కాగా 2011లో ఆస్ట్రేలియా తరపున టెస్ట్ అరంగ్రేటం చేసిన వార్నర్ తన కెరీర్ మొత్తంలో 112 టెస్టులు ఆడాడు. 205 ఇన్నింగ్స్‌లో 8,786 పరుగులు చేశాడు. ఇందులో 3 డబుల్ సెంచరీలు, 26 సెంచరీలు, 36 అర్థ సెంచరీలు ఉన్నాయి. హైయస్ట్ స్కోర్ 335 కాగా, సగటు 44.60గా ఉంది. ఇక 161 వన్డేల్లో 6,934 పరుగులు చేయగా, ఇందులో 22 సెంచరీలు, 33 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే 110 టీ 20ల్లో ఓ సెంచరీతో 3,277 పరుగులు చేశాడు.

## టి 20 వరల్డ్ కప్ సెమీస్ బెర్తులు ఖరారు

### 27న సెమీ ఫైనల్స్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్, షెడ్యూల్ 9 టోర్నీ సూపర్-8, స్టేజీ 2 సంచలనాలతో విజయవంతంగా ముగిసింది. దీంతో సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. సెమీ ఫైనల్స్‌కు చేరే జట్లు ఏవనేది ఫైనల్ అయింది. గ్రూప్-1 నుండి భారత్, ఆఫ్ఘనిస్థాన్ జట్లు, గ్రూప్-2 నుండి దక్షిణాఫ్రికా ఇంగ్లండ్ జట్లు సెమీస్‌కు అర్హత సాధించాయి. స్టేజ్ 3లో భాగంగా ఈ నెల27నఉదయం సెమీఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ ఫస్ట్ సెమీఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో ఆఫ్గనిస్థాన్ తలపడనుంది. అదే రోజు రాత్రి జరిగే రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా, ఇంగ్లండ్ మధ్య జరగనుంది. తొలి సెమీ ఫైనల్‌కు ట్రినిడాడ్‌లోని బ్రెయిన్ లారా స్టేడియం వేదిక కానుండగా, రెండో సెమీస్‌కు గయానాలోని ప్రొవిడెన్స్ స్టేడియం వేదికగా జరుగుతుంది. ఈ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ భాగంగా ఈ నెల 27వ తేదీ ఉదయం 6 గంటలకు జరగబోయే సెమీ ఫైనల్స్ పోరులో అనూహ్య పరిణామాలతో దూసుకొచ్చిన ఆఫ్గనిస్థాన్ దక్షిణాఫ్రికాను ఢీ కొట్టనుంది. సెమీస్ వరకూ సంచలన విజయాలను మూటగట్టిన ఆఫ్గనిస్తాన్ జట్టు దక్షిణాఫ్రికాపై ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లాంటి హాట్ ఫేవరెట్స్‌కు షాకిచ్చిన ఆఫ్గన్ జట్టును సఫారీలు అంత తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.

# వాణిజ్యం

## ఐటి సంస్థల డిజిటల్ వ్యయం రూ.2 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, జూన్ 25:** క్లయింట్ల అవసరాలు, ఆప్టిమైజేషన్ ప్రాజెక్ట్‌ల ప్రాధాన్యత కారణంగా ఐటి కంపెనీలు డిజిటల్ వినియోగంపై చేస్తున్న ఖర్చు భారీగా పెరుగుతుంది. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, 2024లో ఐటి కంపెనీల డిజిటల్ వ్యం 13 శాతం పెరిగి రూ.2 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. ఇది మునుపటి సంవత్సరంలో కేవలం 5శాతం వృద్ధితో 22.9 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీలు డిజిటల్ వ్యయంలో ఊహించిన దాని కంటే ఎక్కువ వ్యయాన్ని చేస్తున్నాయి. క్లయింట్లకు వేగంగా సేవలు అందించడానికి, అలాగే ప్రాజెక్ట్ అవసరాలకు అనుగుణంగా డిజిటల్ రంగం డిమాండ్ పెరుగుతుంది. ముఖ్యంగా ఏఐను ఐటి రంగం ఎక్కువగా స్వీకరిస్తుందని బిజినెస్ హెడ్ ఐటి స్టాఫింగ్ కృష్ణ విజ్ అన్నారు. పర్యాటకం, ప్రయాణం, రిటైల్, ఇ-కామర్స్, ఆటోమెటివ్ వంటి రంగాల్లోని వ్యాపారాల సామర్థ్యాన్ని పెంచడానికి, ఆప్టిమైజ్ చేయడానికి డిజిటల్ టెక్నాలజీలలో ఏఐ, క్లౌడ్-ఆధారిత పరిష్కారాలపై ఎక్కువగా పెట్టుబడులు ఉంటున్నాయి. ఒకవైపు మేము ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాము. జాబ్ మార్కెట్లో మరిన్ని అవకాశాలను సృష్టిస్తున్నాము. దీనికి అనుగుణంగా సాంకేతిక జోక్యాన్ని కూడా తీసుకువస్తున్నారు. దీంతో అన్ని పనుల్లో ఆటోమేషన్ పెరిగిపోతుందని విజ్ చెప్పారు. ఐటి కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు జనరేటివ్ ఏఐను మరింత వేగవంతం చేస్తున్నారని నివేదిక అభిప్రాయపడింది. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ వైపు మళ్లడం అనేది కేవలం కొత్త టెక్నాలజీలను అవలంబించడం మాత్రమేకాదు, నైపుణ్యం కలిగిన నిపుణుల కొరతను కూడా తీర్చాల్సిన అవసరం ఉందని, పరిశ్రమకు దాదాపు 6 లక్షల మంది నిపుణులు అవసరం కాగా, ప్రస్తుతం 4 లక్షల మంది ఉన్నారని, ఇది ఏఐ నిపుణులకు 51శాతం డిమాండ్-సప్లై గ్యాప్‌ని సూచిస్తుందని డబ్లిన్-ప్రధాన కార్యాలయ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అన్నారు.




## జీవితకాల గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జూన్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త రికార్డును నెలకొల్పాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐబ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడేలో సెన్సెక్‌నస 78,164.71 పాయింట్ల వద్ద, నిఫ్టీ 23,754.15పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ గరిష్టాలను నమోదు చేశాయి. చివరికి సెన్సెక్స్ 712.44 పాయింట్లు పెరిగి 78,053.52 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 183.45 పాయింట్లు పెరిగి 23,721.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.44గా ఉంది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు లాభపడ్డాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. గత ఆర్థికసంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో మన దేశ కరెంట్ ఖాతా మిగులు 5.7 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది జిడిపిలో 0.6శాతానికి సమానమని ఆర్‌బిఐ తెలిపింది. దీన్ని పాజిటివ్ సంకేతంగా మార్కెట్‌భావించిందని కూడా వెల్లడైంది. ఫెడ్ వడ్డీ రేట్ల గురించి స్పష్టత వచ్చాక మన మార్కెట్లోకి ఎఫ్‌ఐఐల పెట్టుబడులు పెరిగేందుకు, రూపాయిపైఒత్తిడి తగ్గించేందుకు ఇది దోహదం చేస్తుందని తెలిపారు. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురుధర 85.61 డాలర్ల వద్ద, బంగారం ఔన్స్ 2345 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.





## పెరగనున్న యాక్సెంచర్ లాభాలు!

**ముంబై, జూన్ 25:** యాక్సెంచర్ ఐర్లాండ్‌లోని డబ్లిన్ ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న గ్లోబల్ ఐటి సేవల సంస్థ. కంపెనీ తాజాగా తన మూడో త్రైమాసిక కోసం సూచనను ప్రచురించింది. ఈ అంచనాలు రాబోయే త్రైమాసికాల్లో భారతీయ ఐటి సేవల పరిశ్రమకు సంబంధించిన వ్యాపార అవకాశాలపై ముందస్తు పరిశీలనను అందిస్తాయి. ప్రస్తుతం యాక్సెంచర్ ఫలితాలు ఆశాజనకంగా ఉండడం ఐటి కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్లకు నమ్మకాన్ని పెంచుతున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఇండియన్ ఐటి కంపెనీల వ్యాపారంలో 90-95శాతం విదేశాల్లోనే జరుగుతున్నాయి. అందువల్ల వ్యాపార పోకడలకు సంబంధించిన అవగాహన పొందడానికి యాక్సెంచర్ రిపోర్ట్ పనికొస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే యాక్సెంచర్ భారత దేశంలోని టాప్ పెర్ఫార్మింగ్ ఐటి దిగ్గజాల్లో ఒకటిగా ఉంది. యాక్సెంచర్ తన మూడవ త్రైమాసిక పనితీరు అంచనాలను విడుదల చేసింది. ఈ క్రమంలో సంస్థ మేనేజ్డ్ సర్వీసెస్ విభాగం బాగా పనిచేస్తుందని ప్రకటించింది. వాస్తవానికి భారతీయ ఐటి కంపెనీలకు కూడా ఈ విభాగం ప్రధాన బలం. మూడవ త్రైమాసికంలో యాక్సెంచర్ మేనేజ్డ్ సేవల ఆదాయం 2 శాతం పెరిగి 8.01 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేయబడింది. ఇదే క్రమంలో పెద్ద డీల్స్ పొందేందుకు అగ్ర టెక్ కంపెనీల మధ్య కొనసాగుతున్న పోరు కారణంగా పోటీలో మధ్యతరగతి ఐటి కంపెనీలు నష్టపోవచ్చని మార్కెట్ నిపుణులు అంటున్నారు. యాక్సెంచర్ 2024 ఆర్థిక సంవత్సరానికి తన ఆదాయ అంచనాలను తగ్గించింది. ముందుగా 1-3 శాతం వృద్ధిని అంచనా వేయగా, దానిని ప్రస్తుతం 1.5-2.5శాతానికి సవరించింది. గత సంవత్సరంతో పోలిస్తే త్రైమాసికంలో యాక్సెంచర్ ఆదాయం ఒకశాతం తగ్గి16.5 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తోంది. కంపెనీ వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 55 వేల మంది నైపుణ్యం కలిగిన డేటాఅండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు ఉన్నారని సిఇఒ జూలీ స్వీట్ వెల్లడించారు.




## కోల్‌కతాలో బ్రిటానియా ఫ్యాక్టరీ క్లోజ్..

**కోల్‌కతా, జూన్ 25:** దేశంలోని అత్యంత పురాతన వ్యాపార సంస్థల్లో బ్రిటానియా ఇండస్ట్రీస్ కూడా ఒకటి. అయితే కంపెనీ తాజాగా తన ఫ్యాక్టరీని క్లోజ్ చేయాలని తీసుకున్న నిర్ణయం రాజకీయ పార్టీలమధ్య మాటల యుద్ధానికి దారితీసింది. బ్రిటానియా బిస్కెట్స్ దేశంలోని ప్రజలకు పరిచయం అవసరం లేని ఉత్పత్తులు. స్వాతంత్ర్యానికి ముందు నుంచి వ్యాపారం చేస్తున్న ఈ పెద్ద కంపెనీ తాజాగా తన కోల్‌కతా యూనిట్‌ను మూసివేయబోతున్నట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు కంపెనీ కూడా సమాచారం అందించింది. అయితే ఈ వ్యవహారం పశ్చిమ బెంగాల్‌లో బిజెపి-టిఎంసిల మధ్య రాజకీయంగా మాటల యుద్ధానికి కారణమైంది. రాష్ట్రంలోని తారాటాలా ప్రాంతంలో బ్రిటానియా ఇండస్ట్రీస్‌కి పురాతన కర్మాగారం మూతపడడం చరిత్రలో పెద్ద శకానికి ముగింపుగా నిలవనుంది. ప్రస్తుతం వేల కోట్లు విలువైన బ్రిటానియా ఇండస్ట్రీస్ 1892లో కేవలం రూ.295 పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించింది. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో కంపెనీ వ్యాపారం వేగంగా వృద్ధిని సాధించింది. అయితే తర్వాత దీనిని బ్రిటీషన వ్యాపార వేత్తల నుంచి వాడియా కుటుంబం కొనుగోలు చేసింది. వీరు బ్రిటానియా బిస్కెట్లను మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో 1910లో ఎలక్ట్రిక్ మిషన్ సహాయంతో బిస్కెట్లను తయారు చేయడం ప్రారంభించారు. ఆ తర్వాత 1921లో ఉత్పత్తిని పెంచడానికి కంపెనీ ఇండస్ట్రియల్ గ్యాస్ ఓవెన్‌లను దిగుమతి చేసుకోవడం ప్రారంభించింది. వ్యాపారం దినదినాభివృద్ధి చెందడంతో 1924లో కంపెనీ ముంబైలో కొత్త ఫ్యాక్టరీని నెలకొల్పింది. ప్రస్తుతం దేశంలో 13 తయారీ ఫ్యాక్టరీలను కలిగి ఉన్న కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఉత్పత్తులను విక్రయిస్తూ వార్షికంగా రూ.9వేల కోట్ల ఆదాయాన్ని సంపాదిస్తోంది. కోల్‌కతా నుంచి ప్రారం భమైన ఈ సంస్థ తారాటాలలో ఉన్న చారిత్రాత్మక కర్మాగారాన్ని మూసివేయడం నగర ఆర్థిక చరిత్రకే కాకుండా అందులో పని చేస్తున్న ఉద్యోగులకు కూడా పెద్ద ఎదురుదెబ్బ. గత యేడాది మే నుంచి కంపెనీ ఇక్కడ ఉత్పత్తిని నిలిపి వేసింది.




## అమర రాజా షేర్ల ర్యాలీ

**ముంబై, జూన్ 25:** అమర రాజా షేర్లు స్టాక్ మార్కెట్లలో దూసుకుపోతున్నాయి. ఈక్రమంలో మంగళవారం ఇంట్రాడేలో అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ షేర్లు 19శాతం పెరిగి రూ.1,655.20మార్కును అందుకున్నాయి. దీంతో మంగళవారం స్టాక్ కొత్త గరిష్టాలకు చేరింది. అయితే దీనికి కంపెనీ కుదుర్చుకున్న పెద్ద డీల్ కారణంగా తెలుస్తోంది. అమర రాజా తన పూర్తి యాజమాన్యంలోని సంస్థ అమర రాజా అడ్వాన్స్‌డ్ సెల్ టెక్నా లజీస్ ప్రైవేట్ లిమిటెడ్ లిథియం-అయాన్ సెల్స్ టెక్నాలజీ కోసం జిఐబి ఎనర్జీ ఎక్స్ స్లోవేకియాతో లైసెన్సింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడైంది. అమరరాజా ఒప్పందం ప్రకారం ప్రపంచ స్థాయి ఎల్ఎఫ్‌పి సెల్స్ తయారు చేయడంలో సహాయపడుతుందని కంపెనీ వెల్లడించింది. గత ఆరు ట్రేడింగ్ సెషన్లలో ఐదింటిలో స్టాక్ లాభపడింది. 2014 తర్వాత అమర రాజాకి ఇది అత్యుత్తమ క్యాలెండర్ ఇయర్ పనితీరుగా నిలిచింది. ఒప్పందంలో భాగంగా జిఐబి ఎనర్జీ ఎక్స్ లిథియం-అయాన్ కణాల కోసం గోషన్ ప్రపంచ స్థాయి ఎల్ఎఫ్‌పి సాంకేతికతను అమర రాజా సంస్థకు లైసెన్స్ చేస్తుంది. లైసెన్సింగ్ పరిధిలో సెల్ టెక్నాలజీ ఐపికి యాక్సెస్, న్యూ ఏజ్ సాంకేతికతలకు అనుగుణంగా గిగాఫ్యాక్టరీ సౌకర్యాలను ఏర్పాటుచేయడంలో మద్దతు వంటి అంశాలు ఉన్నాయి. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ షేర్లలో కేవలం 6 నెలల్లోనే ఇన్వెస్టర్ల సొమ్మును రెండింతలు చేసింది.

## తన ఫేక్ విడియోలపై 'రాజన్' స్పందన

**న్యూఢిల్లీ, జూన్ 25:** రోజురోజుకూ సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ఈ సమయంలో మోసాలు కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. ఇన్వెస్ట్‌మెంట్ సలహాల పేరిట ఈ తరహా నకిలీ విడియోల ద్వారా పెట్టుబడిదారులను పలువురు మోసగాళ్లు నట్టేట ముంచుతున్నారు. రిజర్వ్ బ్యాంకుఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ గతంలో సేవలందించారు. ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ చికాగో బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన పేరిట నకిలీ విడియోలను క్రియేట్ చేసి పెట్టుబడి సలహాలు ఇచ్చినట్లు తప్పుగా పేర్కొంటున్నట్లు రాజన్ వెల్లడించారు. అవి అనేక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో చెలామణి అవుతున్నాయన్నారు. ఈ మేరకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించినట్లు నివేదికలు వెలువడ్డాయి. తాను ఎప్పుడూ ప్రజలకు పెట్టుబడి సలహాలు ఇవ్వనని, వ్యక్తిగతస్టాక్స్‌ను ప్రచారం చేయలేదని రాజన్ తెలిపారు. ప్రతివ్యక్తికి వారిస్వంత ఆర్థిక అవసరాలు, రిస్క్ ఆకలి ఉన్నాయన్నారాయన. అయినప్పటికీ, కొన్ని ఫేక్ విడియోలు హల్‌చల్ చేస్తున్నట్లు తన లింక్డ్ఇన్ పోస్ట్‌లో వెల్లడించారు. అవి నకిలీవని, ఇందుకు పాల్పడిన వారిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. 'పెట్టుబడిదారులు వ్యక్తిగత స్టాక్‌లు, స్టాక్ ఆప్షన్‌లను కొనుగోలు చేయడం కంటే బ్యాంకు డిపాజిట్లు, బాండ్‌లు, మ్యూచువల్ ఫండ్స్ ద్వారా వైవిధ్యభరితమైన పోర్ట్ ఫోలియోలను కలిగి ఉండడం ఉత్తమం.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.